జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 15 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 280 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:32 AM , సూర్యాస్తమయం : 05:56 PM. దిన ఆనందాది యోగము : ముద్గర యోగము , ఫలితము: కలహములు , దుష్ట శకునములు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## బీజేపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్

### బీజేపీ పార్లమెంటరీ బోర్డు కీలక నిర్ణయం

భారతీయ జనతా పార్టీ ఆదివారం నాడు అగ్రస్థాయిలో ముఖ్యమైన సంస్థాగత మార్పులు చేసింది. బిహార్ మంత్రి, ఎమ్మెల్యే నితిన్ నబిన్‌ను జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించింది. బీజేపీ పార్లమెంటరీ బోర్డు ఈ నిర్ణయాన్ని తీసుకుంది. ఓ ప్రకటనలో

మిగతా1 2లో..

## న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు

హైదరాబాద్ నగరం నూతన సంవత్సర వేడుకలకు సిద్ధం అవుతోంది. ఈసారి మరింత వినూత్నంగా కొత్త ఏడాదికి స్వాగతం పలికేందుకు నగరవాసులు ఎదురుచూస్తున్నారు. అయితే నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా పలు కట్టుదిట్టమైన చర్యలను చేపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే పోలీసులు స్టార్

మిగతా 2లో..




# 2 వేలకు పైగా స్థానాల్లో విజయకేతనం

### రెండో విడతలోనూ కాంగ్రెస్ మద్దతుదారుల గెలుపు

### పలుచోట్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ హోరాహోరీ

### ముగిసిన రెండో విడత పంచాయతీ ఎన్నికలు

### మొత్తం 85.86 శాతం పోలింగ్ నమోదు




తెలంగాణలో గ్రామపంచాయతీ ఎన్నికల రెండో విడత ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది. ఇప్పటివరకు ప్రకటించిన ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 2198కు పైగా సర్పంచి స్థానాల్లో విజయాలను తమ ఖాతాలో వేసుకున్నారు. భారత రాష్ట్ర సమితి మద్దతుదారులు 1163, బీజేపీ మద్దతుదారులు 254 స్థానాల్లో గెలుపొందారు. 615 స్థానాల్లో ఇతరులు విజయం సాధించారు. రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 85.86 శాతం పోలింగ్ నమోదైంది. రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో 3,911 సర్పంచ్, 29,917 వార్డు స్థానాలకు పోలింగ్ జరిగింది. ఎన్నికల అధికారులు మధ్యాహ్నం 2 గంటల నుంచి గ్రామ పంచాయతీల్లో ఓట్ల లెక్కింపును చెపట్టారు. దీంతో మధ్యాహ్నం 3 గంటల నుంచి ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. రెండో విడతలో 4,332 సర్పంచ్ స్థానాలకుగానూ 415, వార్డుల్లో 38,322కి గాను 8,304 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొన్నారు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం నాచినపల్లిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతుదారుల మధ్య స్వల్ప వాగ్వాదం తలెత్తింది. వెంటనే పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. హనుమకొండ జిల్లా ఐనవోలులో టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్‌రావు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి స్వగ్రామం చెర్లపాలెంలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి మహేందర్ విజయం సాధించారు. పరకాల ఎంపీడీవోపై హనుమకొండ కలెక్టర్ స్నేహశబరీష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌంటింగ్ కోసం ఉపయోగించే పెట్టెలకు గుర్తింపు స్టిక్కర్లు అంటించడంలో ఆలస్యం చేయడంపై ఆమెను నిలదీశారు. పరకాల

మిగతా 2లో..

# దళితుల గొంతును అణచివేస్తున్న మోదీ సర్కార్

### అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాపాడుతాం

- క్రమంగా రాజ్యాంగాన్ని బలహీనపరుస్తోంది
- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- మోదీ, అమిత్ షా కలిసే ఓట్ చోరీ
- బీజేపీ ప్రభుత్వంతో ఈసీ కలిసి పనిచేస్తోంది
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణ
- బ్యాలెట్ పేపర్ ఎలక్షన్స్‌లో పోటీ చేయండి
- దేశ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తోన్న మోదీ
- కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ
- ఓట్ చోర్-గద్దీ ఛోడ్ పేరు కాంగ్రెస్ మహా ధర్నా
- ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహణ



సామాజిక న్యాయానికి పునాదిగా ఉన్న భారత రాజ్యాంగాన్ని ప్రధాని మోదీ ప్రభుత్వం బలహీనపరుస్తోందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. దళితుల విద్య, ఉపాధి రంగాల్లో గత కాంగ్రెస్ ప్రభుత్వాలు సాధించిన పురోగతిని వెనక్కి నెట్టి వేస్తోందని విమర్శించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన తొలి షెడ్యూల్డ్ కులాల సలహా కమిటీ సమావేశాన్ని ఉద్దేశించి ఖర్గే ఈ మేరకు మాట్లాడారు. 'బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లను బలహీనపరుస్తోంది. సమానత్వాన్ని ప్రోత్సహించకుండా వివక్షను సమర్థిస్తోంది. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మేం ఎట్టి పరిస్థితుల్లోనూ బలహీనపడేలా చేయనివ్వం. స్వాతంత్ర్యానికి ముందే కాంగ్రెస్ పార్టీ సమాజంలో వ్యాపించిన వివక్షను నిర్మూలించాలనే సంకల్పం తీసుకుంది. ఆ బాధ్యతను దేశం స్వీకరించాలని గుర్తించిందని ఆ దృక్పథంతోనే కీలక చట్టాలు రూపొందించాం. అంటరానితనాన్ని నేరంగా పరగణించే 1955 పౌర హక్కుల పరిరక్షణ చట్టం. అలాగే 1989 ఎస్సీ/ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టం. దళితులపై జరిగే అత్యాచారాలు కేవలం నేరాలు

మిగతా 12లో..

## దేశం కోసం రాహుల్ గాంధీని గెలిపించాలి

### లేకపోతే పేదలు ఓటు హక్కును కోల్పోతారు

### మోదీకి వ్యతిరేకంగా సైనికుల్లా పోరాడాలి

### 'ఓటు చోర్ గద్దీ చోడ్' ర్యాలీలో రేవంత్ రెడ్డి



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీకి సంబంధించి ఒక ప్రకటన చేసి వివాదం రేకెత్తించారు. ఢిల్లీలోని రాంలీలా మైదానంలో కాంగ్రెస్ పార్టీ ఆదివారం నాడు నిర్వహించిన

మిగతా 12లో..

## సిడ్నీ బీచ్‌లో ఆకస్మిక ఉగ్రదాడి

### కాల్పుల్లో 11 మంది మృతి

### మరో 29 మందికి గాయాలు

ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో ఇద్దరు సాయుధ దుండగులు బీభత్సం సృష్టించారు. బాండీ బీచ్‌లో పర్యాటకులు ఉల్లాసంగా గడుపుతున్న సమయంలో బీచ్‌లోకి ప్రవేశించి విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. దీంతో వందల మంది పర్యాటకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పరుగులు తీశారు. ఈ క్రమంలో దుండగులు జరిపిన కాల్పుల్లో 11 మంది మృతిచెందారు. 29 మంది గాయపడ్డారు. ఆదివారం స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 6.30 గంటల సమయంలో కాల్పులు కలకలం రేపాయి.

మిగతా 12లో..



# మళ్లీ రాజకీయంగా యాక్టివ్ కానున్న కేసీఆర్

### నదీ జలాలపై ప్రజా ఉద్యమాలకు సిద్ధం!

### 19 బీఆర్ఎస్ పార్టీ శాసనసభా పక్షం భేటీ

### పార్టీ రాష్ట్ర కార్యవర్గంతో కేసీఆర్ సమావేశం

తెలంగాణ రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్న నేపథ్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు సంచలన నిర్ణయం తీసుకున్నారు. మళ్లీ రాజకీయాల్లో యాక్టివ్ కానున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే డిసెంబర్ 19వ తేదీన బీఆర్ఎస్ పార్టీ శాసనసభా పక్షం, పార్టీ రాష్ట్ర కార్యవర్గంతో సమావేశం నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో కీలక అంశాలపై కేసీఆర్ పార్టీ నాయకత్వంతో చర్చించనున్నారు. ఆరు గ్యారంటీల్లో విఫలమవడం, రేవంత్ రెడ్డి ఘోర వైఫల్యంపై పార్టీ నాయకత్వానికి తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. కృష్ణా గోదావరి

మిగతా 2లో..



## హైదరాబాద్‌ను పట్టించుకోకుంటే తాటతీస్తాం.!

### సీఎం రేవంత్‌పై కవిత సంచలన వ్యాఖ్యలు

తెలంగాణలో కల్వకుంట్ల కవిత ఇతర పార్టీలకు చుక్కలు చూపిస్తున్నారు. జనంబాట చేపట్టిన కవిత.. తరచుగా బీజేపీ, కాంగ్రెస్ , బీఆర్ ఎస్ లను ఏకిపారేస్తున్నారు. మొత్తంగా కవిత వ్యాఖ్యలపై తెలంగాణ లో విపరీతంగా చర్చలు జరుగుతున్నాయి. మరోవైపు కవిత వ్యాఖ్యలపై నేతలు కూడా

మిగతా 12లో..

## కవిత తప్పుడు ప్రచారం చేస్తోంది

### వైఎస్ఆర్ పిలిస్తేనే నేను కాంగ్రెస్‌లో చేరా

### నాకు, హరీశ్‌కు మధ్య రాజకీయ పోరు

### ఆయనపై కోపంతో కాంగ్రెస్ లో చేరలేదు

### టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి

కేసీఆర్ కూతురు కవిత తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. దీన్ని తాను పూర్తిగా ఖండిస్తున్నానని టీపీసీసీ

మిగతా 12లో..

# త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుంది

### వాళ్లను తప్పిస్తారనే వార్తల్లో వాస్తవం లేదు

### టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్



మంత్రులు పొన్నం ప్రభాకర్, సురేఖలను తొలగిస్తారంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. త్వరలోనే రాష్ట్ర మంత్రివర్గాన్ని పునర్‌వ్యవస్థీకరించే అవకాశం ఉందని తెలిపారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, సురేఖలను తొలగిస్తారంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. ఆ ఇద్దరూ బీసీ సామాజిక వర్గానికి చెందిన మంత్రులని, పార్టీ కోసం కష్టపడినవాళ్లు అని కితాబిచ్చారు. అయితే శాఖలు మారుస్తారా? మంత్రివర్గంలో మార్పులుంటాయా? అన్న

మిగతా 2లో..

# సంపాదకీయం

## కారణాలను విశ్లేషించడం లేదు

ఎన్నికల్లో ఓటమిని బీఆర్ఎస్ అంగీకరించలేకపోతోందని ఆ పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలతో అర్థం అవుతోంది. నెలరోజులు తిరక్కుండానే కాంగ్రెస్‌ను 420 అంటూ బుక్‌లెట్ విడుదల చేయడం ఆ పార్టీ దిగజారుడు రాజకీయానికి నిదర్శనంగా చూడాలి. దాదాపు పదేళ్లపాటు అహంకారంతో కూడిన అధికారం చెలాయించి..తెలంగాణను అప్పులకుప్పగా తయారు చేసిన కెసిఆర్, ఆయన కుటుంబం ఇప్పుడు, అప్రజా స్వామికంగా మాట్లాడుతోంది. అధికారం పోవడంతో ఏంచేయాలో దిక్కుతోచని స్థితిలో ప్రేలాపనలు చేస్తోంది. దళిత సిఎం వంటి హామీ మొదలు అనేక హామీలను అమలు చేయకుండా, తెలంగాణ అమరుల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణను దోచుకున్నది చాలక ఇప్పుడు ..కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంపై అప్పుడే బురదజల్లే మైండ్‌గేమ్ ఆడుతోంది. ఎక్కడ తమ అవినీతిని తవ్వి తీస్తారోనన్న భయం బిఆర్ఎస్ నేతలను వెన్నాడుతోంది. అందుకే నిద్ర పోవడం లేదు. వెంటనే హామీలు అమలు చేయడం లేదంటూ గగ్గోలు పెడుతున్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదేమో. పార్లమెంట్ ఎన్నికల్లో తమకు ఓట్లు పడాలంటే ఇలాంటి ఎత్తుగడలు వేయాలని అనుకుంటున్నారేమో...ఇంకా అధికార మత్తు వీడకపోవడం వల్ల..తమకు అధికారం లేదన్న నిజాన్ని గుర్తించకుండా చేస్తున్న విపరీత వ్యాఖ్యలు తప్ప మరోటి కాదు. వారి మాటలు వింటున్న వారికి వెగటు పుట్టించడమే గాకుండా..ప్రజల్లో ఛీత్కరించుకునే పరిస్థితి రాబోతోంది. ప్రజలు పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేశారని, తమను ఓడించి తప్పు చేశామని బాధపడుతున్నారని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖలు ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. ముఖ్యంగా కెటిఆర్ తదితరులు ఇలా అనుకుంటున్న తీరును రిదిద్దుకుంటే మంచిది. నిజానికి ప్రజలు సరిగ్గానే ఓటేశారు. కెసిఆర్ అహంకార పూరిత అధికారాన్ని తట్టుకోలేకనే దించేశారు. దీనికి లెక్కలు కట్టాల్సిన పనిలేదు. తమకు , కాంగ్రెస్ పార్టీకి కేవలం రెండు శాతం ఓట్ల తేడానేనని లెక్కలేయడం మానేస్తే మంచిది. గోబెల్స్ ప్రచారాలతో ప్రజలను మభ్య పెట్టిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ముమ్మాటికీ బిఆర్ఎస్ అని చెప్పక తప్పదు. 32 మెడికల్ కాలేజీలకు బదులు 32 యూట్యూబ్ చానళ్లు పెట్టుకోవాల్సిందని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఆయన ఫ్రస్టేషన్‌ను నిరూపిస్తోంది. అధికారమనే పొర కమ్మడంతో ప్రజలు కనిపించక పాలన చేశారు. ప్రజాభవన్ వద్దకు వెళితే ప్రజలు ఎలాంటి సమస్యలతో వస్తున్నారో కనిపిస్తుంది. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ పేర్లతో ఊళ్లకు ఊళ్లు ఖాళీ చేయించి, బలవంతంగా రైతుల భూములు గుంజుకుని, తమ ఫామ్‌హౌజ్ భూములకు మాత్రం కంచెలు వేసుకుని నిరంకుశంగా పోలీసులతో లాఠీ దెబ్బలు తినిపించి, ప్రజలను, రైతులను జైళ్లకు పంపి, ఊచలు లెక్కబెట్టించిన ఘనులు బిఆర్ఎస్ పాలకులు. ఇవన్నీ కాదనలేని సత్యాలు. నిరంకుశ పాలనను తారాస్థాయికి తీసుకుని వెళ్లిన విషయం మరచిపోయి...ఇప్పుడు నంగనాచి మాటలు మాట్లాడితే ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. మొత్తంగా కేటీఆర్‌తో పాటు బీఆర్ఎస్ హైకమాండ్ తీరు తప్పుల్ని దిద్దుకునేలా కనిపించడం లేదు. ఎందుకు ప్రజలు తమను దూరం పెట్టారో కారణాలను విశ్లేషించడం లేదు. లోతుగా విశ్లేషిస్తే గ్రేటర్‌లో తప్ప.. మిగిలిన ప్రాంతాల్లో బీఆర్ఎస్ ఏకంగా పది శాతానికిపైగా ఓట్ల తేడాతో వెనుకబడిందని ఫలితాలు చెబుతున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రెండు కంటే తక్కువ శాతం ఓట్ల తేడా ఉందని ఆ మార్పు రావడానికి ఎంతో కాలం పట్టదని బీఆర్ఎస్ నేతలు సర్దిచెప్పుకుంటే సరిపోదు. తప్పులు సరిదిద్దుకుందామన్నా ఇప్పుడు అవకాశం లేదు. కాళేశ్వరం పాపం బద్దలు కాబోతున్నది. సింగరేణి పాపం కూడా బద్దలు కాబోతున్నది. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, గొర్రెల పంపకం, దళితబందు..ఇలా అన్ని స్కీమ్‌ల వెనక పెద్దపెద్ద స్కాములు ఉన్నాయని అంటున్నారు. ఇవన్నీ గమనించే కేటీఆర్ పదేపదే ఈ రెండుశాతం తేడా ఓట్ల సిద్దాంతాన్ని చెబుతున్నారు. ప్రజలు తప్పు చేశారన్నట్లుగా మాట్లాడుతున్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం. గెలిచిన పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారిస్తాయి. వాళ్లకు అవకాశం ఇచ్చిన ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి కృషి చేస్తాయి. కానీ తెలంగాణలో మాత్రం భిన్నపరిస్థితులు నెలకొన్నాయి. బీఆరెస్ ఇప్పటికీ ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నది. ప్రజలకు తాము ఎంతో చేసినా మమ్మల్ని ఆదరించలేదని వాపోతున్నది. వాస్తవాలను విస్మరించడం వల్లనే ప్రజలు తమకు బుద్ధి చెప్పారని అంగీకరించే సంస్కారం బిఆర్ఎస్ నేతలకు లేకుండా పోయింది. వాస్తవాన్ని గత పాలకులు ఇప్పటికీ అంగీకరించడం లేదన్నది అర్థం అయ్యింది. అందుకే నెలరోజులు కూడా కానీ కొత్త ప్రభుత్వాన్ని ఎలా బద్‌నామ్ చేయాలా అని ఆలోచన చేస్తున్నారు. ఓ వైపు బిజెపి, మరోవైపు బిఆర్ఎస్ ఇదే పనిలో ఉన్నాయి. తెలంగాణలో కనీవినీ ఎరుగని అభివృద్ధి చేశామని అయినా ప్రజలు ఓడగొట్టారని .. వాళ్లకు మంచి చేయకుండా యూట్యూబ్ చానళ్లు పెట్టుకున్నా గెలిచేసేవారమని కేటీఆర్ నిట్టూర్పులు విడుస్తున్నారు. కేటీఆర్ తీరు చూస్తుంటే అధికారం లేకపోవడంతో ఉండలేకపోతున్నారని అర్థం అవుతోంది. ప్రజల తీర్పును జీర్ణించుకోలేకపోతున్నారని ప్రజలు కూడా నిట్టూరుస్తున్నారు. చేసిన తప్పులను ఒప్పుకుని, మరోసారి కష్టపడి ప్రజల మనసుల్ని గెలుచుకనే ప్రయత్నం చేస్తేనే బిఆర్ఎస్‌కు మనుగడ ఉంటుంది. ఇలాగే పిచ్చిపిచ్చిగా వాగితే మాత్రం ప్రజలు కర్రుకాల్చి వాతలు పెట్టడం ఖాయం. ప్రజల నాడిని పసిగట్టి ఆత్మపరిశీలన చేసుకుని పాలనను ప్రజలకు చేరువ చేయడంలో బిఆర్ఎస్ పూర్తిగా విఫలం అయ్యింది. ప్రజలంటే లెక్కలేకుండా వ్యవహరించింది చాలక... సిఎం అన్నవాడు ప్రజలను కలవాల్సిన అవసరం ఏముందని వాదించిన మూర్ఖులు...ప్రజల ఓట్లు ఎందుకు కావాలో చెప్పలేదు. ప్రజలు కూడా తమకు అవసరం లేని, తమను కలవని సిఎం వద్దను కున్నారేమో.. అందుకే ఓడించారేమో.. వీరు ఇలాగే మాట్లాడితే..ఇలాగే లెక్కలు వేస్తే..వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మరింత భంగపాటు తప్పదని గుర్తించాలి. అందుకే మంత్రి సీతక్క ఓ మాట అన్నారు...తమది గడీల పాలన కాదని..గరీబు బిడ్డల పాలన అని..!

# 2 వేలకు పైగా స్థానాల్లో విజయకేతనం

మొదటిపేజీ తరువాయి..

మండలం నాగారంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, బీఆర్ ఎస్ మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డికి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అప్రమత్తమైన పోలీసులు పరిస్థితిని చల్లబర్చారు.జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు తన స్వగ్రామం ఝరాసంఘంలో తోటి గ్రామస్థులతో కలిసి లైన్‌లో నిలబడి ఓటు వేశారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం కోనాపూర్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు తన స్వగ్రామం కొరివిపల్లి ఓటు వేశారు. చేగుంట మండలం రుక్మాపూర్‌లో ప్రశాంత్‌రెడ్డి అనే వ్యక్తి సింగపూర్ నుంచి వచ్చి ఓటేశారు. సిద్దిపేట జిల్లా పోతారంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.
బొప్పాపూర్‌లో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు దంపతులు ఓటు వేశారు. భూంపల్లిలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ఓటు హక్కు వినియోగించుకున్నారు. సిద్దిపేట సీపీ విజయ్ కుమార్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికల నిబంధనల్ని ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో రెండో విడత పల్లెపోరు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. తమ గ్రామ పరిపాలకులను ఎన్నుకునేందుకు ఉత్సాహంగా ఓటేశారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్‌శ్యాందాస్ నగర్‌లో అత్తపై కోడలు విజయం సాధించారు. అత్త నరసమ్మపై కోడలు రమ 18 ఓట్ల మెజార్టీతో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి సర్పంచ్‌గా కాంగ్రెస్ మద్దతుదారు విమల 12 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.
కరీంనగర్ జిల్లా అంబాల్‌పూర్‌లో ఒక్క ఓటుతో సర్పంచ్ అభ్యర్థి వెంకటేశ్ (కాంగ్రెస్) గెలుపొందారు. వేగుర్ల ఎల్లయ్యపై ఒక్క ఓటు తేడాతో విజయం సాధించారు.దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సొంతూర్లో బీఆర్ఎస్ మద్దతుదారు విజయం సాధించింది. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి సొంతూరు దమగ్నాపూర్‌లో కృష్ణయ్య శెట్టి(బీఆర్ఎస్) గెలిచారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తన స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం చెర్లపాలెంలో కాంగ్రెస్ రెబల్ విజయం సాధించారు. చెర్లపాలెంలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా పోటీచేసిన మహేందర్ గెలిచారు. హనుమకొండ జిల్లా పరకాల మండలం నాగారం పోలింగ్ కేంద్రం వద్ద కాంగ్రెస్ మద్దతుదారులు ఆందోళనకు దిగారు. 9 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవడంపై కాంగ్రెస్ మద్దతుదారులు నిరసన తెలిపారు.నల్గొండ జిల్లా వేములపల్లి మండలం మంగాపురం సర్పంచ్‌గా పోటీ చేసిన ఉపేంద్రమ్మ డ్రాలో తన అదృష్టాన్ని పరీక్షించుకోగా గెలిచారు. దామరచర్ల మండలం గణేష్‌పాడులో ఒక్క ఓటుతో కాంగ్రెస్ మద్దతుదారుపై రమేశ్‌నాయక్ (బీఆర్ఎస్) గెలిచారు. నల్గొండ జిల్లాలో ఇసుకబావిగూడెం సర్పంచ్‌గా ఒక్క ఓటుతో కాంగ్రెస్ మద్దతుదారు కల్లూరి అనిత గెలిచారు.రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మాసానిగూడ పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. 8వ వార్డు సభ్యురాలిగా పోటీ చేసిన పల్లె లత (42) ఈనెల 7వ తేదీన అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందారు. ఆదివారం జరిగిన పోలింగ్‌లో ప్రత్యర్థి పల్లె అనితపై లత 30 ఓట్ల ఆధిక్యంతో గెలుపు సాధించారు. 7వ తేదీ సాయంత్రం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో ఛాతిలో నొప్పి రావడంతో ఆమెను ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతిచెందినట్టు డాక్టర్లు ధ్రువీకరించారు. 8వ వార్డుకు తిరిగి నోటిఫికేషన్ నిర్వహించి ఎన్నిక నిర్వహిస్తామని శంకర్‌పల్లి ఎంపీడీఓ వెంకయ్య తెలిపారు. చేవెళ్ల మండలం గుండాలలో ఒక్క ఓటుతో సర్పంచ్‌గా బుచ్చిరెడ్డి(కాంగ్రెస్) గెలిచారు. బీఆర్ఎస్ మద్దతుదారు కాంత్‌రెడ్డిపై ఒక్క ఓటుతో విజయం సాధించారు.ఖమ్మం జిల్లా కామేపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్‌గా టీడీపీ మద్దతుదారు అజ్మీరాహరి గెలుపొందారు. కామేపల్లి కామేపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా అజ్మీరా హరిని తెలుగుదేశం పార్టీ బలపరిచింది. మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం గూడూరు ఎన్నిక ఫలితాన్ని అధికారులు నిలిపివేశారు. రీకౌంటింగ్ చేసినా ఇద్దరు అభ్యర్థులకు సమాన ఓట్లు రావడంతో ఫలితం ఆగిపోయింది. నాగర్‌కర్నూల్ జిల్లాలో వెంకయ్యపల్లి సర్పంచ్ ఫలితం టాస్ ద్వారా తేలింది. టాస్ ద్వారా కాంగ్రెస్ మద్దతుదారు వెంకటలక్ష్మిని అదృష్టం వరించింది. ఇందు(బీఆర్ఎస్), వెంకటలక్ష్మికి సమాన ఓట్లు రావడంతో ఆర్వో టాస్ వేసి ఫలితాన్ని తేల్చారు. మెదక్ జిల్లా నార్సింగిలో సర్పంచ్ అభ్యర్థి భర్త సెల్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశారు. నర్సంపల్లి పెద్దతండా పంచాయతీ సర్పంచ్ పదవికి శంకర్ నాయక్ భార్య పోటీ చేస్తున్నారు. అయితే ప్రత్యర్థులు ఓటుకు రూ.2 వేలు ఇచ్చి ఓటర్లను ప్రలోభ పెడుతున్నారని ఆరోపించారు. గతంలో తాను సర్పంచ్ పదవికి పోటి చేసి ఓడిపోయానని, డబ్బులు పంచి ప్రత్యర్థులు ఎన్నికల్లో నెగ్గుతున్నారంటూ సెల్ టవర్ ఎక్కి నిరసన తెలపడంతో కాసేపు గందరగోళం నెలకొంది.రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం అవంచలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. బీఆర్ఎస్ నేతలు ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ బలపరిచిన సర్పంచి అభ్యర్థులు చంద్రకళ, సౌమ్య వర్గీయుల మధ్య వాగ్వవాదం జరిగి, ఘర్షణకు దారితీసింది. పరస్పరం దాడి చేసుకోవడంతో సర్పంచ్ అభ్యర్థులు ఇద్దరికి గాయాలుకాగా, వారిని జడ్చర్ల ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని సమాచారం. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలకు సైతం స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు సర్దిచెప్పకపోతే పరిస్థితి మరింత దారుణంగా ఉండేదని తెలుస్తోంది.రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం అవంచలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. బీఆర్ఎస్ నేతలు ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ బలపరిచిన సర్పంచి అభ్యర్థులు చంద్రకళ, సౌమ్య వర్గీయుల మధ్య వాగ్వవాదం జరిగి, ఘర్షణకు దారితీసింది. పరస్పరం దాడి చేసుకోవడంతో సర్పంచ్ అభ్యర్థులు ఇద్దరికి గాయాలుకాగా, వారిని జడ్చర్ల ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని సమాచారం. కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలకు సైతం స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు సర్దిచెప్పకపోతే పరిస్థితి మరింత దారుణంగా ఉండేదని తెలుస్తోంది.మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కోనాయిపల్లెలో పంచాయతీ ఎన్నికల్లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలింగ్ కేంద్రం వద్ద ప్రచారం చేస్తున్నారంటూ బీజేపీ, కాంగ్రెస్ వర్గాలు వాగ్వాదానికి దిగగా.. ఇది ఘర్షణకు దారితీసింది. పోలీసులు వారిని చెదరగొట్టడంతో గొడవ సద్దుమణిగింది. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లోనూ బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇతర గ్రామాల వారు వచ్చి ప్రచారం నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు అభ్యంతరం తెలపడంతో రెండు వర్గాల మధ్య ఘర్షణతో ఉద్రిక్తత నెలకొంది.



## బీజేపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్

మొదటిపేజీ తరువాయి..

ఈ విషయాన్ని తెలిపింది. దాంతో నబిన్ ప్రస్తుత పార్టీ చీఫ్ నడ్డా స్థానంలోకి రానున్నారు. ఈ ప్రకటన బీజేపీలో విస్తృతమైన సంస్థాగత మార్పులను సూచిస్తుంది. బిహార్‌లో వచ్చే ఎన్నికల్లో సొంతంగానే అధికారంలోకి రావాలన్న ప్లాన్ ఉందని బీజేపీ ఈ నియామకంతో చెప్పకనే చెప్పింది. బీజేపీ అధిష్టానం పంకజ్ చౌదరిని ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించింది. బిహార్‌లో మంత్రి, కాయస్థ నాయకుడైన నితిన్ నబిన్ ప్రస్తుతం బిహార్‌లోని పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ మంత్రిగా పనిచేస్తున్నారు. పాట్నాలోని బంకిపూర్ నియోజకవర్గం నుంచి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్నారు.
దివంగత బీజేపీ నాయకుడు నబిన్ కిషోర్ సిన్హా కుమారుడైన నితిన్ నబిన్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తో విద్యార్థి దశలోనే తన రాజకీయ జీవితాన్ని



ప్రారంభించారు. ఆ తర్వాత బీజేపీ పాట్నా యూనిట్‌లో బలమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆయన 2000ల చివరిలో రాజకీయాల్లోకి ప్రవేశించి 2010లో తన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచారు. అప్పటి నుండి, నబిన్ బంకిపూర్ నుండి వరుసగా తిరిగి ఎన్నికయ్యారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, పాలనపై దృష్టి సారించి జనాల్లో మంచి పేరు తెచ్చుకున్నారు. ఎన్నికల్లో కీలకమైన బిహార్ బీజేపీ యువజన విభాగం బాధ్యతల్ని నిర్వహించారు. నితిన్ నబిన్ ఇటీవల కాలంలో బీజేపీ యువజన విభాగం, యువ మోర్చాతో విస్తృతంగా పనిచేశారు. అనేక సంస్థాగత, ఎన్నికలకు సంబంధించిన బాధ్యతలను నిర్వర్తించారు. వీటిలో ఛత్తీస్‌గఢ్‌లో ఎన్నికల నియామకాలు ఉన్నాయి. ఇక్కడ మెజారిటీతో తిరిగి అధికారంలోకి వచ్చింది. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని చేపట్టిన అతి పిన్న వయస్కులలో ఒకరైన నితిన్ నబిన్, పరిపాలనా అనుభవం, సంస్థాగత బలం రెండింటి కలయికగా పార్టీలో భావిస్తారు. సీనియర్ నాయకులు ఆయన పాలనా రికార్డు, క్షేత్రస్థాయిలో ప్రజలతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేస్తుంటారు.బిహార్ మంత్రిగా ఉన్న నితిన్ నబీన్‌కు బీజేపీ ఒక ముఖ్యమైన బాధ్యతను అప్పగించింది. పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించారనే వార్త రాగానే, పట్నాలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో పెద్ద ఎత్తున సంబరాలు మొదలయ్యాయి. కార్యకర్తలు భారీగా బాణాసంచా కాల్చి, డప్పుల మోతతో డ్యాన్స్ చేస్తూ సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలు ఒకరికొకరు లడ్డూలు, మిఠాయిలు పంచుకుని అభినందనలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో బిహార్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, పరిశ్రమల శాఖ మంత్రి డా. దిలీప్ జైస్వాల్ మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ సాధించిన ఘన విజయం కారణంగా బిహార్‌కు ఈ గిఫ్ట్ లభించిందని అన్నారు. రాష్ట్రానికి ఇది చాలా గర్వకారణమని, బిహార్ నుండి ఒక నాయకుడిని జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు

మొదటిపేజీ తరువాయి..

హెూటళ్లు, క్లబ్‌లు, బార్‌లకు కొన్ని నిబంధనలు విధించారు.నూతన సంవత్సర వేడుకల నిర్వహణకు సంబంధించి హెూటళ్లు, క్లబ్‌లు, బార్‌లకు నగర సీపీ సజ్జనార్ కీలక మార్గదర్శకాలు చేశారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి, జనవరి 1 హ్యాపీ న్యూ ఇయర్ వేడుకల నిర్వహణకు నక్షత్రాల హెూటళ్లు(స్టార్ హెూటళ్లు), క్లబ్స్, బార్ అండ్ రెస్టారెంట్స్, పబ్‌ల నిర్వాహకులు 15 రోజుల ముందుగానే తమకు దరఖాస్తు చేసుకుని అనుమతి తీసుకోవాలని సజ్జనార్ సూచించారు. నూతన సంవత్సర వేడుకలకు హాజరయ్యే వారికి ఇబ్బంది కలగకుండా, శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా రూల్స్ ప్రకారం ఏర్పాట్లు ఉండాలని స్పష్టంచేశారు. ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను రెండు తెలుగు రాష్ట్రాల్లో పెద్ద



ఎత్తున నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పలుచోట్ల సెలబ్రేషన్ పార్టీలు ఏర్పాటు చేస్తుంటారు. ఈ క్రమంలో కొంతమంది ఆకతాయిలు ఫుల్‌గా మద్యం సేవించి రోడ్లపైకి వచ్చి బైకులతో స్వైర విహారం చేస్తుంటారు. దీనివల్ల శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉంది. మరికొంతమంది డీజేలు పెట్టి భారీ శబ్దాలతో మిగతా వారికి ఇబ్బంది కలిగే విధంగా వ్యవహరిస్తుంటారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పోలీసులు ప్రత్యేక చర్యలను చేపట్టారు. ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవాలని పోలీసులు కోరుతున్నారు. నిబంధనలు అతిక్రమించితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుంది

మొదటిపేజీ తరువాయి..

లేదన్నారు.

విషయాల్లో తనకు స్పష్టతలేదన్నారు. తాను క్యాబినెట్‌లోకి వెళతాననే విషయంలో ఎంతమాత్రం వాస్తవం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తనను మంత్రివర్గంలోకి ఆహ్వానించారని, స్వయంగా కేసీ వేణుగోపాల్ తనతో మాట్లాడారని, తనకు ఆసక్తిలేదని చెప్పానని వివరించారు. పార్టీ కోసం పనిచేయడంలోనే తనకు సంతృప్తి ఉందన్నారు. నెలరోజుల్లోనే వర్కింగ్ ప్రెసిడెంట్లు, కాంగ్రెస్ అనుబంధ ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిటీల నియామకం ఉంటుందని వెల్లడించారు. తెలంగాణ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం చివరిదశకు చేరింద న్నారు. ఆదివారంఢిల్లీలోని తెలంగాణభవన్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఉప్పల్‌లో మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్ పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమమని, ప్రపంచదేశాల దృష్టి తెలంగాణ మీద పడుతుందనే ఉద్దేశంతోనే ఈవెంట్‌కు ప్రభుత్వం సహకరించిందని తెలిపారు. నెహ్రూపై పార్లమెంట్‌లో మోదీ వ్యాఖ్యలు సరికాదన్నారు. ప్రియాంక గాంధీ అద్భుతంగా మాట్లాడారని కితాబిచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో తమ పార్టీ ఎమ్మెల్యేలు సమర్థులను పక్కనబెట్టి వేరేవాళ్లకు అవకాశం కల్పించినట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ కారణంగా అభ్యర్థుల ఓట్లు చీలడంతో మూడో స్థానానికి పరిమితం కావాల్సిన బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారన్నారు. సీఎం రేవంత్ విజనరీ లీడర్ అని, ప్రపంచ స్థాయిలో ఫోర్త్ సిటీని నిర్మిస్తున్నామని తెలిపారు. అంచనాలకు మించి గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని, రాజకీయ ప్రాధాన్యం ఉండొద్దనే మంత్రులన్ను స్టేజీ మీదకు ఆహ్వానించలేదన్నారు. తెలంగాణలో మళ్లీ అధికారం కాంగ్రెసదేనని, బీఆర్ఎస్ కథ ముగిసిందని, కవిత దెబ్బతో ఆ పార్టీ కొలుకునే పరిస్థితుల్లో



# మళ్లీ రాజకీయంగా యాక్టివ్ కానున్న కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

జలాల విషయంలో తెలంగాణ రాష్ట్రానికి, పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన నీటిపారుదల ప్రాజెక్టులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకుపోవడంలో చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై సమావేశంలో కీలక చర్చ జరగనుంది.పొరుగున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గోదావరి కృష్ణ జలాలను కొల్లగొడుతున్నా కూడా అడ్డుకునే విషయంలో రేవంత్ రెడ్డి ఘోరంగా విఫలమవడం.. తెలంగాణ ప్రజలు, రైతుల సాగునీటి హక్కులను కాపాడుకోవడానికి మరో ప్రజా ఉద్యమం తప్పదని కేసీఆర్ భావిస్తున్నారు. కృష్ణా, గోదావరి జలాలపై తెలంగాణ ప్రజా ఉద్యమాలకు సంబంధించి పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో లోతుగా చర్చ జరగనున్నదని పార్టీ వర్గాలు తెలిపాయి.పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు బీఆర్ఎస్ ప్రభుత్వం 91 టీఎంసీలు కేటాయిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కేవలం 45 టీఎంసీలు ఇస్తే చాలని కేంద్రం ముందు ప్రతిపాదించడం బాధాకరంగా కేసీఆర్ భావిస్తున్నారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి 45 టీఎంసీలకు అంగీకరిస్తూ కేంద్రం వద్ద మోకరిల్లి రావడం రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలను తాకట్టు పెట్టడమేనని కేసీఆర్ అసహనంతో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేయడమే అని ఇప్పటికే ప్రకటించారు.పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ రైతుల ప్రయోజనాలు దెబ్బతింటున్న నేపథ్యంలో రాష్ట్రం నుంచి ఉన్న 8 మంది బీజేపీ ఎంపీలు ఒక్కరూ మాట్లాడిన పాపాన పోవట్లేదు. తెలంగాణ ప్రయోజనాలకు, రైతుల ప్రయోజనాలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే గండి కొడుతున్నదనేది స్పష్టమవుతున్నది. తెలంగాణ రాష్ట్రానికి సాగునీటి విషయంలో కేంద్ర బీజేపీ చేస్తున్న అన్యాయాన్ని, కావేరి తదితర నదుల అనుసంధానం పేరుతో ఆంధ్ర రాష్ట్ర జల దోపిడీకి సహకరిస్తున్న కేంద్ర బీజేపీ విధానాన్ని ఎదుర్కోవాలంటే తెలంగాణ సమాజం మరొకసారి ప్రత్యక్ష పోరాటాలే శరణ్యమని గులాబీ బాస్ కేసీఆర్ భావిస్తున్నారు.హ్యాట్రిక్‌గా బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి ఉంటే పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు నుంచి ఇప్పటికే నీళ్లు అందేవని.. పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ ప్రజలు, రైతుల ప్రయోజనాలు కాపాడేవని కేసీఆర్ పేర్కొంటున్నారు. పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ ప్రజల ప్రయోజనాలపై రేవంత్ రెడ్డి పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శించడంతో పూచిక పొల్లంత పని కూడా చేయలేదనే అభిప్రాయంలో కేసీఆర్ ఉన్నారు. దీని ఫలితంగా మూడు జిల్లాల ప్రజలు, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రెండేళ్లు గడిచినా కూడా తెలంగాణ రాష్ట్ర రైతుల ప్రయోజనాలను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇంకా తెలంగాణ సమాజం మౌనం వహించదని తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ భావిస్తున్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు, కృష్ణా జలాలలో కేవలం 45 టీఎంసీలు ఒప్పుకోవడం అనేది ఘోరాతి ఘోరం, దుర్మార్గంగా కేసీఆర్ మండిపడుతున్నారు. సాగునీరు, తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడే విషయంలో బీఆర్ఎస్ పార్టీ ఎన్నటికీ రాజీ పడబోదని ఈ సమావేశం ద్వారా కేసీఆర్ చెప్పబోతున్నారు. దీనికి అనుగుణంగా చేపట్టబోయే ప్రజా ఉద్యమాల నిర్మాణం, అనుసరించాల్సిన కార్యాచరణపై సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# ధనుర్మాసోత్సవాలకు ముస్తాబవుతున్న శ్రీవైష్ణవ ఆలయాలు

- ఈనెల 16 నుండి పవిత్ర ధనుర్మాసారంభం • వైష్ణవాలయాలలో సుప్రభాతానికి బదులుగా తిరుప్పావై పఠనం






**నిర్మల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 14, (ప్రజాజ్యోతి) :** గోదాదేవి రచించిన ధనుర్మాస వ్రత సంకల్పమైన తిరుప్పావై గ్రంథంలో 30 పాశురాలు ఉంటాయి. పరమాత్మతత్వానికి ప్రతీకగా చెప్పే ఈ గ్రంథం రూపంలో చిన్నదైనా తత్వంలో అనంతమైనదని చెప్ప వచ్చు. భగవద్గీత బోధించే కర్మ జ్ఞాన భక్తి యోగ యోగ తత్వాలను ప్రదర్శిస్తూ పరమాత్మ సమస్త విభూతులను తెలియజెప్పడమే కాకుండా జీవి ఏ యోగాలను ఆచరిస్తే ఎట్లా మోక్షాన్ని పొందవ చ్చును కూడా తెలియచెప్పుతున్నది ఈ తిరుప్పావై గ్రంథం నియమనిష్ఠలతో తిరుప్పావై వ్రతాన్ని వ్రతాన్ని ఆచరిస్తే మానవులు సుఖసంతోషాలను సంపదలను పొంది ఆనందిస్తారు అని తిరుప్పావై వ్రతం ఆచరించిన పెద్దలు చెబుతుంటారు మానవుడి లక్ష్యాన్ని ఆ లక్ష్యాన్ని అందుకోవడానికి కావలసిన శక్తి సామర్థ్యాలు ఎట్లా పొందాలో మధురమైన వాక్కులతో ఆకర్షణీయంగా అందిం చింది గోదాదేవి శ్రీ ఆండాళ్ తల్లి సంకల్పం కాలాన్ని ముందుకు నడిపిస్తుంది సంక్షిప్త రూపంలో సమస్త జీవకోటిని తరింప చేయాలనుకుని తన పిల్లలకు సంపూర్ణ జ్ఞానం అందించడానికి సంకల్పం సంకల్పించింది ఆండాళ్ తల్లి ఆచరణ పూర్వకంగా జీవితాన్ని ధన్యం చేసుకోవాలంటే ఆ తల్లి ఔదార్యాన్ని సంకల్పాన్ని తెలిపి మాధుర్యమృతాన్ని తనివి తీరా ఆస్వాదించి ఆనందాన్ని పొందవలసింది అదే తిరుప్పావై తత్వం.

**మార్గశీర్ష మాసం ప్రత్యేకత :** మొదటగా గోదాదేవి ఈ వ్రతానికి ఎంచుకున్న కాలం మార్గశీర్ష మాసం అంటే దీనినే ధనుర్మాసం అని పిలవబడుతున్నది మార్గం అంటే దారి, బాట ,అన్వేషణ అని కూడా అర్థాలు శీర్షం అంటే తల శరీర అవయవాల్లో శ్రేష్టమైనది తల మానవుడు జీవన పతాన్ని ఎంచుకోవడానికి ఉత్తమమైన కాలమిది. ఒక పని చేయడానికి శుభ సమయాన్ని చూస్తారు, ఆ పని మామూలు పని కాదు మానవుడు జ్ఞానాన్వేషణకు ఎంచుకునే సమయం కూడా శుభ సూచకం కావాలి కనుక జ్ఞాన తత్వాన్ని అన్వేషించే పతంలోకి వెళ్లే కాలం మార్గశీర్షం మాసం,అంతేకాదు ధనుస్సు ప్రణవంగా చెప్పబడుతున్నది, శరీరమే ఒక ధనస్సుగా ఆ ధనస్సు లక్ష్యం పరమాత్మను చేరడం అందుకోసం మనస్సు అనే బాణాన్ని ఆత్మ లక్ష్యం వైపు గురి చూడాలి అంటున్నది భగవద్గీత ,ఉపనిషత్తులు మార్గశీర్ష మాసం జ్ఞాన స్వరూపమైన పరమాత్మను సంకేతించే కాలం ధనస్సు ప్రణవానికి ,శరీరం ధనస్సుకు ప్రతీక శరీరాన్ని జాగ్రత్తలు చేసే కాలం ఈ మార్గశీర్ష మాసం. స్వయంగా శ్రీ కృష్ణ పరమాత్ముడే భగవద్గీతలో మాసానాం మార్గశీర్షం అని చెప్పినట్లుగా 12 మాసాలలో తానే మార్గశీర్ష మాసం అన్నట్లుగా ఆ గోదాతల్లి ఈ మాసాన్నిఎంచుకున్నది.

**ఈ తిరుప్పావై వ్రతం వల్ల కలిగే ఫలితం :** ఈ వ్రతం వల్ల సమస్త మానవాళికి కలిగే ఫలితం ఏమిటో చెప్పుతూ మనం చేసే వ్రతాన్ని చూసి జగమంతా పొగుడుతూ ఆనందిస్తారు అని చెప్తుంది గోదా అమ్మవారు. ఈ విధంగా ఈ వ్రతాన్ని చేయాలి అని ఈ వ్రతం చేసి పరమాత్ముని అనుగ్రహాన్ని సులభంగా పొందాలి అని అందరినీ పిలుస్తుంది గోదాదేవి. ఆ తండ్రి ప్రేమను పొందడానికి నేను ఉపాయం చెప్తాను అందరూ రండి ఈ వ్రతాన్ని ఆచరించండి అని అందరికీ ఈ వ్రత ఫలితం అందాలి అని ,లోకక్షేమం జరగాలి అని కాంక్షిస్తూ అందర్నీ మేలుకొలుపుతూ ధనుర్మాస వ్రతానికి అందర్నీ పిలుస్తుంది గోదాదేవి ఈ వ్రతం చేయడానికి ఒక క్షేత్రాన్ని ఎంచు కుందాం అదే పరమాత్ముని దివ్యధామం ఆ దామాన్ని చేరుకొని పరమాత్ముని తనివితీరా మనసులో నిలుపుకొని ఆ పరమాత్మ మన మనసులోనే శాశ్వతంగా ఉన్నాడు అనే భావనతో వ్రతాన్ని ఆచరిద్దాం అని సమస్త మానవాళిని పిలుస్తుంది గోదా అమ్మవారు. కోరికలన్నింటినీ వదిలి వ్రతమాచరించండి అని అంటుంది. ఆత్మజ్ఞానం కోసం సాత్విక భక్తి స్నానం ఆచరించండి నిష్కామ కర్మ కోరండి అనీ ఈ కర్మ మీకోసం కాదు సమస్త మానవాళి, జీవకోటి కోసం అంటున్నది గోదా అమ్మవారు "విహాయ కామాన్ యస్సర్వాన్..." కోరికలన్నింటిని వదిలి లోకక్షేమం కోసం మాత్రమే ఈ వ్రతం చేరండి అప్పుడు పరమాత్మను తనివి తీరా పొందవచ్చు మొహంలో మునగకుండా ఆత్మజ్ఞానాన్ని పొందండి పరమాత్మను పొందే స్థితి అదే అని గోదాదేవి తన పాశురాలలో చెబుతున్నది. పౌరాణిక కథలనే కాకుండా తాత్విక జ్ఞానాన్ని అంతరంగా బోధిస్తూ మానవాళిని జాగృతం చేసి నిష్కామ కర్మయోగాన్ని ఈ తిరుప్పావై ద్వారా గోదాదేవి తెలియచేస్తుంది.

**నిర్మల్ పట్టణంలో ధనుర్మాస ఉత్సవాలు.... :** నిర్మల్ పట్టణ కేంద్రంలోని ప్రాచీనమైన దేవరకోట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు జరుగుతాయి. ఉత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ ధనుర్మాస ఉత్సవాలు ఈనెల 16 నుంచి జనవరి 14 వరకు జరుగుతాయని వారు అన్నారు. ప్రతిరోజు శ్రీమాన్ తిరుక్కోండూర్ రామ కన్నన్ ఆచార్యులుచే తిరుప్పావై ప్రబంధ సేవా కాలం, ప్రవచనాలు అత్యంత వైభవంగా నిర్వహించబడతాయని తెలిపారు. ఉత్సవాలలో ప్రతిరోజు విశేష అర్చనలతోపాటు ప్రతి శనివారం ఆండాళ్ అమ్మవారి పల్లకి సేవ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రామకన్నన్ మాట్లా డుతూ ఆలయంలో గత దశాబ్ద కాలంగా తాను ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వివరిస్తూ ఈ ఉత్సవాలలో ప్రతిరోజు వెంకటేశ్వర స్వామి వారికి, గోదాఅమ్మవారికి అష్టోత్తర శతనామార్చన తిరుపావై ప్రబంధ సేవా కాలం నివేదన శాత్తుమర్రై తీర్థ ప్రసాద వినియోగం ఉంటుందని ఆయన సూచించారు. అంతేకాకుండా నిర్మల్ పట్టణం లో గల స్థానిక బావులవాడ రామాలయంలో ధనుర్మాస ఉత్సవాలు శ్రీ మాన్ టీ.వీ రామానుజాచార్యులచే వైభవంగా నిర్వహించబడ తాయి. ఏఎన్‌రెడ్డి కాలనీలో గల శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారా యణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి వికాస తరంగిణి భవనంలో కూడా ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించబడతాయి. ఈ ఉత్సవాలలో ప్రముఖ వైద్యులు , చిన్న జీయర్ స్వామి వారి శిష్యులు , వికాస తరంగిణి నిర్మల్ జిల్లా శాఖ అధ్యక్షులైన దాస్యం విజయ్ కుమార్ చే తిరుప్పావై దివ్య ప్రబంధం పారాయణం ప్రవచనం వైభవంగా నిర్వహిస్తారు. అలాగే హరిహర క్షేత్రమైన అయ్యప్ప స్వామి దేవాలయంలోని ఉపాలయమైన శ్రీ సత్యనారా యణ స్వామి ఆలయంలో కూడా ధనుర్మాస ఉత్సవాలు నిర్వహిం చబడతాయి. అక్కడ కూడా ఈనెల 16 నుండి జనవరి 14 వరకు డాక్టర్ దాస్యం విజయ్ కుమార్ చే తిరుప్పావై ప్రవచనాలు నిర్వహించ బడతాయని వికాస తరంగిణి సభ్యులు తెలిపారు.

**భైంసా పట్టణంలో ధనుర్మసోత్సవాలు.... :** నిర్మల్ జిల్లాలోని భైంసా మండల కేంద్రంలో గల పద్మావతి జ్యూవెలరీ వారి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా నిర్వహించబడతాయని ఆలయ నిర్వాహకులు సాధుల నారాయణ ,బచ్చు కళ్యాణ్ తెలిపారు. ఈ ఉత్సవాలకు తిరుమల తిరుపతి దేవాలయ ఆచార్య పురుషులైన శ్రీమాన్ వీరవెల్లి శ్రీనివాస రాఘవాచార్యుల ప్రియ శిష్యులైన ఇందుర్తి ఆచార్య కళ్యాణ్ ప్రతిరోజు తిరుప్పావై దివ్య ప్రబంధం సేవా కాలం అలాగే ప్రవచనాలు అత్యంత వైభవోపేతంగ నిర్వహిస్తారని వారు తెలిపారు. ఈ ఉత్సవాలకు భైంసా పట్టణ వాసులే కాకుండా మండలంలోని గ్రామాలలో గల భక్తులు కూడా వచ్చి స్వామివారిని గోదా అమ్మవారిని దర్శించుకుంటారని వారన్నారు. ఈ ఉత్సవాలలో జనవరి 11న కూడారై ఉత్సవం, జనవరి 2, 3, 4 తేదీలలో అధ్యయనోత్సవాలు, వైకుంఠ ఏకాదశి ఉత్సవం , జనవరి 13న గోదా ,రంగనాథ కళ్యాణోత్సవం అత్యంత విశేషంగా నిర్వహిస్తామని వారు వివరించారు.

**ఖానాపూర్ మండల కేంద్రంలో.... :** నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ మండల కేంద్రంలో ఇటీవల శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారిచే ప్రతిష్టించబడిన శ్రీ గోదా శ్రీకృష్ణ మందిరంలో కూడా మొట్టమొదటిసారిగా అత్యంత వైభవంగా ధనుర్మాస ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు ఒద్దిపర్తి వెంకటరమణాచా ర్యులు తెలిపారు. ఈ ఉత్సవాలు నెల రోజులు నిర్వహించుకొని గోదా శ్రీకృష్ణ పరమాత్మ యొక్క కళ్యాణోత్సవంతో ముగింపు జరుగుతుందని ఆయన సూచించారు. ప్రతిరోజు కాలనీవాసులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చిన్న జీయర్ స్వామివారి శిష్యులు విశేష సంఖ్యలో హాజరై స్వామి అమ్మవార్లను దర్శించుకుం టారని ఆయన అన్నారు. ఈ ఉత్సవాలకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని ఆయన వివరించారు. అలాగే పట్టణంలోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కూడా ధనుర్మాస ఉత్సవాలు నిర్వహిస్తారని ఆలయ అర్చకులు శ్రీమాన్ చక్రపాణి వాసుదేవాచార్యులు తెలిపారు ఈ ఉత్సవాలు గోదా రంగనాథుల కళ్యాణోత్సవంతో ముగింపు జరుగుతుందని అన్నారు.ప్రతిరోజు భక్తులు ఉదయపూర్వమే ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదం స్వీకరిస్తారని ఆయన తెలిపారు.

**సోన్ మండలకేంద్రంలో ధనుర్మాస వేడుకలు... :** నిర్మల్ జిల్లా కేంద్రానికి సమీపంలో గల సోన్ మండలంలో మధ్వ సంప్రదాయం గల ఉత్తరాది మఠంగా పేరుగాంచిన అతి ప్రాచీనమైన లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కూడా ధనుర్మాస ఉత్సవాలను నిర్వహించడం చెప్పుకోదగ్గ విశేషం. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీమాన్ శివ ఆచార్యులు మాట్లాడుతూ ఆలయంలో వైష్ణవ మధ్వ అనే భేదం లేకుండా వెంకటేశ్వర స్వామికి నిత్య కైంకర్యాలు నిర్వహిస్తామని తెలిపారు. అందులో భాగంగానే ధనుర్మాస ఉత్సవాలు కూడా నిర్వహించి గోదా రంగనాథుల కళ్యాణం జరుపుతామని దీనికి సోన్ గ్రామంలో గల మధ్వ బ్రాహ్మణులంతా వచ్చి స్వామి, అమ్మవారిని భక్తితో సేవిస్తారని ఆయన తెలియచేశారు.

## యాంగాపూర్ గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 14,(ప్రజాజ్యోతి) :** జిల్లాలో రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా, నిర్మల్ గ్రామీణ మండలం డ్యాంగాపూర్ గ్రామంలో ఎంపీపీఎస్ పాఠశాల, అంగన్వాడి కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల కేంద్రాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివా రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ కొనసాగుతున్న పోలింగ్ ను పరిశీలించారు. ఓటర్లకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు చూశారు. నమో దైన పోలింగ్ వివరాలు అధికారు లను అడిగి తెలుసుకున్నారు. ఓటింగ్, కౌంటింగ్, ఉప సర్పంచ్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని నిర్వహించాలని ఎన్నికల అధికారులకు కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ త్వరగా ముగించాలని అన్నారు. ఈ ఎన్నికల కేంద్రం తనిఖీలో ఆర్డీఓ రత్నకళ్యాణి, డిపివో శ్రీనివాస్, ఎంపీడీఓ గజానన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రెండో విడత ఎన్నికలు సాఫీగా కొనసాగుతున్నాయి

- కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 14, (ప్రజాజ్యోతి) :** రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు సాఫీగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఆదివారం సారంగాపూర్ మండలం ధని గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ బూత్‌ల వారీగా సర్పంచ్, వార్డు మెం బర్ ఎన్నికల సరళిని పరిశీలించి, అధికారు లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ వివరాలు తప్పనిసరిగా పంపాలని సూచించారు. ఓటర్ల తో మాట్లాడి కేంద్రాల్లో వసతులపై ఆరా తీశారు. లెక్కింపు హాలులో ఏర్పాట్లు పరిశీ లించి, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు పటిష్ట భద్రత కల్పించాలని ఆదేశించారు. మొదటి దశ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్న కలెక్టర్, ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ తనిఖీలో డిపిఓ శ్రీనివాస, ప్రత్యేక అధికారి బాలిక్ అహ్మద్, తహసిల్దార్ సంధ్య రాణి, ఎంపీడీవో లక్ష్మీకాంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రెండో దశ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన పరిశీలకులు




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 14, (ప్రజాజ్యోతి) :** గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం ఆదివారం, జిల్లాలో రెండో విడత ఎన్నికలు జరుగుతున్న పలు పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మల్ గ్రామీణ మండ లంలోని వెంగ్వాపేట్, తల్వేద, లంగ్డాపూర్, గ్రామాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయా పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న పోలింగ్ సరళిని చూశారు. ఓట్లు వేయడానికి వచ్చిన ఓటర్లకు ఏవైనా ఇబ్బందులు ఉన్నాయేమో పరిశీలించారు. అధికారులతో మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని పకడ్బందీగా పూర్తి చేయాలని అన్నారు.

## మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



**జన్నారం, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మహేంద్ర సంఘ భవనంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచు, వార్డు సభ్యులను ఆదివారం ఘనంగా సన్మానించారు.పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్,ఉప సర్పంచ్ అప్పాల జలపతి, వార్డ్ సభ్యులు పిల్లి మల్లయ్య,నగూరు సత్యవతి మహేందర్, కామన్ పెల్లి సర్పంచ్‌గా పోటీ చేసిన కోడిజుట్టు రాజన్న లను మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన పొనకల్ గ్రామ ప్రజలకు ఎంత చేసిన తక్కువేనని,వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సహకారంతో పొనకల్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర సంఘం మండల అధ్యక్షుడు నర్సింగరావు ప్రధాన కార్యదర్శి పిల్లి మల్లయ్య, జిల్లా నాయకులు పర్ల కనకయ్య, చిలువేరు నరసయ్య,కొండయ్య, సంద గోపాల్, సంద కృష్ణ, సుధీర్, లింగ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 23 సింగరేణి ఆవిర్భావ దినోత్సవంన సింగరేణి వ్యాప్తంగా వేతనంతో కూడిన సెలవు దినం ప్రకటించాలి

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం



**మంచిర్యాల, 14, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** డిసెంబర్ 23వ తారీఖున జరిగే సింగరేణి ఆవిర్భావ దినోత్సవం రోజున సింగరేణి వ్యాప్తంగా ఉద్యోగులకు మరియు కాంట్రాక్ట్ కార్మికులకు వేతనంతో కూడిన సెలవు దినం ప్రకటించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ నాయకులూ చేశారు. సింగరేణి ఉద్యోగులు ఎంతో శ్రమించి రక్తాన్ని చెమటగా మార్చి అహర్నిశలు కష్టపడుతూ సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను రక్షణతో ఎప్పటికప్పుడు సాధిస్తూ మహారత్న, నవరత్న సంస్థలకు దీటుగా ఈ సంస్థను నిలబెట్టడం జరిగినదన్నారు. ఈ బొగ్గు ఉత్పత్తిలో ఎంతోమంది ఉద్యోగులు అమరులైన సందర్భాలు ఎన్నో ఉన్నాయని, సింగరేణి సంస్థకు వచ్చిన లాభాలను ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి సంబంధంలేని కార్యకలాపాలకు రాజీవ్ గాంధీ సివిల్ ప్రీమిలియర్ అభ్యర్థులకు, స్కిల్ డెవలప్మెంట్ కోర్సులకు, పండగలు, జాతర్ల సందర్భంగా ఈవెంట్ల నిర్వహణ కోసం పారిశ్రామిక ప్రాంతంలోని నగరపాలక సంస్థలకు, కొన్ని నియోజకవర్గాలలో ప్రభుత్వం నిర్వహించే జాబ్ మేళాలకు కోట్లాది రూపాయలను యాజమాన్యం దుబారా చేస్తున్నడన్నారు. ప్రస్తుతం జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు అంతర్జాతీయ ఫుట్బాల్ క్రీడాకారుడు లియోనల్ మెస్సీతో 20 నిమిషాల క్రీడ వినోదాన్ని పంచినందుకు సింగరేణి యాజమాన్యం 10 కోట్ల రూపాయలను స్పాన్సర్ చేసిన విషయం విధితమే అని, కావున సంస్థ లాభాలను విచ్చలవిడిగా దుర్వినియో గం చేస్తున్నదని, ఈ నిధుల దుర్వినియోగంలో ఒక్క శాతం కూడా సంస్థలో పనిచేసిన ఉద్యోగుల ఒకరోజు జీతాలు కూడా కావని, కావున 136 సంవత్సరాల చరిత్ర గలన ఈ సింగరేణి సంస్థ పుట్టినరోజును ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుకోవటం కొరకు వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్, కేంద్ర సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, కేంద్ర కమిటీ నాయకులు ఎండి లాల, గడ్డం వెంకట్ రెడ్డి, డివిజన్ కార్యదర్శులు గడ్డం మహిపాల్ రెడ్డి, సాదుల భాస్కర్,వెంగళ కుమార్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మెస్సీ హైదరాబాద్ పర్యటనలో సింగరేణి నిధులు దుర్వినియోగం

రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు



**మంచిర్యాల, 14, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** నిన్న ఫుట్ బాల్ ప్లేయర్ మెస్సీ హైదరాబాద్ పర్యటనలో రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి నిధులు వినియోగించి ఉప్పల్ స్టేడియంలో ఏర్పాట్లు చేయడాన్ని బీజేపీ రాష్ట్ర ఉపధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి తీవ్రంగా ఖండిం చారు. బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో రఘునాథ్ మాట్లాడుతూ, సింగరేణి కార్మికులు కష్ట పడి సంస్థకు లాభాలు తెచ్చి పెడితే ఈ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ప్రాంతానికి సంబంధం లేని కార్యక్రమాలకు సింగరేణి నిధులు ఖర్చు చేయడాన్ని బిజెపి పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. మెస్సీ పర్యటనను బీజేపీ స్వాగతిస్తుందని కానీ, దానికి సింగరేణి నిధులు ఉపయోగించి ఏర్పాట్లు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ఒక్క పక్క సింగరేణి ప్రాంతంలో కార్మికులకు సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం మాత్రం వాటిని పట్టించుకోకుండా సింగరేణి నిధులు దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. కార్మికుల కుటుంబాలకు సరైన క్వార్టర్లు, కాలనీల్లో త్రాగు నీరు లేక ఇబ్బందులు పడుతుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే కార్మికుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. సింగరేణి కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే ఎక్కడ వైద్యం చేయించుకోవ డానికి సరైన వైద్య సదుపాయాలు లేక కార్మికుల ప్రాణాలు పోతున్న ఇక్కడ ఉన్న ఎమ్మెల్యేలు మాత్రం పట్టించుకోవడం లేదని తెలిపారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కార్మికులకు ఇస్తామన్న 200 గజాల స్థలం ఏమైందని ప్రశ్నించారు. సింగరేణి కార్మికులు కష్టపడి సంస్థకు లాభాలు తెస్తుంటే ప్రభుత్వం మాత్రం సింగరేణి నిధులు పక్కదారి పట్టిస్తుంటే జిల్లాలోని ముగ్గురు ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడ్డ నిధులను మొత్తం వెంటనే చెల్లించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డివిజన్ సింగరేణి కార్యాలయాల ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పురుషోత్తం జాజు, గాజుల ముఖేష్ గౌడ్, అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి, బింగి ప్రవీణ్, రావణవేణి శ్రీనివాస్, రాకేష్ రెన్వ, మద్ది సుమన్, చిరంజీవి, ఆకుల నరేందర్, బద్రి శ్రీకాంత్, మాడిశెట్టి మహేష్, కట్కూరి తిరుపతి మరియు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో పేరుకుపోయిన సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలి

ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్





**మంచిర్యాల/నస్పూర్, 14, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** సింగరేణి లో పేరుకుపోయిన అన్ని సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్‌లో ఐఎన్టీయూసీ శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావ్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జనక్ ప్రసాద్ మీడియాను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం కార్మి కులపై అవలంబిస్తున్న మొండి వైఖరిని, అన్యాయ నిర్ణయాలను తీవ్రంగా ఖండించారు. అసమర్థ గుర్తింపు సంఘం కారణంగా కొత్త హక్కులు సాధించకపోగా, ఇప్పటికే ఉన్న హక్కులను కూడా కోల్పో యే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ బోర్డు జాప్యం, 150 మస్టర్ల సర్క్యులర్, ట్రాన్స్ఫర్ పాలసీ వంటి నిర్ణ యాలు కార్మికులను నేరుగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, వీటిని వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై తమ యూనియన్ ఉద్యమపథాన్ని అనుసరిస్తుందని స్పష్టం చేశారు. అలాగే పంచాయితీ ఎన్నికల సందర్భంగా విధుల్లో పాల్గొన్న సింగరేణి సిబ్బందికి ఆన్ డ్యూటీ ని మంజూరు చేయాలని యాజమాన్యాన్ని కోరారు.యూనియన్ బలోపేతం ద్వారా కార్మికుల హక్కులను మరింత కట్టుదిట్టంగా రక్షిస్తామని తెలిపారు.

ముఖ్యంగా సొంత ఇల్లు కల సాధన, పార్కులపై ఇన్‌కమ్ ట్యాక్స్ మాఫీ, కార్మికులకు న్యాయసమ్మతమైన సంక్షేమ పథకాల అమలు వంటి కీలక డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అవి త్వరితగతిన అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదేవి ధంగా రాబోయే యూనియన్ ఎన్నికల్లో ఐఎన్టీయూసీ యూనియన్ విజయానికి ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి సమ్మయ్య, వైస్ ప్రెసిడెంట్ శ్యామ్, జనరల్ సెక్రటరీ రవీంద్ర రెడ్డి, గరిగె స్వామి, భీమ్ రావ్, చందు, మనోజ్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## మిడ్జిల్‌లో పోలింగ్ కేంద్రాలపై జిల్లా ఎస్పీ క్షేత్రస్థాయి తనిఖీ

### - ప్రశాంత, స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు

మహబూబ్ నగర్ డిసెంబర్ 14 ( ప్రజా జ్యోతి బ్యూరో ) స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మిడ్జిల్ మండలంలో జరుగుతున్న రెండో విడత గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ దరావత్ జానకి మిడ్జిల్ మండలంలోని



మిడ్జిల్ గ్రామం మరియు వాడ్యాల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ఓటింగ్ ప్రక్రియ నిర్వహణను సమగ్రంగా తనిఖీ చేశారు.ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు, పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి అవసరమైన సూచనలు ఎస్పీ జారీ చేశారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున గౌడ్, మిడ్జిల్ సబ్ ఇన్స్పెక్టర్ శివ నాగేశ్వర నాయుడు పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థి సవరమ్మకు మద్దతుగా మంత్రి సతీమణి జోరుగా ఇంటింటి ప్రచారం

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మక్తల్ మండలం గడ్డంపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా గడ్డంపల్లి సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సవరమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి లలితమ్మ పాల్గొని గ్రామంలోని మహిళలు



యువకులతో కలిసి ఈనెల 17న జరిగే ఎన్నికల్లో సవరమ్మ కు కేటాయించిన కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి మీ మంత్రి సార్ కు గిఫ్ట్ ఇవ్వాలని ప్రజలను కోరుతూ జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ గ్రామ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించి మీ మంత్రిసార్ కు కానుకగా ఇస్తే ఇప్పటికే మంజూరైన నిధులతో పాటు ఈ గ్రామానికి తప్పకుండా రోడ్డు సౌకర్యం కల్పిస్తానని మంత్రి హామీ ఇవ్వడం జరిగిందని ప్రజలకు తెలిపారు. కావున 17న జరిగే ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి గడ్డంపల్లి సర్పంచ్ గా సవరమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హనుమంతు,మాజీ సర్పంచ్ త్రివేణిజ్ఞానేశ్వర్, మాజీ ఉప సర్పంచ్ సౌరన్న, రామాంజనేయులు,గుండప్ప,నాగేష్ ,రాయప్ప అయ్యప్ప,అనిత,చక్రవర్తి, డబ్బుల వెంకటేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో పీఎం శ్రీ గిరిజన గురుకులం విద్యార్థి ప్రతిభ

డిసెంబర్-14ధన్వాడ (ప్రజా జ్యోతి) ధన్వాడ మండలం పరిధిలో ని కొండాపూర్ గిరిజన గురుకులం స్పోర్ట్స్ అకాడమీకి చెందిన గణేష్ అనే విద్యార్థి 69వ రాష్ట్రస్థాయి (ఎస్‌జీఎఫ్) పాఠశాల క్రీడా సమాఖ్య హ్యాండ్‌బాల్ పోటీలలో ప్రతిభ చాటి సంస్థకు గర్వకారణంగా నిలిచాడు

డిసెంబర్ 12 నుంచి 14 వరకు మహబూబ్‌నగర్ జిల్లా



కేంద్రంలోని మహబూబ్‌నగర్ హైస్కూల్లో 19 సంవత్సరాల లోపు బాలబాలికల విభాగంలో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బాలుర జట్టుకు ప్రాతినిధ్యం వహించిన పీఎం శ్రీ కొండాపూర్ గిరిజన గురుకులం స్పోర్ట్స్ అకాడమీ ఇంటర్మీడియట్



ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఆర్ గణేష్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి మొదటి స్థానం సాధించడంతో పాటు బంగారు పతకం గెలుచుకున్నాడు

ఈ సందర్భంగా గిరిజన గురుకులం కొండాపూర్ ప్రిన్సిపల్ రాజారామ్ గణేష్‌ను అభినందిస్తూ అతని కృషి క్రమశిక్షణ క్రీడా నైపుణ్యాలను ప్రశంసించారు ఈ విజయంపై వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ కోచ్ డా రామ్మోహన్ గౌడ్ పీఈటీ ఆంజనేయులు ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ గణేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు

ఈ విజయం గిరిజన గురుకులానికి గర్వకారణంగా నిలవడంతో పాటు ఇతర విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచేందుకు ప్రేరణగా నిలుస్తుందన్నారు

## వెబ్ కాస్టింగ్ తో పోలింగ్ కేంద్రాల పరిశీలన:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల డిసెంబర్ 14(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లాలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ నిర్వహణను జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించారు.ఆదివారం ఉదయం ఐడిఓసి సమావేశపు మందిరంలో వెబ్ కాస్టింగ్ తో పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తూ ఐజ,మల్దకల్, రాజోలి,వడ్డేపల్లి మండలాల్లో పోలింగ్ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులు,ఇతర సిబ్బంది విధులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లా ఎన్నికల యంత్రాంగం పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.రెండో విడత ఎన్నికలు జరిగే నాలుగు మండలాల్లో మొత్తం 74 గ్రామ పంచాయతీలలో 18 జీపీలు ఏకగ్రీవం కాగా మిగిలిన గ్రామ పంచాయతీలలో సర్పంచ్ తో పాటు 494 వార్డు సభ్యుల ఎన్నికకు పోలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆయా పోలింగ్ స్టేషన్లలో మొత్తం 567 మంది ప్రిసైడింగ్ అధికారులు,818 మంది ఓపిఓ లు విధులు నిర్వర్తిస్తున్నట్లు చెప్పారు. ఆయా గ్రామ పంచాయతీలలో మొత్తం 1,12,807 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు.ఇందులో 57,094 మంది మహిళలు,55,710 మంది పురుషులు,ఇతరులు ముగ్గురు ఉన్నట్లు పేర్కొన్నారు.ప్రతి గ్రామ పంచాయతీలో ఒక స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారి పోలింగ్ సజావుగా జరిగేందుకు పర్యవేక్షణ చేస్తారన్నారు. జోనల్,స్థానిక మండల స్థాయి అధికారులు,పోలీస్ యంత్రాంగం,ఇతర సిబ్బంది పోలింగ్ ను పకడ్బందీగా నిర్వహించేందుకు విధులు నిర్వర్తిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,జడ్పీ డిప్యూటీ సీఈవో నాగేంద్రం,డిపిఓ శ్రీకాంత్,ఇతర అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ అమల్లోనే కొనసాగింపు

### - విజయోత్సవాలకు కఠిన నిషేధం ఉల్లంఘనలకు చట్టపరమైన చర్యలు

### - మూడు విడతల ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎలాంటి ర్యాలీలు, సభలు, డీజే కార్యక్రమాలకు అనుమతి లేదు

మహబూబ్ నగర్ డిసెంబర్ 14 ( ప్రజా జ్యోతి బ్యూరో ) రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షించేందుకు మూడు దశల ఎన్నికల పూర్తి ప్రక్రియ ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) అమల్లోనే కొనసాగుతుందని జిల్లా ఎస్పీ దరావత్ జానకి స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల మొదటి, రెండో విడతల ఫలితాలు ప్రకటించినప్పటికీ గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు, భారీ సభలు, బైక్ ర్యాలీలు, శోభాయాత్రలు, డీజే కార్యక్రమాలు వంటి ఎలాంటి ఉత్సవాలు నిర్వహించడానికి అనుమతి లేదని తెలిపారు. మూడు విడతల గ్రామ



పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే వరకు విజయోత్సవాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. మోడల్ కోడ్ అమల్లో ఉన్నంతకాలం ఈ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించిన ఎస్పీ, నిబంధనలను ఉల్లంఘించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. ఎక్కడైనా ఉల్లంఘనలు జరిగితే వెంటనే సంబంధిత వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

ప్రజాస్వామ్య ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా సాగాలంటే ప్రజలు, నాయకులు, అభ్యర్థులు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ జానకి విజ్ఞప్తి చేశారు.ఖ

## మల్దకల్ కౌంటింగ్ కేంద్రంలో కలెక్టర్ పరిశీలన:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

మల్దకల్ డిసెంబర్ 14(ప్రజా జ్యోతి ప్రతినిధి): రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తి శాంతియుత వాతావరణంలో సజావుగా నిర్వహిస్తున్నట్లు






జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. ఆదివారం మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి కలెక్టర్ లెక్కింపు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,కౌంటింగ్‌లో పారదర్శకత,ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని అన్నారు.ముందుగా పోస్టల్ బ్యాలెట్ పత్రాలను లెక్కించి,తరువాత వార్డ్ మెంబర్ బ్యాలెట్ పేపర్లను వేరుచేసి క్రమపద్ధతిలో ఓట్లను లెక్కించాలని అధికారులను ఆదేశించారు.అన్ని వార్డుల లెక్కింపులు పూర్తయ్యాక సర్పంచ్ బ్యాలెట్ పత్రాలను కలిపి అభ్యర్థుల వారీగా లెక్కించాలని స్పష్టంగా సూచించారు.కౌంటింగ్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లు, పర్యవేక్షణ వ్యవస్థ,సిబ్బంది సమన్వయం సమర్థవంతంగా సాగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఫలితాలు వెలువడిన తరువాత ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కౌంటింగ్ ప్రక్రియ శాంతియుత వాతావరణంలో సాగుతుందని తెలిపారు.కౌంటింగ్ అనంతరం పోలింగ్ సామాగ్రిని రిసెప్షన్ కౌంటర్లో అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ శ్రీనివాసరావు,అదనపు కలెక్టర్ నర్సింగ రావు,డిఎస్పి మొగిలయ్య,ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులే సరైన ఎంపిక

### - కాంగ్రెస్ సర్పంచులు ఉంటే గ్రామాల్లో సమస్యలే ఉండవు

### - వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి): గ్రామాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల మూడో విడత ప్రచారంలో భాగంగా ఆదివారం శ్రీరంగాపురం మండలంలోని పలు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అధికార కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు గ్రామ సర్పంచులుగా గెలిస్తే గ్రామీణ ప్రాంతాలు పట్టణాల స్థాయిలో అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రత్యేక నిధుల ద్వారా గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని, ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్తు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు



స్పష్టం చేశారు. రాబోయే మూడు సంవత్సరాలతో పాటు వచ్చే పది సంవత్సరాల కాలం కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని ప్రజలు నమ్మకంతో తమ విలువైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే వివరించారు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే వేయాలని కోరారు. కొంతమంది మోసపూరితంగా ఓట్లు వేయించుకొని గ్రామాలను నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందుకే ప్రజలు ఆలోచించి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు సభ్యులకూ తమ అమూల్యమైన ఓటు వేయాలని సూచించారు. ఇతర పార్టీలకు ఓటు వేసి ప్రయోజనం లేదని అన్నారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమానికి గ్రామాల్లో అపూర్వ స్పందన లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోద్ రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో అధ్యక్షులు కోదండరామిరెడ్డి, పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వెంకట్రాములు, నాయకులు శ్రీహరి రాజు, రంజిత్, దయాకర్ రెడ్డి, సత్యం, షకీల్, సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, రాములు యాదవ్‌తో పాటు పెబ్బేరు, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఈడిగి సంగీతకు ప్రజలు బ్రహ్మరథం

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మక్తల్ మండలం భూత్పూర్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి ఈడిగి సంగీత జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఈడిగి సంగీత గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు మహిళా మణులతో కలిసి గడపగడపకు వెళ్లి తనకు కేటాయించిన ఉంగరం



గుర్తును చూయిస్తూ 17న జరిగే ఎన్నికల్లో ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. ఉంగరం గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే పునరావస గ్రామమైన మన భూత్పూర్ గ్రామ సమస్యలు తెలిసిన మన ప్రాంత వ్యక్తి వాకిటి శ్రీహరి రాష్ట్ర మంత్రిగా ఉన్నారు మంత్రి గారి సహకారంతో మన గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. కావున గ్రామంలోని యువకులు,పెద్దలు ప్రతి ఒక్కరూ గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు తనకు ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో మాజీ ఎంపీటీసీ కే.కురుమయ్య గౌడ్ రఘుపతి రెడ్డి,రాఘవేందర్ రెడ్డి,భీమ్ శంకర్రావు, వాకిటి నాగప్ప,కే.చెన్నయ్య గౌడ్,కురువ నరసింహ,వాకిటి ఎల్లప్ప,లిక్కి భీమేష్,చిన్న బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి

### మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి

అడ్డాకుల డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి ) బి.ఆర్.ఎస్ పార్టీ బలపరిచిన అడ్డాకుల సర్పంచ్ అభ్యర్థి తిరుపతిరెడ్డితో 12 వార్డులలో నిలబడిన పార్టీ అభ్యర్థులను గెలిపించాలని అడ్డాకుల మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి కోరారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం అడ్డాకుల మండల కేంద్రంలోని పలు వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బి. ఆర్. ఎస్ ప్రభుత్వంలో సాగునీరు, మంచినీటి కొరత తీర్చి శాశ్వత పరిష్కారం అందించామని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించామని, గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ ప్రజల మనిషిగా, గ్రామానికి భవిష్యత్తు ప్రణాళికలు వేయగలిగి అభివృద్ధిపై స్పష్టమైన ఆలోచన కలిగిన వ్యక్తిగా, అందరిని కలుపుకొని



పోయామని గుర్తు చేశారు. మహిళలు, బలహీన వర్గాల భాగస్వామ్యం ఉండేలా పాటుపడుతూ, గ్రామస్తులతో కలిసికట్టుగా పనిచేసేలా ప్రోత్సహిస్తూ, సంక్షేమం, అభివృద్ధి, స్థానిక సమస్యలపై అవగాహన వ్యక్తిగా పేరుపొందిన సర్పంచ్ అభ్యర్థి బొక్కల పల్లి తిరుపతి రెడ్డిని సర్పంచ్ గా ఆశీర్వదించి

బ్యాలెట్ నమూనా పేపర్ లో క్రమసంఖ్య 5 వ నెంబర్ (లేడీస్ పర్సు) హ్యాండ్ బ్యాగ్ గుర్తుకు ఓటు వేసి, గెలిపించాలని కోరారు. ఒకటవ వార్డు మెంబర్ అభ్యర్థి శాంతమ్మ, గౌను గుర్తు, రెండవ వార్డ్ మెంబర్ అభ్యర్థి సోనీ గౌను గుర్తు, మూడవ వార్డు మెంబర్ అభ్యర్థి కొత్త ఉప్పరి చంద్రశేఖర్ గౌను గుర్తు, నాలుగో వార్డ్ మెంబర్ అభ్యర్థి ఆవుల సుజాత గ్యాస్ పొయ్యి గుర్తు, ఐదవ వార్డ్ మెంబర్ అభ్యర్థి జహంగీర్ గౌను గుర్తు, ఆరవ వార్డు మెంబర్ అభ్యర్థి టంకరి శ్రీనివాసులు గ్యాస్ పొయ్యి గుర్తు, ఏడవ వార్డు మెంబర్ అభ్యర్థి డేవిడ్ స్టూలు గుర్తు, ఎనిమిదవ వార్డ్ మెంబర్ అభ్యర్థి శేఖర్ సిలిండర్ గుర్తు, తొమ్మిదవ వార్డ్ మెంబర్ అభ్యర్థి భాగ్యలక్ష్మి గౌను గుర్తు, పదవ వార్డ్ మెంబర్ అభ్యర్థి కావలి నాగమ్మ గౌను గుర్తు, 11వ వార్డు మెంబర్ అభ్యర్థి వాకిటి నరేందర్ స్టూలు గుర్తు, 12వ వార్డు మెంబర్ అభ్యర్థి వాకిటి యాదమ్మ గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రంగన్న గౌడ్, మండల మాజీ కోఆప్షన్ ఖాజా గోరి, సీనియర్ నాయకులు దేవేందర్ రెడ్డి, ఆశన్న, దానియేలు, లక్ష్మయ్య, వార్డు మెంబర్ అభ్యర్థి, అడ్డాకుల మండల బారాస మహిళా అధ్యక్షురాలు ఆవుల సుజాత, గ్రామ అధ్యక్షులు బొడ్డు రమేష్, యువ నాయకులు ఏలుసరి బాలరాజు, మహేష్ యాదవ్ బాబు, వెంకటేష్ యాదవ్, కృష్ణయ్య యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి కనకాలు దక్కించుకున్న మోడల వెంకటేష్

అడ్డాకుల డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి ) అయ్యప్ప స్వామికి కనకాభిషేకం చేసిన కనకాలను ఆదివారం వేలం వేయగా మండల కేంద్రానికి చెందిన మోడల వెంకటేష్ స్వామి 51వెయ్యి రూపాయలకు దక్కించుకున్నారు. అడ్డాకుల మండల కేంద్రంలోని శిరిడి శివాంజనేయ స్వామి దేవాలయంలో



శనివారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహా పడిపూజ కార్యక్రమంలో భాగంగా అడ్డాకుల అయ్యప్ప దీక్ష సేవ సమితి ఆధ్వర్యంలో మహా పడిపూజలో అయ్యప్ప స్వామికి భక్తుల నుండి సేకరించిన డబ్బులతో కనకాభిషేకం చేశారు. అట్టి డబ్బులు ఆదివారం సన్నిధానంలో వేలం చేయగా వెంకటేశ్ స్వామి దక్కించుకోవడంతో ఆయురారోగ్యాలతో జీవించాలని అయ్యప్ప స్వాములు ఆశీర్వదించారు.

# బిఆర్ఎస్‌లో చేరిన మాజీ జెడ్పీటీసీ..



హనుమకొండ డిసెంబర్ 14,(ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ లో కొనసాగుతున్న నడికుడ మండల మాజీ జెడ్పీటీసీ కోడెపాక సుమలత కరుణాకర్ మరియు మాజీ ఎంపీటీసీ కోడెపాక సమ్మయ్య ఆ పార్టీకి రాజీనామా చేస్తూ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత ద్వారా ఆత్మసాక్షాత్కారం

**భగవద్గీత ప్రాముఖ్యతను ప్రచారం చేస్తున్న ప్రబోధా సేవ సమితి హుజురాబాద్ కమిటీ సభ్యులు**





జమ్మికుంట డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి) : కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం విలాసాగర్, గంగ్రపల్లి గ్రామాలలో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామివారి దివ్య ఆశీస్సులతో ఆదివారం ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాలను ఇంటింటికి ప్రచార వాహనం ద్వారా ప్రచార సభ్యులతో వెళ్లి త్రైత సిద్ధాంతం గొప్పతనం తెలియజేశారు. కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి మాట్లాడుతూ,త్రైత సిద్ధాంతం వంటి ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా దేవాలయాల నిజమైన అర్థం మనకు తెలియజేస్తుందని శరీరం ఆలయమైతే అందులోని ఆత్మను దైవంగా భావించి నడుచుకోవడమే నిజమైన జ్ఞానం అని భగవద్గీతను చదవడం ద్వారా ఆత్మసాక్షాత్కారం కలుగుతుందని ప్రతి ఒక్కరూ కర్మయోగం విశిష్టతను తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ అధ్యక్షుడు రావుల తిరుపతి చారి, సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి, రమేష్ చారి, గోపికృష్ణ, కుమారస్వామి, వంశీకృష్ణ, సంతోష్, రమేష్, రాహుల్ చారి, శ్రావణ్ చారి, అభిరామ్ చారి, సిద్ధార్థ్ చారి, జ్యోతి, చంద్రమ్మ, శకుంతల, సరిత, సుమలత, ప్రియాంక, అద్వితీయ, ఆశ్రిత, తదితరులు పాల్గొన్నారు.

# శక్తి మిల్క్ పార్లర్ ప్రారంభించిన నాగుర్ల





పరకాల, డిసెంబర్ 14,(ప్రజా జ్యోతి) : పరకాల పట్టణ కేంద్రంలో బస్టాండ్ ఎదురుగా శక్తి పార్లర్ ను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రస్థాయి నాయకులు, రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. శక్తి డైరీ ఏజెంట్ తీసుకొని పార్లర్ ప్రారంభిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా డైరీ ఏరియా మేనేజర్ సురేష్ మాట్లాడుతూ పరకాల పట్టణ కేంద్రంలో శక్తి మిల్క్ పార్లర్‌ను ప్రారంభించడం జరిగిందని, పరకాల చుట్టు పక్కల గ్రామాలకు నాణ్యమైన శక్తి పాలు మరియు పాల ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని అన్నారు. ఇలాంటి పార్లర్‌లతో డైరీ విస్తృత పరచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మెన్ గందె వెంకటేశ్వర్లు, వరికెల కిషన్ రావు, బాదర్ గాని రాకేష్, డైరీ సిబ్బంది అశోక్, సాగర్, ఓదెలు పాల్గొన్నారు.

# చల్లాను కలిసిన నూతన పాలకవర్గం





పరకాల, డిసెంబర్ 14,(ప్రజా జ్యోతి) : మొదటి విడత పంచాయతీ ఎన్నికల్లో నడికూడ మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామ సర్పంచిగా భారీ మెజారిటీతో గెలిచిన పెండ్యాల మహేందర్ రెడ్డి, వార్డు సభ్యులు మరియు గ్రామ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని హన్మకొండలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందచేసి తమ గెలుపుకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మీ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని నూతన పాలకవర్గం తెలియచేశారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెండ్యాల మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ మందోటి రాజు,వార్డు సభ్యులు ఇందుజ, చికిల సునీత,గాజుల వెంకటేష్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జఫర్ గడ్ 9వ 10వ వార్డు మెంబర్‌లుగా సొంత అన్న దమ్ముల విజయ కేతనం



జఫర్ గడ్, డిసెంబర్ 14 ప్రజాజ్యోతి : జఫర్ గడ్ మేజర్ గ్రామ పంచాయతీ తొమ్మిది వార్డు, పదవ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన ఒకే ఇంట్లో నుండి ఇద్దరు సొంత అన్నదమ్ములు విజయకేతనం ఎగురవేసి గ్రామ ప్రజలను ఆసక్తిని ఆశ్చర్యం ను కలిగించారు, 9వ వార్డు అభ్యర్థి గా పోటి చేసిన కుక్కల ఓంప్రకాష్ కు 115 ఓట్లు మరియు 1ఓటు పోస్టల్ బ్యాలెట్ కలుపుకొని మొత్తం 116 ఓట్లు రాగా తన సమీప అభ్యర్థి తాటికాయల వెంకటయ్య 70 ఇల్లందుల అంజలి కి 54 ఓట్లు రాగా,కుక్కల ఎల్లయ్య కు 10,తాటికాయల హరికృష్ణ 1,చెల్లని ఓట్లు 5 రాగా మరియు నోటా కు రెండు వచ్చాయి. మొత్తం వార్డు ఓట్లు 257 పోలైనవి. 46ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. అదే విధంగా 10 వార్డులో మొత్తం పోలైన ఓట్లు 273 కాగా బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కుక్కల రాజ్ కుమార్ కు 174 రాగా తన సమీప కాంగ్రెస్ పార్టీ బల పరిచిన అభ్యర్థి మొగిలి పాక ఉదయ్ కిరణ్ కు 82 రాగా బి ఆర్ ఎస్ అభ్యర్థి రాజ్ కుమార్ 92 ఓట్ల మెజారిటీ తో విజయం కేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఇద్దరు అన్న దమ్ములు ఓం ప్రకాష్, రాజకుమార్‌లు మాట్లాడుతూ మా సోదరులను ఆదరించి మాకు రాజకీయ ఓనామాలకు శ్రీకారం చేసి తొమ్మిది, పదవ వార్డు మెంబర్‌లుగా ఎన్నుకొని మమ్మల్ని మెజారిటీతో గెలిపించిన, అదే విధంగా మా గెలుపుకు కృషి చేసిన రెండు వార్డుల ఓటర్ ప్రజలకు మా శ్రేయోభిలాషులకు శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. రాబోయే ఐదు సంవత్సరాలు మా వార్డులను పెద్దల సహాయ సహకారలతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మేము ఇద్దరం అన్న దమ్ములం తెలియ జేస్తున్నాము.

# కత్తెర గుర్తుకు ఓటువేసి గెలిపించండి

- గ్రామ అభివృద్ధి ధ్యేయంగా సేవకురాలిగా పనిచేస్తా
- బెస్తగూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి మడే భీమేశ్వరి



వెంకటాపురం, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి) : కత్తెర గుర్తుకు ఓటువేసి ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజల అడుగుజాడల్లో నడుస్తూ అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా మంత్రి సీతక్క,ఈ ప్రాంత వాసి మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ సహకారంతో పంచాయతీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బెస్తగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ గా పోటీ చేస్తున్న మడే భీమేశ్వరి అన్నారు.ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు,వార్డు సభ్యులతో కలిసి ప్రచారం చేస్తూ మాట్లాడారు.గ్రామంలో ఉంటూ ప్రజల కోరిక మేరకు గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని,ప్రజా సేవే మా ధ్యేయమని, ప్రజా ఆశీర్వాదమే మా బలం,బలగం అని తెలిపారు. బెస్తగూడెం పంచాయతీ పరిధిలోని గ్రామాలలో డ్రైనేజీ, రోడ్లు, వీధిలైట్ల ఏర్పాటుతో పాటు చదువుకున్న యువతీ, యువకులకు ఉద్యోగాల కల్పన కోసం కృషి చేస్తానని అన్నారు. అనంతరం సునీల్ బాబు మాట్లాడుతూ.. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో పంచాయితీలో ఒక్క ఇల్లుకూడా ఇవ్వలేదని, గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు రెండు లక్షల రుణమాఫీ,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు,500 కే గ్యాస్ బండ,ఎంతోకాలంగా రేషన్ కార్డులు లేని వాళ్లకు కార్డులు ఇచ్చి సన్న బియ్యం అందిస్తుందని,అలాగే గ్రామాల్లో సిసి రోడ్లు,మొదటి విడతగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని తెలిపారు.వెంకటాపురం మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకున్నట్లయితే ఎన్నో సంక్షేమ పథకాలను పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# షైన్ స్కాలర్షిప్ టెస్టుకు అనూహ్య స్పందన




హన్మకొండ జిల్లా ప్రతినిధి, డిసెంబర్14, (ప్రజా జ్యోతి) : హన్మకొండలోని షైన్ జూనియర్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన షైన్ స్కాలర్షిప్ టెస్ట్ కు అనూహ్య స్పందన లభించినట్లు కళాశాలల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తెలిపారు. ఈ పరీక్షకు 1500 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్కాలర్షిప్ టెస్ట్‌కు సహకరించిన తల్లిదండ్రులు, విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. షైన్ కళాశాలలు ప్రారంభం నుంచే ఐఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ రాష్ట్రంలోనే అగ్రగామి విద్యాసంస్థగా గుర్తింపు పొందాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాలల డైరెక్టర్లు మూగుల రమ, ఎ. కవిత, మూగుల రమేష్ యాదవ్, ప్రిన్సిపాల్స్ మారబోయిన రాజు గౌడ్, పి. శ్రీనివాస్, ప్రశాంత్, మార్కెటింగ్ ఇంచార్జులు రాజేందర్, బుచ్చిరెడ్డి, అలాగే అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# బ్యాట్ గుర్తుపై ఓటువేసి అఖండ మెజారిటీతో గెలిపించండి

- వెంకటాపురం మేజర్ పంచాయితీని అభివృద్ధి చేస్తా
- కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి తాటి సరస్వతి





వెంకటాపురం,డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి) : బ్యాట్ గుర్తుపై ఓటేసి ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపిస్తే ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు, స్థానిక పార్టీ నాయకుల సహకారంతో వెంకటాపురం మేజర్ గ్రామపంచాయితీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తాటి సరస్వతి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వందలాది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణ సముదాయాలు, ఇళ్లల్లోకి వెళ్లి ఈనెల 17న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..వెంకటాపురం మేజర్ పంచాయతీలో పారిశుద్ధ సమస్యను పరిష్కరిస్తానని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా గ్రామాభివృద్ధి కోసం నిజాయితీగా ప్రజా సేవకురాలుగా పనిచేస్తానని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజల సలహాలు, సూచనల మేరకు వార్డు సభ్యులతో కలిసి ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ చిడెం మోహన్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిడెం సాంబశివరావు, యువ నాయకులు బాలసాని వేణు,యూత్ అధ్యక్షులు చిట్టెం సాయికృష్ణ, మాజీ ఎంపిటిసి గార్లపాటి రవి, సొసైటీ సభ్యులు పల్నాటి ప్రకాష్ రావు, నాయకులు శ్రీరాముల రమేష్, పల్నాటి నాగేశ్వరరావు, కాల్వ సుందర్రావు, గోవిందు, నాగేశ్వరరావు, కిరణ్, మనోజ్, పార్టీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి బిఆర్ఎస్ కార్యకర్త



శాయంపేట డిసెంబర్ 14 ప్రజా జ్యోతి : మండలంలోని ప్రగతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై భారీ ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ తరుణంలో బిఆర్ ఎస్ పార్టీకి చెందిన పెద్దిరెడ్డి ఆదిరెడ్డి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# సన్నూరు గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపిస్తాం

**గ్రామ సర్పంచ్ చిన్న పాక రజిత రాంబాబు**



రాయపర్తి డిసెంబర్ 14 ప్రజాజ్యోతి : సన్నూరు గ్రామాన్ని ప్రగతి పదములో నడిపింప చేస్తానని నుతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ చిన్నపాక రజిత రాంబాబు అన్నారు. శనివారం మండలంలోని సన్నూరు గ్రామంలో విలేకరుల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచిగా తనను భారీ మెజారిటీతో గెలిపించినందుకు గ్రామ ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞత అభివందనాలు తెలుపుతున్నమని తెలిపారు. తన మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. గ్రామంలో ఎవరికీ ఎలాంటి సమస్యలున్న తలలో నాలుకల్లా ఉంటూ గ్రామాభివృద్ధి తన లక్ష్యంగా పనిచేస్తానని రజిత రాంబాబు తెలిపారు.

# సర్పంచ్ గా అవకాశం ఇస్తే ఊరు కోసం పనిచేస్తా

- చిన్న కాళేశ్వరం రైతులకు అన్యాయం జరగకుండ చూస్తా
- కోతులు లేని గ్రామంగా తీర్చిదిద్దుతా - హసీనాభాను అక్బర్ ఖాన్



భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ గ్రామ సర్పంచ్‌గా అవకాశం ఇస్తే ఊరు కోసం పనిచేసి మీ మన్ననలు పొందుతానని ప్రధానంగా చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రైతులు నష్టపోకుండా చూసే బాధ్యత నాదేనని హసీనభాను అక్బర్ ఖాన్ అన్నారు. అదే కాకుండా గ్రామంలో కోతుల బెడద లేకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తానని గ్రామంలో యువతకు ఉపాధి అవకాశాలు వచ్చేలా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి జాబ్ మేళా ఏర్పాటుకు కృషి చేస్తానని గ్రామంలో డ్రైనేజ్ సమస్యలు సీసీ రోడ్లు కమ్యూనిటీ హాల్ వీధిలైట్లు ఇండోర్ స్టేడియం గ్రామానికి కావలసిన ప్రతిదీ పరిష్కరించి న్యాయం చేస్తానని హసీనాబాద్ అక్బర్ ఖాన్ అన్నారు. గ్రామాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్ది గ్రామ అభివృద్ధికి పాటు పడతానని గ్రామ ప్రజలు లేడీ పర్సు గురుకు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు.

# రామ అభివృద్దే నా లక్ష్యం

- గంగిరేణి గూడెం గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి ఎండి మగ్దూన్ పాషా,



శాయంపేట, డిసెంబర్ 14 ప్రజా జ్యోతి : మండలంలోని గంగిరేణి గూడెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దడమే తన లక్ష్యమని గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి ఎండి మగ్దూన్ పాషా అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను తీరుస్తూ, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానన్నారు. గంగిరేణి గూడెం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు, ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దేందుకు ముందుకు వస్తున్నానని అన్నారు. గ్రామ ప్రజలు మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# బాధిత కుటుంబన్ని పరామర్శించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి డిసెంబర్ 14 ప్రజాజ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గన్నరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నందనబోయిన సోమలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబన్ని పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, తాజా సర్పంచ్ గడ్డం విజయ సమ్మయ్య గ్రామ పార్టీ అధ్యక్షులు ఊళ్లేంగల సుధాకర్,మాజీ సర్పంచ్‌లు కుక్కల భాస్కర్, పెద్దాపురం, పార్టీ ముఖ్య నాయకులు గజేందర్ రెడ్డి, గుడెల్లి పాపయ్య, వెంకట చారీ, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# బీద కుటుంబానికి సనాతన హిందూ సేవా సమితి చేయూత



వరంగల్ సిటీ, డిసెంబర్ 14(ప్రజాజ్యోతి) : సనాతన హిందూ సేవా సమితి వారి 138 వ సేవా కార్యక్రమంలో ఓ బీద కుటుంబానికి సహాయం అందజేశారు. నగరంలోని ఎస్ఆర్ఆర్ తోట ప్రాంతానికి చెందిన వల్లాల సునీత అనే మహిళ చిన్నవయసులోనే భర్తను కోల్పోయి ముగ్గురు పిల్లల చదువులు, పోషణ భారంగా మారి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంది. విషయం తెలుసుకున్న సనాతన హిందూ సేవా సమితి బాధ్యులు ఆదివారం సునీత కుటుంబానికి రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందజేశారు.. ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, సలహాదారు అంచూరి వేణుగోపాల్, కోశాధికారి మండల లక్ష్మణ్,, గ్రూప్ సభ్యులు పేర్న భరత్, బడుగు రాము, గంగిడి ధర్మారెడ్డి, బైరిశెట్టి కార్తీక్, చందా రమేష్, దిడ్డి మోహన్, ఆవునూరి రాజేష్, ఆకుతోట కిరణ్, చింతం రాజు తదితరులు పాల్గొన్నారు.

# సన్నూరు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ సన్మానించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి డిసెంబర్ 14 ప్రజాజ్యోతి : వరంగల్ జిల్లారాయపర్తి మండలం సన్నూర్ లో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన సర్పంచ్ అభ్యర్థి చిన్నపాక రజిత రాంబాబు, మరియు ఉపసర్పంచ్ చీకటి కర్ణాకర్ల ను ఆదివారం శాలువతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్ మండల పార్టీ నాయకులు చిలువేరు సాయి గౌడ్,గ్రామ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు

## గుండాల మండలంలో సుడిగాలి పర్యటన

– కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకోసం గుండాల మండలమంతా విస్తృత పర్యటన



**గుండాల, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి):** ప్రజాపాలన బలోపేతం ద్వారానే గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పష్టం చేశారు. ఆదివారం గుండాల మండలంలో ఆయన సుడిగాలి పర్యటన నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన స్థానిక సంస్థల అభ్యర్థుల గెలుపుకోసం ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా బండ కొత్తపల్లి, వస్తా కొండూర్, పెద్ద పాడిశాల, వంగాల, తుర్కలషాపురం, అంబాల, పాచిల్ల, గుండాల, నూనె గూడెం, గంగాపురం గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గుండాల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఐలయ్య మాట్లాడుతూ, "ప్రజాపాలనలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవుతాయి. మహిళలకు అన్ని రంగాల్లో మొదటి ప్రాధాన్యత ఇస్తూ మా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది" అని తెలిపారు. గ్రామాల రూపురేఖలు మారాలంటే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ధ్యాప కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కోల్కొండ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

– బిజెపి, బిఆర్ఎస్ పార్టీల సర్పంచి అభ్యర్థి



**ఆలేరు డిసెంబర్ 14 ప్రజా జ్యోతి** అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ అభ్యర్థి పల్ల జితేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం దిల్వాపూర్ గ్రామంలో బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పల్ల జితేందర్ రెడ్డి గ్రామంలో గడపగడప తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తనకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామంలో ఉన్న సమస్యలపై పూర్తిగా అవగాహన ఉందని, తనను సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రామంలో యువతకు కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను తీసుకువచ్చి ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారు, మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తామన్నారు. గ్రామ చెరువు సుందరకరణకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పల్ల వెంకట్ రెడ్డి, ఆలేరు పిఏసిఎస్ మాజీ చైర్మన్ పల్ల జోగి రెడ్డి, మాజీ సర్పంచులు సీసా బాలరాజు, మచ్చ సత్యనారాయణ, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రమేష్, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు క్రాంతి, నాయకులు శేఖర్, సత్యనారాయణ, రఘుపతి రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ అభివృద్ధికి ఉంగరం

## గుర్తుకు ఓటు వేయండి: లింగాల అనిల్ కుమార్ గౌడ్

– ఇంటింటా ప్రచారంలో వేలాదిగా తరలివస్తున్న జనం
– ప్రజల సమస్యలకు ప్రత్యక్ష పరిష్కారం చూపిస్తా




**గుండాల డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి)** గుండాల మండలంలోని వస్తా కొండూరు గ్రామంలో నిజమైన మార్పును తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి లింగాల అనిల్ కుమార్ గౌడ్ తెలిపారు. శనివారం వస్తా కొండూరు గ్రామంలో వార్డు సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి గడపగడపకు తిరుగుతూ, ప్రజలను ఉంగరం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. గ్రామస్తులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లింగాల అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సమగ్రాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, ప్రభుత్వ నిధులు, అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే ఉంగరం గుర్తుకు ఓటు వేస్తే పారదర్శకంగా పనులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి నిర్ణయంలోనూ గ్రామ ప్రజల భాగస్వామ్యాన్ని తీసుకుంటానని స్పష్టంగా తెలిపారు. గ్రామస్తులు తమ ఓటు హక్కును వినియోగించుకుని, తనకు కేటాయించిన ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగాల బిక్షం గౌడ్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అమ్మవారి గుడిలో

## ప్రత్యేక పూజలు చేసిన కిషన్ రావు




**చింతపల్లి డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి)** స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లో రాజకీయం రసవత్తరంగా మారింది. ఎవరి వేలో వాళ్ళ ఓటర్లను సమకూర్చుకుంటున్నారు. చింతపల్లి మండలంలోని మూడో విడత ఎన్నికలు దగ్గర పడుతుండటంతో అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు. ఇక తీర్మలాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచి అభ్యర్థి ఉజ్జిని కిషన్ రావు నిత్యం గ్రామంలోని ప్రచారం చేస్తూ ఉంగరం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఆదివారం గ్రామంలోని ఎల్లమ్మదేవి దేవాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న పార్టీలకు అతీతంగా పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో భాగంగా గ్రామస్తుల నుండి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. 17న జరగబోయే మూడో విడత స్థానిక ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని గ్రామస్తులను కోరారు.

## అయ్యా.. అమ్మ.. మీ ఓటు నాకే"

– ప్రచారంలో దూసుకుపోతున్న కత్తెర గుర్తు అభ్యర్థి రావుల హరిత దేవి

**గుండాల, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి):** గుండాల మండలంలోని వస్తా కొండూరు గ్రామంలో కత్తెర గుర్తు సర్పంచ్ అభ్యర్థి రావుల హరిత దేవి ఇంటింటి ప్రచారంతో దూసుకుపోతున్నారు. "అయ్యా.. అమ్మ.. మీ ఓటు నాకే" అంటూ ఓటర్లను ఆకట్టుకుంటూ ఆదివారం గ్రామంలోని వివిధ వార్డులలో తన మద్దతుదారులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తనను సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు. పేదింటి ఆడపడుచుల పెళ్లికి పట్టుచీరతో పాటు రూ.2,016 నగదు సహాయం అందిస్తానని తెలిపారు. అలాగే గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాన పండుగకు అయ్యే మొత్తం ఖర్చును తానే భరిస్తానని, ముత్యాలమ్మ గుడి నిర్మాణం చేపడతానని వెల్లడించారు. నల్లకుంట కట్ట నుండి జానకిపురం వాగు వరకు మట్టిబాట నిర్మాణం చేయిస్తానని, ముస్లిం సోదరులకు మసీదు రిజిస్ట్రేషన్ చేయించి కబ్రిస్తాన్‌కు హద్దులు వేయిస్తానని చెప్పారు. అదేవిధంగా ఎస్సీ ముత్యాలమ్మ గుడి ప్రతిష్ఠాపనతో పాటు కొత్త గుడి నిర్మాణం చేపడతానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో వందలాది మంది మద్దతుదారులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తనకు అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రావుల హరిత దేవి ప్రజలను కోరారు.



## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

– జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
– ఎన్నికల అబ్జర్వర్ కొర్ర లక్ష్మితో కలిసి పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్
– దామరచర్ల పోలింగ్ కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యం వహించినదుకుగాను పిఓ సంధ్యకు షోకాజ్ జారీ చేయాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్





**మిర్యాలగూడ, డిసెంబర్ 14,( ప్రజాజ్యోతి ):** రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ లో భాగంగా ఆదివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు, ఐఏఎస్ అధికారిణి కొర్ర లక్ష్మితో కలిసి మిర్యాలగూడ డివిజన్లోని దామరచర్ల మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లతో ముఖాముఖి మాట్లాడడమే కాకుండా, ఓటు వేసేందుకు గుర్తింపుగా తీసుకువచ్చిన గుర్తింపు కార్డుల గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉన్నత పాఠశాల ఆవరణలోని ఒక పోలింగ్ బూతు లో పోలింగ్ పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ పరిమితికి మించి ఓటర్లు పోలింగ్ కేంద్రంలో ఉండడం పట్ల ప్రిసైడింగ్ అధికారిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ కేంద్రం నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు గాను ప్రిసైడింగ్ అధికారి స్కూల్ అసిస్టెంట్ సంధ్య కు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని ప్రతిరోజూ టేలికాన్ఫరెన్సు తో పాటు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి తెలియజేసినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహారించడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ అనంతరం కౌంటింగ్ ను జాగ్రత్తగా నిర్వహించాలని ఆర్ ఓలు అత్యవసరమై బయటికి వెళ్ళవలసి వస్తే తప్పనిసరిగా ఒక గజిటెడ్ ఆఫీసర్ కు స్టాచ్యూటరీ మెటీరియల్ అప్పగించి వెళ్ళాలని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల నుండి పోలైన బాలెట్స్ తో పాటు, ఎన్నికల సామాగ్రి వచ్చిన తర్వాతదగ్గరలోని ఎస్టిఓలో భద్రపరిచే బాధ్యత ఎంపీడీవోదని అన్నారు. అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ దామరచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14 వార్డులకు పోలింగ్ జరుగుతున్నదని, ప్రశాంతంగా పోలింగ్ కొనసాగుతున్నదన్నారు. దామరచర్ల మండలం పెద్ద మండలం అయినందున కౌంటింగ్ లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. పోలింగ్ పూర్తి అయిన తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందని, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల ప్రకారం కౌంటింగ్ చేపట్టాలన్నారు. ఫలితాల ప్రకటనలో ఎలాంటి జాప్యం చేయవద్దని ఈ సందర్భంగా ఆమె స్టేజ్ టు రిటర్నింగ్ అధికారిని ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహించాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు కృషి చేయాలన్నారు. అంతకుముందు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో పోలింగ్ ప్రశాంతంగాకొనసాగుతున్నట్లు ఎన్నికల పరిశీలకురాలు, జిల్లా కలెక్టర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, డిపిఓ వెంకయ్య ,దామరచర్ల ప్రత్యేక అధికారి, డిసిఓ పత్యా నాయక్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ ,తదితరులు ఉన్నారు.

### అఖండ2 సినిమాకు

## అడ్డగోలు రేట్లు పెంచిన థియేటర్ యాజమాన్యం

– టికెట్లకు బదులు తెల్లచీటీ మీద రాసిచ్చిన మనోజ్ టాకీస్ టికెట్ కౌంటర్
– టికెట్ల రేట్లు అదనంగా పెంచడంతో మధ్యతరగతి, సామాన్య మానవులకు ఇబ్బందులు
– మేనేజర్‌ను వివరణ కోరగా మేము ఇలాగే చేస్తాముఅంటున్నాడు
– ఎంతోమంది న్యూస్ పేపరోళ్లను చూసామని సమాధానం ఇస్తున్నాడు
– థియేటర్ క్యాంటీన్ లో స్నాక్స్ అధిక రేట్లతో సినిమా అభిమానుల జేబులకు చిల్లు
– పట్టించుకోని సంబంధిత అధికారులు



**దేవరకొండ,డిసెంబర్ 14(ప్రజా జ్యోతి)** సినిమా అనేది వినోదం కోసం మానసిక ఉల్లాసం కోసం ఉండాలి కానీ సగటు మనిషి జేబులకు చిల్లులు పడేలా ఉండకూడదని మధ్య తరగతి కుటుంబం మొత్తం సినిమాకి వెళ్లి చూడాలంటే అధికంగా పెంచిన టికెట్ల రేట్లు, క్యాంటీన్లో స్నాక్స్ రేట్స్ లతో ఆర్థికంగా భారం పడుతుందని సినిమా అభిమానులు అంటున్నారు దేవరకొండ పట్టణంలోని ఏషియన్ మూవీస్ వారి మనోజ్ టాకీస్ లో ఇటీవల విడుదలైన అఖండ 2 మూవీకి వచ్చిన ప్రేక్షకులకు టికెట్ రేట్లను అధికంగా పెంచి ప్రేక్షకుల కు ఆర్థిక భారం పెంచుతున్నాయని అన్నారు. అంతేకాకుండా కొన్ని సమయాల్లో టికెట్లకు బదులు టికెట్స్ ఇవ్వకుండా తెల్లచీటీ మీద టికెట్ల రేట్లు డబ్బులు సీట్ నెంబర్లు రాసిస్తున్నారని అన్నారు. ఇలా చేస్తే ఏషియన్ మూవీ సంస్థకు, డిస్ట్రిబ్యూటర్ కు కూడా ఆర్థికంగా నష్టం జరుగుతుందని అన్నారు. ఇక కొత్త సినిమా వచ్చిందంటే టికెట్ల రేట్లు అడ్డగోలుగా పెంచి ప్రేక్షకుల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నాయని, ఇంత కు ముందు 110 రూపాయలు ఉన్న టికెట్ను 225 రూపాయలకు ,80 రూపాయలు ఉన్న టికెట్ను 175 రూపాయలకు పెంచి సినిమా ప్రేక్షకుల డబ్బులను దోచుకుంటున్నారని వాపోతున్నారు.

**మనోజ్ థియేటర్ క్యాంటీన్లో అధిక ధరలతో స్నాక్స్.**

ఇక థియేటర్ క్యాంటీన్లో స్నాక్స్ రేట్లను అడ్డగోలుగా పెంచి అమ్మడంతో ఇబ్బందిగా ఉందని సినిమా ప్రేక్షకులు తమ అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారు. బయట ఇరవై రూపాయలకు దొరికే పాప్కార్న్ క్యాంటీన్లో 50 రూపాయలకు అమ్ముతున్నారని, సమోసాలు, కూల్ డ్రింక్స్, మరియు వాటర్ బాటిల్స్ అధిక ధరలకు అమ్ముతుండడంతో సినిమా ప్రేక్షకుల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నాయనే చెప్పాలి.. ఈ విషయంపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి థియేటర్లో జరిగే మోసాలను పరిశీలించి సినిమా అభిమానులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

**మా ఇష్టం వచ్చినట్లు. చేస్తామంటున్న మనోజ్ టాకీస్ మేనేజర్**

టికెట్ల అధిక రేట్ల విషయంపై , టికెట్లకు బదులు తెల్ల చీటీలపై రాసి ఇవ్వడం ఏంటి అని క్రైమ్ మిర్రర్ పత్రిక విలేకరి వివరణ అడగగా మనోజ్ టాకీస్ మేనేజర్ చాలా దురుసుగా సమాధానం ఇచ్చి మేము మా ఇష్టం వచ్చినట్లు చేస్తాము ఇప్పటివరకు చాలామంది న్యూస్ పేపర్ వాళ్ళను చూసాము మీ ఇష్టం వచ్చినట్లు రాసుకోండి అని సమాధానం ఇస్తున్నాడు. సినిమాకి ప్రేక్షకులు వస్తేనే థియేటర్ నడుస్తుందని విషయం మరిచి సినిమా అభిమానుల కోసం పనిచేయాల్సిన మేనేజర్ ఇలా మాట్లాడడం సబబు కాదని సినీ అభిమానులు అంటున్నారు.

## బస్సులో పంచాయతీ పెట్టించింది కాంగ్రెస్ ప్రభుత్వం

– మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి






**ఆలేరు డిసెంబర్ 14 ప్రజా జ్యోతి** గతంలో బస్సులో మహిళలు నిలబడితే వారిని గౌరవించి పురుషులు బస్సు సీట్లు మహిళల కోసం ఇచ్చి కూర్చమని చెప్పేవారు ఇప్పుడు మహిళలకు ఫ్రీ బస్సు పెట్టి బస్సులో మహిళలకు పురుషులకు పంచాయతీ పెట్టించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని చందపల్లి , వరుటూరు, గ్రామాలలో సర్పంచ్ల స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు హాజరై మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసింది మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. రైతుబంధు రెండుసార్లు ఎగనం పెట్టారని అన్నారు. రైతులకు కరెంటు కోతా వచ్చిందన్నారు. రాత్రి 11 గంటలకు త్రీ ఫేస్ కరెంటు రావాలి కానీ రాత్రి నాలుగు గంటలకు వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. గతంలో కేసీఆర్ ఉన్నప్పుడు కరెంటీ కోత లేదన్నారు. ఎరువులు ఇవ్వడానికి రైతులను నాన్న ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదనతో రైతులు చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత పార్టీ అన్నారు. చందపల్లి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కడిగళ్ల నర్సింలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. వరుటూరు బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సుదగాని వరలక్ష్మి మహిళలకు కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుదగాని ఫౌండేషన్ చైర్మన్ హరి శంకర్ గౌడ్, మండపేట అధ్యక్షుడు అదేవిధంగా బోట్ల యాదయ్య, మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి, అరవింద్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు దేవరకద్ర శ్రీనివాసచారి, సుధా గాని శ్రీనివాస్, కృష్ణ, రామకృష్ణారెడ్డి ,నాగరాజు నర్సిరెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

### పోలింగ్ కేంద్రాలను

## పరిశీలించిన జిల్లా కలెక్టర్




**మునగాల డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి)**%మునగాల మండల కేంద్రంలో తోపాటు కలుకోవా గ్రామంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, అక్కడ జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటింగ్ విధానం, భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై అధికారులను ఆరా తీశారు. పోలింగ్ ప్రక్రియ శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించబడేలా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న పేపర్ మిల్ సర్పంచ్



రెంజల్, డిసెంబర్ 14 ( ప్రజాజ్యోతి ) : రెంజల్ మండలంలోని పేపర్ మిల్ గ్రామ సర్పంచ్ జుబేర్ ఖాన్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పేపర్ మిల్ సర్పంచ్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా నిరంతరం గ్రామ అభివృద్ధికై పనిచేయాలని, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైనటువంటి వారికి అందేలాగా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్ సాటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ జావిదోద్దిన్,కిషన్ తాండ సర్పంచ్ విజయ్,అబ్జాల్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# డొంకల గ్రామ సర్పంచ్ రోహిత్ గౌడ్ ఘన విజయం



ఇందల్వాయి ప్రజా జ్యోతి న్యూస్ ( డిసెంబర్) 14 ఇందల్వాయి మండల కేంద్రంలోని డొంకల్ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో రోహిత్ గౌడ్ ఘన విజయం సాధించారు. గ్రామ ప్రజల మద్దతుతో ఆయన సర్పంచిగా ఎన్నిక కావడం స్థానికంగా హర్షిత రేఖలకు కారణమైంది ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ఆయన అనుచరులు గ్రామస్తులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రోహిత్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతి వ్యక్తికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తాగునీరు రోడ్డు డ్రైనేజీ పరిశుభ్రత వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలు మెరుగుదలతో పాటు యువతకు మహిళలకు ఉపయోగపడే పథకాలు అమలు చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో ఐక్యత పారదర్శక పాలన ముందుకు తీసుకెళ్తానని కృషి చేస్తానని ఆయన తెలిపారు రోహిత్ గౌడ్ విజయం డోన్కల్ గ్రామ రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు

## ఇందల్వాయి గ్రామ సర్పంచ్‌గా

# లోకని గంగమని గంగారం ఘనవిజయం



ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) డిసెంబర్. 14 ఇందల్వాయి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో లోకానికి గంగమని గంగారం గట్టి పోటీని ఎదుర్కొని ఘన విజయం సాధించారు. ఉత ఒడ వరితంగా సాగిన ఎన్నికల్లో గ్రామ ప్రజలు విశ్వాసాన్ని పొందిన గంగమని గంగారాం చివరకు విజేతగా నిలిచారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే గ్రామంలో సంబరాలు వాతావరణం నెలకొంది మద్దతు దారులు బాణ సంచారాలు కాలుస్తూ స్వీట్లు పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గెలుపొందిన లోకం గంగమని గంగారం మాట్లాడుతూ తనపై ఉంచి గెలిపించిన నా తోటి సహోదరి సహోదరులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని తాగునీరు రహదారులు పరిశుభ్రత విద్యుత్ డ్రైనేజ్ మౌలిక వసతులు అభివృద్ధి ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని తెలిపారు అలాగే మహిళా రైతులు యువత సంక్షేమానికి ఉపయోగపడే పథకాలను సమర్ధంగా అమలు చేస్తానని హామీ ఇచ్చారు. ఇందల్వాయి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకారంతో ముందుకు సాగుతానని పేర్కొన్నారు గంగమని గంగారం విజయం గ్రామ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికిందని గ్రామ పెద్దలు గ్రామ యువకులు అన్నారు.

# పల్లె ఓటేత్తింది..

- నాగిరెడ్డిపేట్ ఓ పోలింగ్ ప్రశాంతం 88.69 శాతం నమోదు
- ఓటు వేసేందుకు భారులు తీరిన జనం
- పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేసిన పోలీసులు







నాగిరెడ్డిపేట్, డిసెంబర్14(ప్రజాజ్యోతి): రెండవ విడత పంచాయితీ ఎన్నికల్లో భాగంగా నాగిరెడ్డిపేట్ లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.నాగిరెడ్డిపేట్ మండలంలో 22 గ్రామాలకు ఆదివారం జరిగిన ఎన్నికల్లో మొత్తం 88.69శాతం పోలింగ్ నమోదైనట్టు ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ పక్రియ ప్రారంభం కాగా ఆయా గ్రామాల్లో ఓటర్లు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలో తాండూర్ గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్,జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సరళి,క్యూ లైన్లు,బందోబస్తు తదితర అంశాలను పరిశీలించారు. మధ్యాహ్నం ఒంటి గంట లోపల పోలింగ్ కేంద్రాల్లోని క్యూలో నిలుచున్న వారందరికీ ఓటు వేసేందుకు అవకాశం కల్పించినట్లు అదనపు కలెక్టర్ విక్టర్ పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. ఏకగ్రీవం అయినా గ్రామాలను మినహాయిస్తే మండలంలో మొత్తం 21 వేల 994 మంది ఓటరకు గాను 19 వేల 506 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో9 వేల 209 మంది పురుషులు,10 వేల 297 మంది మహిళలు ఓటింగ్‌లో పాల్గొన్నారని ఎంపీడీఓ తెలిపారు.

## నూతన సర్పంచ్

# దుబ్బని శ్రీకాంత్‌కు శాలువాతో సన్మానం

రాజంపేట డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి) రాజంపేట మండల కేంద్రంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దుబ్బని శ్రీకాంత్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలు మాజీ 1వ వార్డు కోతి రేఖ, కోతి బాలరాజు, 3వ వార్డు కుంభాజీ విశాల, కుంభాజీ నరేష్ చారి తదితరులు నూతన సర్పంచ్ శ్రీకాంత్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేస్తామని వారు పేర్కొన్నారు.



## మాజీ ఎమ్మెల్యేను కలిసిన

# భూంపల్లి గ్రామ సచివాలయ పాలకవర్గం



సదాశివనగర్ డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం భూంపల్లి నూతన గ్రామ సర్పంచ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు మాజీ జడ్పీటీసీ పడిగేల రాజేశ్వరరావు అధ్వర్యంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సురేందర్ నూతన సర్పంచ్ గైని శ్రీనివాస్, ఉప సర్పంచ్ రాజయ్య, వార్డు సభ్యురాలు రజితసుమన్, వార్డు సభ్యులు రాజమణి రమేష్, గడీల లతదత్తురావు, మొగ్గం సాయిలుకు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ యంపీపీ అనసూయ రమేష్, గ్రామ అధ్యక్షుడు దత్తురావు, నాయకులు పడిగెల విఠల్‌రావ్, కిషన్‌రావ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యర్థులపై ఘనవిజయం

రామారెడ్డి డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిప్పరి లింబాద్రి రామరెడ్డి గ్రామపంచాయతీ పరిధిలోని 3వ



వార్డులో 6 గురు బరిలో నిలవగా సమీప అభ్యర్థుల పై ఘన విజయం సాధించారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి గడపగడపకు తిరిగి అన్ని తానై ప్రచారంలో ఒక్కడిగా వెళ్తూ ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రజాదారణ పొందిన వ్యక్తి,లింబాద్రి మాట్లాడుతూ వార్డు సమస్యలు మోర్లు, నిర్మించడం గాని వీధిలైట్లు సిసి రోడ్లు వృద్ధాప్య, వితంతు పింఛన్లు ప్రజలకు హామీ ఇచ్చి ప్రజల సమస్యల ను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సమస్యలను తీరుస్తానని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది.

## తిరుమన్‌పల్లి

# గ్రామ సర్పంచ్‌గా చింతల కిషన్

ఇందల్వాయి ( ప్రజాజ్యోతి న్యూస్ ) డిసెంబర్.14 తిరుమన్ పల్లి గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో చింతల కిషన్ విజయం సాధించారు. గ్రామ ప్రజల



విశ్వాసం మద్దతు ఆయన సర్పంచిగా ఎన్నిక కావడం గ్రామంలో హర్ష అతి రేఖలకు కారణమైంది ఎన్నికల ఫలితాలు వెలువడగానే మద్దతుదారులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా చింతల కిషన్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతి గ్రామస్తుడికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు గ్రామ అభివృద్ధి తన ప్రాధన లక్ష్యం అని కోరుకుంటూ తాగునీరు రహదారి పరిశుభ్రత డ్రైనేజీ వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలకు అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. అలాగే రైతుల మహిళలు యువత సంక్షేమ సంబంధించిన ప్రభుత్వ పథకాలను సమర్ధంగా అమలు చేసి పారదర్శక పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ఐక్యతతో తిరుమనపల్లి అభివృద్ధికి పదంలో ముందుకు తీసుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని కోరారు. చింతల కిషన్ విజయం తిరుమనపల్లి గ్రామ రాజకీయాల్లో కొత్త ఉత్సవాన్ని నింపిందని గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

## జోయాలుక్కాస్‌లో

# 'సీజన్ ఆఫ్ గిఫ్టింగ్' ఆఫర్ ప్రారంభం



బోధన్ డిసెంబర్ 14(ప్రజాజ్యోతి) నిజామాబాద్ నగరంలోని జోయాలుక్కాస్ షోరూంలో నిర్వహించిన 'సీజన్ ఆఫ్ గిఫ్టింగ్' ప్రత్యేక ఆఫర్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జోయాలుక్కాస్ నిజామాబాద్ బ్రాంచ్ మేనేజర్ షిజు సీజే ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వరలక్ష్మి మరియు రామకృష్ణ తమ చేతుల మీదుగా 'సీజన్ ఆఫ్ గిఫ్టింగ్' ఆఫర్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ ఆఫర్ ద్వారా వినియోగదారులకు బంగారం, వజ్రాభరణాలపై ఆకర్షణీయమైన రాయితీలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు బ్రాంచ్ మేనేజర్ తెలిపారు. పండుగల సీజన్‌ను పురస్కరించుకుని కస్టమర్లకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఈ ఆఫర్‌ను ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోయాలుక్కాస్ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

# వలస వెళ్తున్న యువత

- ఉపాధి కల్పనలో ప్రభుత్వం విఫలం?
- పరిశ్రమలలో స్థానికుల కంటే స్థానికేతరులకే ప్రాధాన్యం
- కుటీర పరిశ్రమలకు ఆర్థిక సాయం అందించని ప్రభుత్వం?
- ఉపాధి లేక వలస బాట పడుతున్న యువత
- అవసరానికి డబ్బులు లేక వ్యసనాలకు బానిసలు అవుతున్న యువకులు
- మద్యం మత్తులో చోరీలకు పాల్పడుతున్నారు.



భిక్కనూరు, డిసెంబర్ 14(ప్రజాజ్యోతి) భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామానికి చెందిన ఎంబీసీ రిజర్వేషన్ పోరాట సమితి కన్వీనర్ గోత్రాల శివ శంకర్ మాట్లాడుతూ.... యువత చెడు వ్యసనాల పట్ల ఆకర్షితులై, చోరీలు, దొమ్మీలు చేయడానికి ప్రధాన కారణం ప్రభుత్వం ఉపాధి కల్పించడంలో విఫలం కావడమే అని విమర్శించాడు. ప్రస్తుత జనాభాకు తగినంత ఉపాధి లేకపోవడం వల్ల, ఒకవేళ ఉన్నా కూడా స్థానిక పరిశ్రమలలో స్థానికుల కంటే, స్థానికేతరులకి అధిక ప్రాధాన్యతను ఇవ్వడం మరొక కారణం. జంగంపల్లి పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి పరిశ్రమలలో గ్రామీణులకి 75% ఉపాధి కల్పించకపోవడం వల్ల యువత మళ్లీ గల్ఫ్ దేశాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని, అదేవిధంగా గ్రామీణ మహిళలు సైతం ఎన్నో ఏళ్లుగా బీడీలు చుట్టి జీవనం సాగించారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా బీడీ పరిశ్రమలలో పని రోజులు తగ్గడం వల్ల మహిళలకు ఉపాధి కరువై, సుమారు 100 కిలోమీటర్లు ప్రయాణించి మరీ తూప్రాన్, మేడ్చల్, దుండిగల్ లాంటి పరిశ్రమల లో పనిచేయడానికి వెళ్తున్నారు. కాబట్టి యువతకు మరియు మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించాలని, నవ సమాజా నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేయాలని గోత్రాల శివశంకర్ డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమంలో స్వామి శ్రీను ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో

# నూతన సర్పంచ్‌లకు ఘన సన్మానం



సదాశివనగర్ డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కుంటారా%శీ%రెడ్డి, నాయకుల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్‌లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన టేక్రియాల లావణ్య రమేష్ (లింగంపల్లి), క్యామ నరేందర్ (కల్వరాల్), లోకోటి సుబ్బారావు (పద్మాజివాడి), కుంట ప్రియాంక (మర్కల్) సర్పంచ్‌లను అభినందిస్తూ పూలగుచ్ఛం అందజేసి శాలువాగప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా గ్రామస్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. బీజేపీ పార్టీ ఎల్లప్పుడూ గ్రామీణ అభివృద్ధికి అండగా ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ అంబీర్ లింగారావు, కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్రావు, మండల ప్రధాన కార్యదర్శులు అమృత భూ%శీ%రావు, రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు ప్రవీణ్, మాజీ ఎంపిటిసి మహిపాల్ యాదవ్, ఎస్టీ మోర్చా మండల నాయకులు చందర్ నాయక్, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర నిర్వాహకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన నూతన సర్పంచ్

- నూతన సర్పంచ్ దూకి లచ్చయ్య









రామారెడ్డి డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని ఈ సన్న పల్లి గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన దోకి లచ్చయ్య ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేయడం జరిగింది. వారితోపాటు వార్డు సభ్యులు కూడా ఎమ్మెల్యేకు సన్మానం చేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ అధిక మెజార్టీతో గెలుపొందినందుకు శుభాకాంక్షలు తెలుపుతూ ఇసనపల్లి గ్రామానికి ఎల్లవేళలా నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పిప్పరి లింగం, ధరణి బాలమల్లు, బొంపల్లి రాజేష్, కన్నాపురం బాలమల్లు, చిట్కూరు బాగయ్య, నగరం నరసింహులు, జిర్ర శేఖర్, ధరణి లింబాద్రి, బీరయ్య, రాజయ్య, నరేందర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన రెండవ విడత పోలింగ్ ప్రక్రియ

- రెండు గంటలకు ప్రారంభమైన కౌంటింగ్
- వృద్ధ ఓటరును పలకరించిన జిల్లా కలెక్టర్





కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 14. (ప్రజాజ్యోతి) రెండవ వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఆదివారం నిర్వహించిన ఎన్నికలలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్న వృద్ధ ఓటర్లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడారు. ఈ సందర్భంగా వృద్ధురాలితో మాట్లాడిన కలెక్టర్ ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వయస్సు, ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన ఓటరు తప్పనిసరిగా ఓటు వేయాలని, ముఖ్యంగా యువతతో పాటు వృద్ధులు కూడా చురుకుగా ఎన్నికలలో పాల్గొనడం ఎంతో అభినందనీయమని అన్నారు. అనంతరం మధ్యాహ్నం 2.00 గంటలకు ప్రారంభమైన కౌంటింగ్ కేంద్రాలు ఎల్లారెడ్డి నియోజక వర్గం లోని లక్ష్మాపూర్, లింగం పేట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను సందర్శించి కౌంటింగ్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. ఇందులో సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆర్డిఓ పార్థ నరసింహా రెడ్డి, పోలింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి సాదుల స్వప్న ఉషయ్యను గెలిపించండి

– పుట్ బాల్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి
– కిష్టాపూర్ ప్రచారంలో అధికార ప్రతినిధి మురళి యాదవ్




**కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 14:** పుట్బాల్ గుర్తుకు ఓటెసి అత్యధిక మెజారిటీతో సర్పంచ్ అభ్యర్థి సాదుల స్వప్న ఉషయ్యనూ గెలిపించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రగొల్ల మురళి యాదవ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని మూడో విడత ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆదివారం కిష్టాపూర్ లో ఇంటింటికి తిరుగుతూ స్థానిక శాసన సభ్యురాలు సునీతా లక్ష్మారెడ్డి చేసిందేముందని ఆరోపించారు. రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులేమిటని ప్రశ్నించారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కేంద్ర ప్రభుత్వం నిధులతో చేపట్టే అభివృద్ధి పనులను వివరిస్తూ బిజెపి పార్టీ తరఫున తొలిసారి అవకాశం ఇచ్చినందున బ్యాట్ గుర్తుకు ఓటేసి సాదుల స్వప్నను గెలిపించాలని అభ్యర్థించారు. ఇంటింటి ప్రచారంలో వార్డు సభ్యుల అభ్యర్థులు బిజెపి పార్టీ నాయకులు రాజేందర్, రమణ రావు, ఎంచర్ల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కత్తెర గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

– ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి తిరుణగరి గోదావరి



**కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 14 :** కత్తెర గుర్తుకు ఓటెసి అత్యధిక మెజారిటీతో ఆశీర్వదించాలని కిష్టాపూర్ సర్పంచ్ అభ్యర్థి తిరుణగరి గోదావరి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మూడో విడత ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కిష్టాపూర్ లో ఆదివారం ఇంటింటికి తిరుగుతూ ఆప్యాయంగా పలకరిస్తూ చేసే అభివృద్ధి పనులను తెలుపుతూ బిఆర్ ఎస్ పార్టీ తరఫున మరోసారి అవకాశం ఇచ్చినందున ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీతా లక్ష్మా రెడ్డి సహకారం తో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఇంటింటి ప్రచారంలో వార్డు సభ్యుల అభ్యర్థులు బిఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### స్వామి మల్లన్న ఖేడ్ ప్రాంత ప్రజల

## క్షేమం కోసం చల్లని దీవెన ఇవ్వు గుట్టపు మచ్చేందర్




**నారాయణఖేడ్ డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం నమ్లిమెట్ గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి జాతర కార్యక్రమంలో జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బీ ఆర్ ఎస్ నాయకులు గుట్టపు మచ్చేందర్ స్వామివారిని ఆదివారం దర్శించుకుని, అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....స్వామి మల్లన్న ఖేడ్ ప్రాంత ప్రజల క్షేమం కోసం చల్లని దీవెన ఇవ్వు అని మల్లన్న స్వామికి గుట్టపు మచ్చేందర్ వేడుకున్నారు. ఈ కార్యక్రమం లో కృష్ణాపూర్ తాజా మాజీ ఎంపిటిసి అంజయ్య సాగర్,నమ్లిమెట్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి,లక్ష్మారెడ్డి,నరసింహ రెడ్డి, నారాయణఖేడ్ మున్సిపల్ 8త్ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తుకారం, శివకుమార్, యాదుల్, సందీప్, లింగమేష్, యాదయ్య,గోపాల్ అంజయ్య, గోపాల్,రవీందర్, భూమయ్య, కుమార్, అశోక్, జైపాల్ రెడ్డి, మైపాల్, సంగప్ప, లక్ష్మయ్య, సాబేర్, తదితరులు పాల్గొన్నారు.

### రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికలను

## పరిశీలించిన సాధారణ ఎన్నికల అధికారి

– జిల్లా సాధారణ ఎన్నికల అధికారి భారతి లక్పతి నాయక్




**మనోహరాబాద్, డిసెంబర్ 14, ( ప్రజా జ్యోతి )** రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆదివారం సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ మనోరాబాద్ మండలం కాళ్లకల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు భారతీ లక్పతి నాయక్ పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని, పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు రాకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం నేను సిద్ధం

- బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపియండి
- నిరంతరం అభివృద్ధి వైపే న చూపు
- గ్రామం సస్యశ్యామలం చేయడమే నా లక్ష్యం
- అందరూ సహకరించి
బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి
- సర్పంచ్ అభ్యర్థి వడ్ల అంజలి, బ్రహ్మయ్య




**నారాయణఖేడ్ డిసెంబర్ 14( ప్రజా జ్యోతి).** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల పరిధిలోని పంచగామ గ్రామంలో మూడవ విడత స్థానిక ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి వడ్ల అంజలి ఇంటింటి ప్రచారం నిర్వణలో భాగంగా గ్రామ అభివృద్ధి కోసం నేను సిద్ధంగా ఉన్నానని మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకు వేసి నన్ను గెలిపిస్తే నిరంతరం గ్రామ సేవలో ఉ ంటానన్నారు. నా లక్ష్యం గ్రామని సస్యశ్యామలం చేయడం నా లక్ష్యమన్నారు. గ్రామ ప్రజలు నిరంతరం అభివృద్ధి వైపు ఉంటూ అభివృద్ధి చేయాలనే నా లక్ష్యాన్ని మీరు తోడై నన్ను గెలిపించాలని కోరారు. ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పని కృషితో నాన్యత తో కూడిన పని చేస్తానన్నారు. గ్రామంలో ఏ కాలంలో ఏ సమస్య వచ్చినా నేను ఉ ంటానన్నారు.

## అంగరంగ వైభవంగా కొమురవెల్లి మల్లన్న లగ్గం

– మారుమోగిన శైవ క్షేత్రం – వేలాదిగా తరలివచ్చిన భక్తజనం – ప్రభుత్వ తరఫున పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి కొండ సురేఖ






**కొమురవెల్లి, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి):-** ప్రసిద్ధ శైవ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల జయజయధ్వానాలతో మల్లన్న క్షేత్రం మార్మోగింది. మల్లన్న స్వామి మమ్మేలు స్వామి. అంటూ భక్తులు చేసిన నినాదాలతో తోటబావి ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఆదివారం ఉదయం తోటబావి కళ్యాణ వేదిక వద్ద మల్లికార్జున స్వామి మేడలాదేవి, గొల్లకేతమ్మ అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. కళ్యాణాన్ని వీక్షించేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. స్వామివారి తరఫున పడిగన్నగారి మల్లయ్య దంపతులు, అమ్మవార్ల తరఫున మహదేవుని వినయ్ దంపతులు కళ్యాణ వంతు నిర్వహించారు. మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా ప్రభుత్వం తరఫున రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఆలయ బ్రహ్మోత్సవ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, కమిటీ సభ్యులు, ఈవో టెంకసాల వెంకటేష్, అర్చకులు మంత్రి కొండా సురేఖకు ఘన స్వాగతం పలికారు. గ్రామ సంప్రదాయాలకు అనుగుణంగా గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి లక్ష్మప్ప, ఒగ్గు పూజారులు పట్టు వస్త్రాలు పూస్తే మట్టెలు సమర్పించారు.

**కళ్యాణ మహోత్సవము:**

స్వస్తిశ్రీ విశ్వవాసు నామ సంవత్సరము, మార్గశిర దశమి ఆదివారం రోజున ఉదయం 10 గంటల 45 నిమిషాలకు మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమాన్ని శ్రీమత్ జగద్గురు సిద్ధర్మ సింహాసనాధీశ్వర ఉజ్జయిని పీఠము శ్రీ 1008 సిద్ధిలింగ రాజదేశికేంద్ర శివాచార్య మహాస్వామి వారి ఆధ్వర్యంలో వీరశైవ ఆగమ పీఠాధిపతుల ఆధ్వర్యంలో వీరశైవ ఆగమ పండితులచే జరిపించబడినది . స్వామివారి కళ్యాణం అనంతరం భక్తులు అధిక సంఖ్యలో మల్లికార్జున స్వామి దర్శించుకునే గంటల తరబడి క్యూలైన్లో వేచి ఉండి మల్లికార్జున స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకొని తమ తమ మొక్కులు చెల్లించుకొని కోరిన కోర్కెలు నెరవేరాలని స్వామివారిని వేడుకున్నారు ఉదయం 5 గంటలకు స్వామివారి దృష్టి కుంభం, బలిహరణము నిర్వహించగా, కళ్యాణ అనంతరం ఏకాదశ రుద్రాభిషేకం . సాయంత్రం 7 గంటలకు విజయ చాలాగుట్ట చుట్టూ స్వామివారి రథోత్సవము, బండ్లు తిరుగుట కార్యక్రమం ఘనంగా సాగింది. ఈ మహోత్సవానికి బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్, కొమ్మూరి ప్రతాపరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

## ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత

– దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి
– తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో ఓటు వేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**తొగుట డిసెంబర్ 14,(ప్రజాజ్యోతి):** ఓటు హక్కు అనేది రాజ్యాంగం కల్పించిన ఒక మంచి అవకాశమని ప్రతి పౌరుడు విదిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సూచించారు. రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం తొగుట మండలం తుక్కాపూర్ గ్రామంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలని, ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభాలుగా ఉంటాయన్నారు. సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవడానికి ప్రతి పౌరుడు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచించి ఓటింగ్లో పాల్గొని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజలు ఓటు వేసినప్పుడే ప్రశ్నించే అవకాశం ఉంటుందని, ఓటు హక్కు వినియోగించుకోవడంలో నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి చిక్కుడు స్వామి, తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగుల సాయికుమార్, సీనియర్ జర్నలిస్టు మహేష్, తుక్కాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బర్రెంకల స్వామి, భాస్కర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కోనాపూర్ శివారులో చైన్ స్నాచింగ్ కలకలం




**దౌల్తాబాద్ , డిసెంబర్ 14: ( ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని కోనాపూర్ గ్రామ శివారులో చైన్ స్నాచింగ్ ఘటన కలకలం రేపింది. వ్యవసాయ పనుల నిమిత్తం పొలం వద్దకు వెళ్తున్న ఓ మహిళ మెడలో ఉన్న మూడు తులాల బంగారు పుస్తేల తాడును గుర్తుతెలియని దుండగుడు లాకెళ్లాడు. బాధిత మహిళ తెలిపిన వివరాల ప్రకారం పల్సర్ బైక్పై వచ్చిన దుండగుడు ఆమెను బెదిరించి పుస్తేల తాడును బలవంతంగా లాక్కొని పరారయ్యాడు. ఘటన జరిగిన వెంటనే మహిళ కేకలు వేయడంతో చుట్టుపక్కల రైతులు చేరుకుని సమాచారం పోలీసులకు అందించారు. సమాచారం అందుకున్న తోగుట సీఐ లతీఫ్, దౌల్తాబాద్ ఎస్సై గంగాధర అరుణ్కుమార్ ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. బాధిత మహిళ నుంచి ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దుండగుడిని గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి దర్యాప్తు చేపట్టామని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

### నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి ఘనంగా సన్మానించిన

## నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**దౌల్తాబాద్, డిసెంబర్ 14: ( ప్రజా జ్యోతి )** నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి ఘనంగా సన్మానించిన దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి . ఆదివారం మండల పరిధిలోని శేరుపల్లి బందారం గ్రామా సర్పంచ్ పెరుమాళ్ళ నర్సింలు, ఉప సర్పంచ్ పెరుమాళ్ళ రాములు, వార్డు సభ్యుల సభ్యులను ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా చూస్తానని అన్నారు. పాలకవర్గం ఐక్యమత్యంతో ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పంచ రమేష్, తొగుట మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), మాజీ ఎంపీటీసీ ఎర్రన్న, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పిట్ల కనకరాజు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

### ఇప్పలగూడెం సర్పంచ్

## మంద నాగిరెడ్డికి ఘన సన్మానం



**మర్కూక్ డిసెంబర్ 14(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఇప్పలగూడెం గ్రామ సర్పంచ్ గా ఇటీవల బారీ మెజార్టీ తో గెలుపొందిన మంద నాగిరెడ్డి ని మరియు ఐదవ వార్డ్ మెంబర్ భాగ్య భాస్కర్ రెడ్డి (అడ్వాకెట్ )ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఘన సన్మానం చేసిన మర్కుక్ మండలం ఇప్పలగూడెం గ్రామానికి చెందిన మాల సంఘం నాయకులు బ్యాగరి చిట్టీ బాబు నాగరాజు భాస్కర్ నాయిని మల్లేశం మాట్లాడుతూ ఇప్పలగూడెం సర్పంచ్ గా గెలుపొందిన మంద నాగిరెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి వారికి చిరు సన్మానం చేసి అభినందనలు తెలపడం జరిగిందని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్ది మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆక్షించారు, వారితో పాటు నాయకులు నిరుడి రాజు నరేష్ శశాంక్ సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కాంగ్రెస్ వర్గీయుల మధ్య ఘర్షణలు

– పోలింగ్ కేంద్రాల వద్ద ప్రచారం
చేస్తున్నారని ఆరోపణలతో ఒకరిపై ఒకరు ఘర్షణలకు దిగారు
– ఇలాంటి గొడవలు జరగకుండా
ఇది వర్గాలను చెదరగొట్టిన పోలీసులు



**మనోహరాబాద్, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి)** మెదక్ జిల్లాలో రెండో విడత పోలింగ్ లో భాగంగా ఆదివారం మనోహరాబాద్ మండలంలోని కోనాయిపల్లి ( పి టి ) గ్రామంలో పోలి కేంద్రం వద్ద సర్పంచ్ అభ్యర్థులు ప్రచారం. నిర్వహిస్తున్నారని ఆరోపణలతో బిజెపి కాంగ్రెస్ వర్గీయాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి ఇరు వర్గాలను చెదరగొట్టడంతో బిజెపి కాంగ్రెస్ వర్గీయుల మధ్య గొడవ సద్దుమణిగింది.

### లక్షల మందికి తలంబ్రాలు

## అందించడం అభినందనీయం

– రామకోటి రామరాజు నిశ్వార్థ రామభక్తి అమోఘం
– ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి
– శ్రీరామరక్ష స్తోత్ర పుస్తకం, తలంబ్రాలు అందుకున్న ఎమ్మెల్సీ
– భద్రాచల కళ్యాణానికి గోటి తలంబ్రాలు అందించిన ఘనత ఎమ్మెల్సీ దంపతులదే




**రాయపోల్ ,డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి):-** గ్రామ, గ్రామాన రామభక్తిని మేల్కొల్పుతు ప్రతి భక్తునిచే రామ నామాన్ని లిఖింపజెపిస్తు నేటి యువతరానికి ఆదర్శనంగా నిలుస్తున్న అపర రామభక్తుడు రామకోటి రామరాజు సేవలు అమోఘం అని కొనియాడారు ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి. ఆదివారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఎమ్మెల్సీ యాదవరెడ్డి గారికి భద్రాచల దేవస్థాన శ్రీరామరక్ష స్తోత్ర పుస్తకం, ముత్యాల తలంబ్రాలు వాటి పవిత్రత తెలియజేసి అందజేశారు. భద్రాచల సీతారాముల కళ్యానానికి గోటి తలంబ్రాలు అందించిన ఘనత ఎమ్మెల్సీ దంపతులదే అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రామకోటి రామరాజు చేతుల మీదుగా భద్రాచల తలంబ్రాలు అందుకోవడం మా అదృష్టం అన్నారు. భద్రాచల కళ్యానానికి గ్రామ, గ్రామాన తిరిగి గోటి తలంబ్రాలు లక్షల మంది భక్తులతో ఓలిపించి మళ్ళీ తిరిగి వారికీ ముత్యాల తలంబ్రాలు ఉచితంగా అందిందజేయడం రామకోటి రామరాజు నిశ్వార్థ రామభక్తి అమోఘం అని కోనియాడారు.

# ప్రియురాలు భర్తని ట్రాక్టర్‌తో గుద్ది చంపిన ప్రియుడు






**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 14 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో కర్రె కవిత భర్త రత్నయ్య,వయస్సు : 32 స.రాలు, వృత్తి: బృందావన్ బీరు ప్యాక్టరీ లో లేబర్ పనిగా చేస్తాడు.చౌడాపూర్ మండలం తన భర్త కర్రె రత్నయ్య యాక్సిడెంట్ అయ్యి చనిపోయినాడని ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా.అయితే మృతుడు రత్నయ్య యొక్క మరణంపై తన తమ్ముడు అయిన దేవయ్య తన అన్న మరణం పై మృతుడి భార్య కర్రె కవిత మరియు చౌడపూర్ గ్రామస్థుడైన దాసరి రామకృష్ణ పై అనుమానం వ్యక్తంచెయ్యగా, అందులో భాగంగా మృతుడి భార్య కర్రె కవిత మరియు దాసరి రామకృష్ణ పట్టుకొని తగ్గిన విధంగా విచారించగా వారు చేసిన నేరాన్ని ఒప్పుకోవడంమైనది.అయితే గత నాలుగు సంవత్సరాల నుండి మృతుడి భార్య కర్రె కవిత కు మరియు చౌడపూర్ గ్రామస్థుడైన దాసరి రామకృష్ణ ల మధ్య అక్రమ సంబందం కొనసాగుతున్నది.ఇట్టి అక్రమ సంబందం విషయం మృతుడికి తెలువగా,అతను తన భార్య అయిన కర్రె కవిత ను ఇది మంచి పద్దతి కాదు,పిల్లలు పెళ్లీడుకోచింద్రు ఇప్పటినుండి చెడు పద్దతులు మనుకో అని హెచ్చరించగా,ఇట్టి విషయాన్ని కర్రె కవిత,తన ప్రియుడైన దాసరి రామకృష్ణ కు తెలుపగా,దాసరి రామకృష్ణ మన ఇద్దరి మధ్యన నీ భర్త అడ్డు వస్తున్నాడు,అతన్ని చంపేస్తే మనం సంతోషంగా మన అక్రమ సంబందాన్ని కొనసాగించొచ్చు అని చెప్పగా,దానికి మృతుడు రత్నయ్య యొక్క భార్య కర్రె కవిత సరే అని ఒప్పుకున్నది.వారి ఇద్దరి పథకంలో భాగంగా,దాసరి రామకృష్ణ ముందు గానే మృతుడిని చంపుటకు ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన తన బావమర్ది దగ్గర ఉన్న ట్రాక్టర్ ని తీసుకొచ్చి గ్రామంలో పెట్టుకొన్నాడు.మృతుడు ప్రతి రోజు తన పొలంకి వెళ్ళి పాలు పిండుకొని వస్తాడు.అది తెలిసిన దాసరి రామకృష్ణ అట్టి సమయం సరైన సమయం అనుకోని వేచిచూస్తుండగా, తేది: 13.12.2025 నాడు ఉదయం అందాజ 05:45 గంటలకు మృతుడు కర్రె రత్నయ్య తన పొలానికి పాలు పిండుటకు వెళ్తుండగా, నేరస్థుడు అయిన దాసరి రామకృష్ణ,కర్రె రత్నయ్య చేనుకు వెళు న్నది గమనించి తను తెచ్చుకున్న ట్రాక్టర్ ను నడుపుతూ మృతుడు వెళ్తున్నా దారిలో మార్గ మధ్యలో చౌడపూర్ గ్రామ శివారులో పీర్ల మర్రి దగ్గర నేరస్థుడు దాసరి రామకృష్ణ ట్రాక్టర్ తో మృతుడిని డి కొట్టగా మృతుడు రత్నయ్యకు రక్త గాయాలై అక్కడికక్కడే చనిపోయినాడు. దాసరి రామకృష్ణ ట్రాక్టర్ ను తీసుకొని వెళ్ళి తిరిగి తన బావామర్దికి అప్పగించినాడు. ఏ-1. దాసరి రామకృష్ణ నుడి అట్టి ట్రాక్టర్ ను స్వాదినపర్చుకోవడం జరిగింది.ఈ రోజు తేది: 14.12.2025 నాడు నేరస్థులైన ఏ-1. దాసరి రామకృష్ణ మరియు ఏ-2. కర్రె కవిత లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.

# భర్తను ట్రాక్టర్‌తో తొక్కించి హత్య..- భార్య, ప్రియుడు అరెస్ట్



**పరిగి, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి) :** అక్రమ సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడన్న కారణంతో భార్య తన ప్రియుడితో కలిసి భర్తను దారుణంగా హత్య చేసిన ఘటన వికారాబాద్ జిల్లా కుల్కచెర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన కేసులో నిందితులిద్దరినీ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

**కేసు వివరాల ప్రకారం..** చౌడపూర్ గ్రామానికి చెందిన కర్రె కవిత భర్త కర్రె రత్నయ్య (32) బ్రుందావన్ బీరు ఫ్యాక్టరీలో లేబర్‌గా పని చేస్తూ వ్యవసాయ పనుల నిమిత్తం ప్రతిరోజూ ఉదయాన్నే పొలానికి వెళ్లేవాడు. గత నాలుగు సంవత్సరాలుగా కవితకు అదే గ్రామానికి చెందిన దాసరి రామకృష్ణతో అక్రమ సంబంధం కొనసాగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ విషయం భర్త రత్నయ్యకు తెలిసి భార్యను హెచ్చరించడంతో, అది తన ప్రియుడికి చెప్పిన కవిత.. ఇద్దరూ కలిసి రత్నయ్య హత్యకు పథకం వేశారు. అందులో భాగంగా దాసరి రామకృష్ణ ముందుగానే తన బావమరిది దగ్గరి నుండి ట్రాక్టర్ తీసుకొని వచ్చాడు. డిసెంబర్ 13.12.2025 ఉదయం సుమారు 5.45 గంటల సమయంలో రత్నయ్య పాలు పిండేందుకు పొలానికి వెళ్తుండగా, చౌడపూర్ గ్రామ శివారులో పీర్ల మర్రి వద్ద దాసరి రామకృష్ణ ట్రాక్టర్‌తో ఢీకొట్టాడు. తీవ్ర గాయాలతో రత్నయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. అనంతరం నిందితుడు ట్రాక్టర్‌ను తీసుకెళ్లి తిరిగి బావమరిది అప్పగించాడు. ప్రారంభంలో ఇది రోడ్డు ప్రమాదంగా భావించిన ప్పటికీ, మృతుడి తమ్ముడు దేవయ్య అనుమానం వ్యక్తం చేయడంతో పోలీసులు లోతైన విచారణ చేపట్టారు. విచారణలో నిందితులిద్దరూ నేరాన్ని ఒప్పుకోవడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనలో ఉపయోగించిన ట్రాక్టర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులైన ఏ-1 దాసరి రామకృష్ణ (40), ఏ-2 కర్రె కవిత (32) లను 14.12. 2025 నాడు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును ఎస్ఐ వి.రమేష్, సీఐఎస్. శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్నారు.

# కలెక్టర్-అబ్జర్వర్ ఆధ్వర్యంలో పోలింగ్ సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్

**5 మండలాల్లో 140 గ్రామాలలో మూడవ విడత ఎన్నికల ఏర్పాట్లు**

**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 14(ప్రజా జ్యోతి) :** గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మూడవ విడత ఎన్నికలకు సంబంధించి పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్‌ను ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో పాటు జనరల్ అబ్జర్వర్ షేక్ యాస్మిన్ బాష సమక్షంలో చేపట్టారు. %జి%ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ నిర్వహించిన ర్యాండమైజేషన్ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. మూడవ విడతలో 5 మండలాలకు సంబంధించి మొత్తం 157 గ్రామ పంచాయతీలు ఉండగా, వాటిలో 17 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 140 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే మొత్తం 1340 వార్డులకు గాను 138 వార్డులు ఏకగ్రీవమయ్యాయని, మిగిలిన 1202 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నికల పోలింగ్ విధుల కోసం ఒక్కో మండలం వారీగా ప్రిసైడింగ్ అధికారులు 1470 మంది, ఓపీఓలు 1726 మంది, టూ మెంబర్ టీములు 988, త్రి మెంబర్ టీములు 214గా మొత్తం 1202 మంది పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, డీపీఓ జయసుధ, నోడల్ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఓపెన్ నాల పనులను ప్రారంభిస్తున్న నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లిఖార్జున్



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్ పరిధిలోని ఒకటవ వార్డు గ్రీన్ ఫీల్డ్ కాలనీ (అయ్యప్ప సోసైటీ)లో కంటోన్మెంట్ నిధులు రూ.12 లక్షల వ్యయంతో చేపట్టిన ఓపెన్ నాల నిర్మాణ పనులకు కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు బానుక నర్మద మల్లిఖార్జున్ ఆదివారం ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, గతంలో బానుక నర్మద హయాంలో ఎంపీ నిధులతో సి.సి రోడ్డు నిర్మాణం జరగడం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. అలాగే, ఇటీవల ఎదురుగా ఉన్న హనుమాన్ జీ కాలనీలో భూగర్భ డ్రైనేజీ, సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టినందుకు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం బానుక నర్మద మల్లిఖార్జున్ మాట్లాడుతూ, ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు ప్రస్తుతం జరుగుతున్న పనులు, భవిష్యత్తులో చేపట్ట బోయే అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇందుకోసం ఎంపీ ఈటల రాజేందర్ సహకా రంతో మరిన్ని అభివృద్ధి పనులు తీసుకు రావడానికి ప్రయత్నిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సత్యనారాయణ, భాస్కర్ రావు, కలీం బాయి, చైత్ రామ్ సింగ్, మనోజ్, పొర్ల సురేష్, ఒకటవ వార్డు బీజేపీ అధ్యక్షుడు జైపాల్ రాకేష్, సీనియర్ నాయకులు రాయల్ల కుమార్, ఓం ప్రకాశ్ యాదవ్, దత్తాత్రేయ, సంతోష్, నరేష్, తులసి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# మదీనా గూడ స్మశానవాటిక అభివృద్ధిని అడ్డుకున్న అక్రమార్కులను అరికట్టాలి

**- స్మశాన వాటికకు మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి**
**- ...బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్**





**శేరిలింగంపల్లి, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):** హఫీజ్ పేట్ డివిజన్, మదీనా గూడ గ్రామంలోని స్మశానవాటిక వద్ద గ్రామస్తులు గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి షెట్టర్స్ నిర్మించి వచ్చిన అద్దెలతో స్మశానవాటిక,దేవాలయాల నిర్వహణ నిమిత్తం వాడుతుండగా అక్రమ నిర్మాణాలను చేస్తున్నారని కావాలని అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారని గ్రామస్తులు తెలియజేయగా తక్షణమే బీజేపీ సీనియర్ నాయకులు మహేష్ యాదవ్,ఇతర నాయకులతో కలసి వెళ్లి పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామస్తులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా ఇక్కడ నిర్మించిన షెట్టర్స్ అద్దెకు ఇవ్వగా వచ్చినా ఆదాయంతో స్మశానవాటిక, గ్రామ పరిధిలోని చిన్న దేవాలయాల నిర్వహణ నిమిత్తం వాడుతున్నారని, ఎవరో ఒకరు స్వలాభం కోసం కావాలని అధికారులకు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదు చేశారని, అధికారులు కూడా సరైన సమాచారం లేక గ్రామస్తులను ఇబ్బందిపెడుతున్నారని, మా నాయకులు, కార్యకర్తలు తో స్వయంగా వచ్చి పరిశీలించామని, కానీ గ్రామంలో ఏలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టలేదని ఇదే విషయమై సంబంధిత అధికారులతో మాట్లాడి గ్రామస్తులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో డివిజన్ అధ్యక్షులు జితేందర్, సురేష్, శ్రీనివాస్ యాదవ్, రమేష్, శివ, శ్రీనివాస్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గేటెడ్ కమ్యూనిటీలు అపార్ట్మెంట్స్‌లలో సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవాలి

**పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**





**శేరిలింగంపల్లి, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి):** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రాంగుడాలోని సుమధుర ఆక్రోపోలీస్ అపార్టు మెంట్స్‌లో రూ.1ఒక కోటి 30 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన 295 కిలోవాట్ రూఫ్ టాప్ సోలార్ పవర్ ప్లాంట్ ని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రకృతి సహజ సిద్ధమైన వనరులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని,తరిగిపోతున్న వనరుల తరుణంలో సహజ సిద్ధమైన సౌర శక్తిని వాడుకొని సద్వినియోగం చేసుకుంటూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలని,295 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుచేసిన మొట్టమొదటి అపార్ట్మెంట్ ఇదే కావడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు.సుమధుర అపార్ట్మెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ను పీఏసీ చైర్మన్ గాంధీ ప్రత్యేకంగా అభినందించారు.భవిష్యత్తు బాగుండాలని కాలుష్యం నివారించాలని ఉద్దేశంతో తీసుకున్న ఈ నిర్ణయం ఇతర గేటెడ్ కమ్యూనిటీలకు స్ఫూర్తిదాయకమన్నారు, తెలంగాణ ప్రభుత్వం.. పునరుత్పాదక శక్తికి సంబంధించిన ఏ కార్యక్రమం అయినా ప్రోత్సహించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. ఆ ప్రోత్సాహంతోనే రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీలో నంబర్ వన్ చేసే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వ చర్యలతో ఇప్పటికే హైదరాబాద్ ప్రపంచంలోనే నంబర్ వన్ గ్రీన్ సిటీగా ఎదిగిందన్నారు.అయితే నగర పౌరులుగా పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మరింత ఎక్కువగా ఉందన్నారు. గ్రామాలలో కాలుష్యం తక్కువ.కానీ పట్టణాల్లో కాలుష్యం ఎక్కువగా ఉంటుందని ఇక్కడ ఎక్కువగా ఉన్న వాహనాలతో కాలుష్య తీవ్రత మరింత పెరుగుతుందన్నారు.కాబట్టి పునరుత్పాదక శక్తి వైపు మళ్లాల్సిన ఆవశ్యకత చాలా ఎక్కువగా ఉందని చెప్పారు.రూఫ్ టాప్ సోలార్ ప్యానల్స్ పెడితే పైకప్పు వేడెక్కడం కూడా తగ్గడంతో పాటు విద్యుత్ వినియోగం, విద్యుత్ బిల్లుల భారం కూడా తగ్గుతుందన్నారు. అంతేకాకుండా కాలుష్యాన్ని కూడా తగ్గించిన వాళ్లు అవుతారన్నారు. పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషించినట్లు అవుతుందన్నారు. అందులో భాగంగా హేమ సాయి ఓనర్స్ అసోసియేషన్ ఒక అడుగు ముందుకేసిందన్నారు. ఇది ఇతర గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్ మెంట్లకు స్ఫూర్తిదాయకంగా మారాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరు సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అలాగే.. ప్రస్తుతం ప్రపంచమంతా ఎలక్ట్రిక్ వాహన రంగం వైపు పరుగులు పెడుతోందన్న ఆయన భవిష్యత్తు అంతా ఎలక్ట్రిక్ వాహనాలదేనన్నారు. కాబట్టి ప్రతీ గేటెడ్ కమ్యూనిటీలో,అపార్ట్మెంట్ లో ఎలక్ట్రిక్ వెహికల్ చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని పిఎసి చైర్మన్ గాంధీ సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్ ముదిరాజు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,మంత్రిపగడ సత్యనారాయణ, మల్లేష్, నగేష్, సల్లావుద్దీన్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, పింటు, మహేందర్, జాకీర్ మరియు సుమధుర ఆక్రోపోలిస్ ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు శ్రీరామ రావు చైర్మన్, ప్రదీప్ కుమార్ వైస్ చైర్మన్,డివి రెడ్డి సెక్రెటరీ, విజయ రాజ్ కుమార్ డైరెక్టర్, జె ఎస్ రావు డైరెక్టర్,అభిషేక్ డైరెక్టర్, మనోహర్ రెడ్డి, నితిన్ శర్మ ,అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా కొనసాగిన 2వ విడత పంచాయితీ ఎన్నికలు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్**





**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో 2వ విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయని జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. ఆదివారం జిల్లాలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి, కౌంటింగ్ ప్రక్రియను జనరల్ అబ్సర్వర్ షేక్ యాస్మిన్ బాష, అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025లో భాగంగా 2వ విడతలో జిల్లాలోని బంట్వరం, మోమిన్ పేట్, మార్పల్లి, వికారాబాద్, ధరూర్, కోట్ పల్లి, నవాబ్ పేట్ మండలాలలో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. జిల్లాలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్రగతి పత్రాలు

**- ప్రశంసా పత్రాలు అందజేసిన నవీన ఆదర్శ హై స్కూల్ ఫౌండర్**





**కొడంగల్ డిసెంబర్ 14 ప్రజా జ్యోతి :** నవీన ఆదర్శ హైస్కూల్‌లో విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపా ధ్యాయుల సమావేశం నిర్వహిం చారు ..సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థు లకు ప్రగతి పత్రాలు, ప్రశంసా పత్రాలు, అందజేసి అభినందిం చారు. ఇట్టి సమావేశంలో స్కూల్ ఫౌండర్ డి లక్ష్మీ వెంకటయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ డివి నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయ బృందం, మల్లీశ్వరి, అరుణ, సరోజ, సంగీత, కేశవులు, నాజ్నీన్, మల్లికార్జున్, ప్రభాకర్, మెహరాజ్, సునీత, నాగేంద్రమ్మ, శకుంతల, వేదవతి, విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం ప్రతి విద్యార్థి గురించి ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులతో చర్చించి తగు సూచనలు సూచించారు.

# తాండూరులో గంజాయి అక్రమ రవాణా భగ్నం

**- 7.6 కిలోల గంజాయి స్వాధీనం ముగ్గురు అరెస్ట్**



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 14(ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా మద్య నిషేధ అండ్ ఆబ్కారీ అధికారి కే.విజయభాస్కర్ ఆదేశాల మేరకు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం తాండూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై దాడులు నిర్వహించారు. రైలు మార్గం ద్వారా గంజాయి తరలించి విక్రయాలు చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు డీటీఎఫ్ వికారాబాద్ బృందం, తాండూరు, వికారాబాద్, పరిగి ఎక్సైజ్ అధికారులతో కలిసి తాండూరు రైల్వే స్టేషన్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద తనిఖీలు చేపట్టింది. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపు లోకి తీసుకుని తనిఖీ చేయగా, వారి వద్ద నుంచి 7.6 కిలోల ఎండు గంజాయితో పాటు 366 గ్రాముల గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు అయిన వారు కర్ణాటక, ఒడిశా రాష్ట్రాలకు చెందినవారని అధికారులు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాం డ్‌కు తరలిస్తున్నట్లు జిల్లా మద్య నిషేధ అధికారి శ్రీ కే. విజయభాస్కర్ తెలిపారు. అక్రమంగా గంజాయి పండించడం, రవాణా చేయడం, విక్రయించడం చట్టరీత్యా నేరమని, మాదకద్రవ్యా లపై సమాచారం ఉన్న ప్రజలు 871265754 ఎక్సైజ్ శాఖకు తెలియజేయాలని ఆయన కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

# అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్‌పల్లి, డిసెంబర్ 14 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆదివారం సికింద్రాబాద్ మోండా డివిజన్ పరిధిలోని అవులమంద ఏరియాలో ధర్మ శాస్త్ర భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో తేలుకుంట వెంకట నారాయణ, ఆంజనేయులు తదితర భక్తులు పాల్గొన్నారు.

# డైమండ్ పాయింట్‌లో తాటి బెల్లం కాఫీ షాప్‌ను ప్రారంభిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

**- డైమండ్ పాయింట్‌లో కొత్త రుచికి శ్రీకారం - తాటి బెల్లం కాఫీ షాప్ ప్రారంభం**





**బోయిన్‌పల్లి, డిసెంబర్ 14. (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆదివారం నియోజకవర్గం పరిధిలోని డైమండ్ పాయింట్ ఏరియాలో నూతనంగా ఏర్పాటు చేసిన తాటి బెల్లం కాఫీ షాప్ను నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఎమ్మెల్యేతో కలిసి పాల్గొని షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన సేవలు, స్వచ్ఛతతో కూడిన ఆహార పదార్థాలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. అలాగే స్థానిక యువతకు ఉపాధి కల్పించే ఇలాంటి వ్యాపార ప్రయత్నాలు అభినందనీయమని పేర్కొంటూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడితాడి రవికుమార్, బుర్ర యాదగిరి, శ్యామ్, మక్కల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దేవాలయం లో దశమి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ

**స్వామి వారికి ముడుపు సమర్పణ ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ**

జగిత్యాల టౌన్, డిసెంబర్ 14,(ప్రజాజ్యోతి) జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల బావి సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధనవంతరి దేవాలయం లో డిసెంబర్ 14 ఆదివారం (శ్రీ విశ్వావసు నామ సంవత్సరం మార్గశిర మాసం శుక్ల పక్షం దశమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి



దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ ను ఘనంగా నిర్వహించారు. ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యం, ఆయుష్మానుభవం, విజయం, ధనం,ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.దశమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేశారు.ఈ కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మన్ డాక్టర్ వద్ద గట్ట రాజన్న,వోద్దారి శ్రీనివాస్,భారతాల రాజ సాగర్, వడ్లగట్ల గోపి, పెద్ది శ్రీనివాస్ ఎలిమిల్ల సత్యనారాయణ,వేముల రాజేష్,నాగేశ్వర్, ,తిరుపతి, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటా

**- బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ గౌడ్.**

కథలాపూర్, డిసెంబర్ 14(ప్రజాజ్యోతి) బీ తానెప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేష్ గౌడ్ అన్నారు. ఆదివారం గౌడ సంఘం సభ్యులకు సంబంధించిన స్థలం వద్ద బోర్ మోటారు కు సంబంధించిన పనులను



కొబ్బరికాయ కొట్టి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములు రాజకీయంలో సహజమని అన్నారు. అవడలో ముంటుంటానని పేర్కొన్నారు. ఆయన వెంగ గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాలో రెండో ఫేజ్ పోలింగ్ 84.41శాతం

**మొత్తం 1,04,905 ఓట్లలో పోలైన ఓట్లు 88,553**

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ - 14 (ప్రజాజ్యోతి) గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికల పోలింగ్ 84.41శాతం నమోదు అయింది. బోయినపల్లి, తంగళ్ళపల్లి, ఇల్లంతకుంట మండలాల్లో ఆదివారం పోలింగ్ నిర్వహించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం 1,04,905 ఓట్లు ఉండగా, పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 84.41 శాతం పోలింగ్ నమోదు అయింది.మండలాల వారిగా ఓటర్లు నమోదు అయిన పోలింగ్ శాతం ఇల్లంతకుంట మండలంలో మొత్తం ఓటర్లు 35,932 మంది ఉండగా, 30,584 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 85.12శాతం నమోదు అయింది.బోయినపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 30,505 మంది ఉండగా, 25,858మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 84.77 శాతం నమోదు అయింది.తంగళ్ళపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 38,468 మంది ఉండగా, 32,111 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83.47శాతం నమోదు అయింది.

## వారం రోజులుగా రాని మిషన్ భగీరథ నీళ్లు..

### ఆ గ్రామస్తులకు మిషన్ భగీరథ నీళ్లే దిక్కు

వేములవాడ, డిసెంబర్, 14, (ప్రజాజ్యోతి): మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని పలుమార్లు పంచాయతీ అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని నాగయ్య పల్లె గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వేములవాడ రూరల్ మండలం నాగయ్య గ్రామంలో గత రెండు వారం నుంచి మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు. దీంతో గ్రామస్తులు మంచినీళ్ల రావడం లేదని సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నా ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదని గ్రామస్తులు అధికారులు తీరుపైఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

# బుగ్గారం మండలంలో ఉత్కంఠభరిత ఎన్నికల సమరం

## గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల విస్తృత ప్రయత్నాలు



బుగ్గారం, డిసెంబరు 14 (ప్రజాజ్యోతి): బుగ్గారం మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల వేడి రోజురోజుకూ పెరుగుతోంది. సర్పంచ్, వార్డు సభ్యుల పదవుల కోసం పోటీ పడుతున్న అభ్యర్థులు గెలుపే ధ్యేయంగా ప్రచారాన్ని ఉధృతంగా కొనసాగిస్తున్నారు. ఉదయం వెలుతురుతోనే మొదలయ్యే ప్రచారం రాత్రి వరకు కొనసాగుతుండటంతో గ్రామాలు రాజకీయ కోలాహలంతో మారుమోగుతున్నాయి. మండలంలోని ప్రతి గ్రామంలోనూ ఇంటింటి ప్రచారం, వీధి సభలు, మైక్ ప్రకటనలు, ద్విచక్ర వాహన ర్యాలీలతో ఎన్నికల వాతావరణం తారాస్థాయికి చేరింది.
అభ్యర్థులు ఓటర్లను ప్రత్యక్షంగా కలుస్తూ గ్రామ అభివృద్ధి తమ చేతుల్లోనే సాధ్యమని హామీలు ఇస్తున్నారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సమస్య, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, పల్లె ప్రగతి పనులు, ఉపాధి హామీ పథకం అమలు వంటి అంశాలు ప్రచారంలో ప్రధానంగా వినిపిస్తున్నాయి.
అనుభవం వర్సెస్ యువత
ఈసారి ఎన్నికల్లో అనుభవజ్ఞులైన నాయకులతో పాటు యువత పెద్ద సంఖ్యలో బరిలోకి దిగారు. కొత్త ఆలోచనలు, పారదర్శక పాలన, డిజిటల్ సేవలు అంటూ యువ అభ్యర్థులు ప్రచారం చేస్తుండగా, అనుభవం, ప్రభుత్వంతో సమన్వయం, పథకాల అమలు అంటూ సీనియర్లు ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రెండు వర్గాల మధ్య పోటీ ఆసక్తికరంగా మారింది.
పార్టీల మధ్య హోరాహోరీ
రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్రులు కూడా పోటీకి దిగడంతో ఎన్నికలు మరింత ఉత్కంఠగా మారాయి. పార్టీ గుర్తు బలంగా ఉన్న గ్రామాల్లో పార్టీ అభ్యర్థులపై ఆశలు ఉండగా, వ్యక్తిగత పరిచయాలు, సేవా కార్యక్రమాల ఆధారంగా స్వతంత్ర అభ్యర్థులు కూడా గట్టి పోటీ ఇస్తున్నారు. కొన్నిచోట్ల త్రిముఖ, మరికొన్నిచోట్ల చతుర్ముఖ పోటీ నెలకొంది.
మహిళలు, యువ ఓటర్లపై ప్రత్యేక దృష్టి
మహిళలు, యువ ఓటర్లు ఎన్నికల ఫలితాన్ని ప్రభావితం చేసే స్థాయిలో ఉండటంతో అభ్యర్థులు వారిపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. సంక్షేమ పథకాలు, స్వయం సహాయక సంఘాలకు మద్దతు, యువతకు ఉపాధి అవకాశాలపై హామీలు గుప్పిస్తున్నారు. మహిళా అభ్యర్థులూ ప్రచారంలో చురుగ్గా పాల్గొంటూ గ్రామాల్లో సందడి చేస్తున్నారు.
సోషల్ మీడియాతో ప్రచారం
సాంప్రదాయ ప్రచారానికి తోడు సోషల్ మీడియాను కూడా విస్తృతంగా వినియోగిస్తున్నారు. వాట్సాప్ గ్రూపులు, వీడియో సందేశాలు, డిజిటల్ పోస్టర్ల ద్వారా అభ్యర్థులు తమ ప్రచారాన్ని మరింత విస్తరిస్తున్నారు. ముఖ్యంగా యువ ఓటర్లను ఆకట్టుకునేందుకు ఈ విధానం ఉపయోగపడుతోంది.
ఎవరి గెలుపు?
నేటి తో ప్రచారం ముగుస్తుంది ఇ నేపథ్యంలో ఎవరు గెలుస్తారన్న దానిపై రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. అయితే ప్రతి గ్రామంలోనూ పోటీ హోరాహోరీగా ఉండటంతో ఫలితం పోలింగ్ రోజునే తేలనుంది. ప్రస్తుతం మాత్రం ప్రతి అభ్యర్థీ తనదే గెలుపని ధీమాతో ముందుకు సాగుతున్నారు.
బుగ్గారం మండలంలో ఈసారి గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉత్కంఠభరితంగా మారగా, ఓటర్లు ఎవరికి పట్టం కడతారన్నది ఆసక్తికరంగా మారింది.

## జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ లో జ్యోతి మాథెమాటిక్స్ ఒలింపియాడ్ -2025 ప్రతిభా పరీక్ష

జగిత్యాల టౌన్, డిసెంబర్ 14,(ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐ ఐ టి అకాడమి ఆధ్వర్యంలో డిసెంబర్ 22 కేవలం పాఠ్యాంశమే కాకుండా, రోజువారీ జీవితంలో ఎదురయ్యే సమస్యలకుపరిష్కారం చూపించే కీలకమైన స్మృతి, విశ్లేషణ నైపుణ్యాలు మరింత మెరుగుపడతాయని జ్యోతి హైస్కూల్ ఐఐటి అకాడమీ డైరెక్టర్ బియ్యాల హరి చరణ్





జాతీయ గణిత దినోత్సవం నీ పురస్కరించుకొని విద్యార్థుల్లో గణితం పై ఆసక్తిని పెంపొందించడం, ఆలోచనా శక్తిని అభివృద్ధి చేయడం లక్ష్యంగా 2025 డిసెంబర్14 ఆదివారం రోజున జ్యోతి మాథెమాటిక్స్ ఒలింపియాడ్-2025 (జే యం ఓ- 2025) పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షకు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల నుండి సుమారు 2173 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ గణిత పరీక్షను విద్యార్థుల సమస్య పరిష్కార సామర్థ్యం, లాజికల్ థింకింగ్, విశ్లేషణాత్మక ఆలోచన, వేగం, ఖచ్చితత్వాన్ని అంచనా వేసే విధంగా రూపొందించారు. గణితం విద్యావిషయమని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు 2025 డిసెంబర్22 న నగదు బహుమతులు అందజేయనున్నారు. అలాగే తదుపరి ఐదు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.
ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో గణితంపై ఉన్న భయం తొలగి, ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు పోటీ రావు పేర్కొన్నారు. గణితం విద్యార్థుల భవిష్యత్తు పోటీ పరీక్షలకు బలమైన పునాది వేస్తుందని వారు అన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన వివిధ పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరి చరణ్ రావు , శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం మండలధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అశ్విన్ కుమార్

మల్లాపూర్ డిసెంబర్ 14,(ప్రజాజ్యోతి): మల్లాపూర్ మండల ఆర్యవైశ్య సంఘానికి నూతన అధ్యక్షుడిగా సోమ అశ్విన్ కుమార్ ఆదివారం పూర్తి బాధ్యతలు స్వీకరించారు.ప్రధాన కార్యదర్శిగా చింత శశిధర్‌ను,కోశాధికారిగా నూనె పెద్ద శ్రీనివాస్‌ను నియమించారు.ఈ సందర్భంగా సంఘం తాజా మాజీ అధ్యక్షుడు చౌదారం శ్రీనివాస్ మండల ఆర్యవైశ్య



సంఘానికి సంబంధించిన పూర్తి బాధ్యతలను నూతన అధ్యక్షుడికి అధికారికంగా అప్పగించారు.ఈ కార్యక్రమంలో శివ రామ్ కిషన్,అక్కలతల లక్ష్మీనారాయణ,నూనె శ్రీనివాస్,నూనె అంజనేయులు,మైలారపు నరేష్,మైలారపు వెంకటరమణ,పాలకుర్తి చంద్రశేఖర్,గాదె మనోహర్‌తో పాటు మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ,డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి ) వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చందనం శ్రీనివాస్, స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు సభ్యులుగా విజయం సాధించిన నేర్ల సరిత గిరిప్రసాద్ హరిదాసు, శ్రీనివాస్ సుమారు 50 మంది బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆదివారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.

## జమే మస్జిద్ నూతన అధ్యక్షునిగా మసియుద్దీన్ నియామకం

కోరుట్ల,డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి) కోరుట్ల పట్టణంలోని ప్రముఖ ప్రార్థనా స్థలం జమే మస్జిద్‌లో ఆదివారం నాడు నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. మస్జిద్ నిర్వహణ, అభివృద్ధి, ధార్మిక కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లే ఉద్దేశ్యంతో ఈ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సభ్యుల నిర్ణయంతో మసియుద్దీన్ జమే మస్జిద్ నూతన అధ్యక్షునిగా నియమితులయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎంఏ. ఆఫ్రోస్, కోశాధికారిగా అక్రమ్ ఖాన్, జహీరుద్దీన్ లు సెక్రటరీగా నయీముద్దీన్, జాయింట్ సెక్రటరీగా మొబిన్,లు ఎన్నికయ్యారు. అలాగే కమిటీ సభ్యులుగా 33 మంది సభ్యులను నియమించారు. నూతనంగా ఏర్పడిన కార్యవర్గం జమే మస్జిద్ పరిధిలో జరిగే ప్రార్థనలు, ధార్మిక కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, పేదలకు సహాయ చర్యలు మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ ఎన్నికల సమావేశంలో పట్టణానికి చెందిన పెద్దలు, మస్జిద్ సభ్యులు, మత పెద్దలు పాల్గొని నూతన కార్యవర్గానికి శు



మస్జిద్ నిర్వహణలో పారదర్శకత, ఐక్యత, సమన్వయం ప్రధాన లక్ష్యాలుగా ముందుకు సాగుతామని నూతన అధ్యక్షుడు మసియుద్దీన్ ఈ సందర్భంగా వెల్లడించారు. భాకాంక్షలు తెలియజేశారు. జమే మస్జిద్ అభివృద్ధి దిశగా నూతన కమిటీ కీలక పాత్ర పోషిస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## కొండపాకలో దాట్ల విరస్వామికే గ్రామ మద్దతు వెల్లువ

**ఊరికి సేవ చేసే నాయకుడికే ప్రజల ఓటు..**

వీణవంక, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి): కొండపాక గ్రామంలో బీజేపీ సర్పంచ్ అభ్యర్థి దాట్ల విరస్వామికి గ్రామ ప్రజల కోసం దాట్ల విరస్వామినే సర్పంచ్‌గా గెలిపించుకోవాలని గ్రామ ప్రజలు ఐక్యంగా నిర్ణయానికి వచ్చినట్లు వెల్లడించారు. అభిప్రాయపడుతున్నారు. గతంలో దాట్ల కుటుంబం నుంచి సర్పంచ్‌గా పనిచేసిన అనుభవం కూడా






గ్రామ అభివృద్ధికి బలమైన పునాది వేసిందని గ్రామస్తులు గుర్తు చేస్తున్నారు. అప్పట్లో చేపట్టిన అభివృద్ధి పనులు ఇప్పటికీ గ్రామానికి మేలు చేస్తున్నాయని తెలిపారు. అదే నమ్మకంతో ఈసారి కూడా విరస్వామికి అవకాశం ఇవ్వాలని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు.
మొత్తంగా కొండపాక గ్రామంలో దాట్ల విరస్వామి గెలుపు ఖాయమనే ధీమా గ్రామ ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోంది. గ్రామ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా సాగుతున్న ఆయన ప్రచారానికి రోజు రోజుకు ఆదరణ పెరుగుతోంది.
నుంచి విశేషమైన మద్దతు లభిస్తోంది. నిత్యం గ్రామ అభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న నాయకుడిగా విరస్వామికి గ్రామంలో మంచి గుర్తింపు ఉందని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.
పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధినే ప్రధాన ఎజెండాగా ముందుకు తీసుకెళ్తూ, ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండే నాయకుడిగా దాట్ల విరస్వామి ప్రజల మనసులు గెలుచుకున్నారని గ్రామ పెద్దలు చెబుతున్నారు. ఈసారి కొండపాక అభివృద్ధి
ఊరికి సేవ చేసే నాయకుడికే ఓటు"
ఊరికి సేవ చేసే నాయకుడికే మన ఓటు అన్న నినాదంతో గ్రామమంతా విరస్వామి పేరు మార్మోగుతోంది. ముఖ్యంగా యువతతో పాటు మహిళలు, వృద్ధులు కూడా విరస్వామికి మద్దతుగా నిలుస్తుండటం విశేషం. గ్రామంలో తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ఆయన స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వస్తున్నారని ప్రజలు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఒడితల ప్రణవ్ బాబు

వీణవంక, డిసెంబర్ 14 (ప్రజాజ్యోతి): వీణవంక మండలం గంగారాం గ్రామానికి చెందిన కాసం వీరారెడ్డి, పుల్లూరి పోచమ్మ ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాలను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న ప్రణవ్ బాబు, ఈ కష్ట సమయంలో కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబాలకు అండగా ఉ



ంటుందని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలకు పార్టీ తరఫున అన్ని విధాలా సహాయం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పుల్లూరి కుమార్, మేకల ఎల్లారెడ్డి, గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు గూడెపు కోమల్ రెడ్డి, సర్పంచ్ అభ్యర్థి అంబటి రవళి%-%సురేందర్ రెడ్డి, నాయకులు సారయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి జ్ఞాన మహా యజ్ఞం


– ముఖ్యఅతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఆదివారం ఖమ్మం పట్టణంలోని పివిలియన్ గ్రౌండ్‌లో అత్యంత ఘనంగా అఖండ జ్యోతి మరియు మాతాజీ జన్మ శతాబ్ది సందర్భంగా నిర్వహించిన 108 కుండముల గాయత్రీ జ్ఞాన మహా యజ్ఞం కార్యక్రమం జరిగింది. ఈ మహాయజ్ఞంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, గాయత్రీ మాత అనుగ్రహంతో మన సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం, నైతిక విలువలు, సద్గుణాలు మరింతగా పెరగాలని ఆకాంక్షించారు. మాతాజీ జన్మ శతాబ్ది సందర్భంగా ఇలాంటి మహాయజ్ఞాలు ప్రజల్లో ధర్మబోధన, సద్బుద్ధి, సామాజిక ఐక్యతకు దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. పూజా కార్యక్రమం అనంతరం యజ్ఞ వేదిక వద్ద మంత్రివర్యులు వేద పండితులను అభినందించి, యజ్ఞ నిర్వహణలో పాల్గొన్న నిర్వాహక కమిటీ సభ్యులను శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, సత్సంగ సభ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని అఖండ జ్యోతి ముందు దీపారాధన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని నిర్వాహకులు సత్కరించారు.

# ఆపద్బాంధవుడు నర్సారెడ్డి

– మేమంతా నర్సారెడ్డి వైపే అంటున్న బీరపల్లి గ్రామస్తులు


**వేంసూర్ డిసెంబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్** మండల పరిధిలోని బీరపల్లి గ్రామం ఎన్నికల జోరు ఊపందు కోంది అన్నదమ్ముల మధ్య పోటీ నెలకొంది కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ పడుతున్న సర్పంచ్ అభ్యర్థులు కూడా ఒకే కుటుంబానికి చెందిన సోదరులు కావడం విశేషం ముఖ్యంగా మందపాటి నర్సారెడ్డి వెంకటేశ్వర రెడ్డి మరియు సత్యనారాయణ రెడ్డి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రావురి జయరావు ప్రచారంలో ముందున్నారు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు తనను గెలిపిస్తాయని జయరావు దీమగా ఉన్నారు. ముఖ్యంగా నర్సారెడ్డి చేస్తున్న గొప్ప కార్యక్రమాలు వల్ల ప్రజలు తనను ఆదరిస్తారని సర్పంచ్ అభ్యర్థి చెప్పుకొచ్చారు గ్రామంలో ఉన్న పెద్దలు మందపాటి నర్సారెడ్డి ఎవరికి ఏ ఇబ్బంది కలిగిన ముందుంటున్నారు ప్రజల చేత నిత్యము జేజేలు కొట్టించుకుంటూ ఎవరైనా ఆపదలో ఉన్నప్పుడు వెంటనే సహాయాన్ని అందిస్తున్నారు చాలామంది గ్రామస్తులు నరసారెడ్డి సహాయ పొందిన వారు ఎక్కువ ఉన్నారు తనకున్న దాంట్లో పేదవారికి సహాయం చేయడం అయనకున్న గొప్ప లక్షణం ప్రతి ఒక్కరికి నేనున్నానంటూ ఆదుకోవడం గ్రామంలో గొప్ప కార్యక్రమాలు చేయడం ఇవన్నీ కూడా నర్సారెడ్డి బలపరిచిన అభ్యర్థికి విజయం చేకూర్చే అవకాశం ఉన్నాయి. సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు కూడా ఓటు బ్యాంకుగా మారె అవకాశం ఎక్కువగా ఉంది. పేదవారి సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల తీరిందని చాలామంది గ్రామస్తులు అంటున్నారు మరి ముఖ్యంగా ఆపద్బాంధవుడు ప్రజల మనిషి మంచి మనిషి మహెూన్నతుడైన నరసారెడ్డి వైపు మేమంతా ఉంటూ గ్రామస్తులు చెప్పుకొచ్చారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న రమేష్ రాథోడ్



**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 14(ప్రజా జ్యోతి):** పాల్వంచ మండల పరిధిలోని పాండురంగాపురం తండా గ్రామపంచాయతీలో ఆదివారం నాడు రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో గ్రీన్ ఎర్త్ సొసైటీ చైర్మన్ భూక్యా రమేష్ రాథోడ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. తన స్వగ్రామమైన పాండురంగాపురం తండాకు కుటుంబ సమేతంగా చేరుకున్న ఆయన, పోలింగ్ కేంద్రంలో క్రమబద్ధంగా ఓటు వేసి ప్రజాస్వామ్య బాధ్యతను నిర్వర్తించారు. ఈ సందర్భంగా రమేష్ రాథోడ్ మాట్లాడుతూ, ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రజలు సరైన నాయకులను ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండవ విడత పోలింగ్ జోరు

- రెండవ విడత పంచాయతీ ఎన్నికల్లో
ఓటర్ల ఉత్సాహం-మధ్యాహ్నం 1 గంటలకే 74.39% పోలింగ్
- జిల్లాలో లక్షా 46 వేల మందికి పైగా ఓటు హక్కు వినియోగం
- అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండలో 85%కి పైగా పోలింగ్ నమోదు.
- చుంచుపల్లిలో తక్కువ పోలింగ్-మిగతా మండలాల్లో ఉత్సాహం.
- పోలింగ్ కేంద్రాల్లో చివరి ఓటరికి అవకాశం కల్పించాలి-కలెక్టర్ ఆదేశాలు
- బ్యాలెట్ బాక్సుల తరలింపులో కట్టుదిట్టమైన భద్రత చర్యలు
- ఓటు హక్కు వినియోగంలో జిల్లా ముందంజ
- పంచాయతీ ఎన్నికల్లో భారీగా పాల్గొన్న ఓటర్లు-కలెక్టర్ జితేష్ పాటిల్ వెల్లడి



**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 14(ప్రజా జ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా, ఆదివారం ఉదయం 7:00గంటల నుండీ మధ్యాహ్నం 1.00 గంట వరకు నమోదైన పోలింగ్ శాతాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మధ్యాహ్నం 1.00 గంటల వరకు జిల్లాలో మొత్తం 1,96,395 మంది ఓటర్లు ఉండగా, అందులో 1,46,098మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. మొత్తం పోలింగ్ శాతం 74.39 శాతంగా నమోదైందన్నారు. మండల వారీగా పోలింగ్ శాతం మండలంలో వారీగా: అన్నపురెడ్డిపల్లి 85.26%, అశ్వరావుపేటలో 75.09%, చంద్రుగొండలో 85.79%, చుంచుపల్లిలో 54.39%, దమ్మపేటలో 84.27%, ములకలపల్లిలో 74.26%, పాల్వంచలో 69.62% గా నమోదైనట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల లోపల ఉన్న ప్రతి ఒక్క ఓటరికి తప్పనిసరిగా ఓటు వేసే అవకాశం కల్పించాలని స్పష్టం చేశారు. పోలింగ్ ముగిసే సమయానికి కేంద్రాల పరిధిలో ఉన్న ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, పోలింగ్ పూర్తైన వెంటనే బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించే ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, భద్రతా నిబంధనలను కట్టుదిట్టంగా పాటిస్తూ నిర్వహించాలని సూచించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా, ఎన్నికల నియమావళి ప్రకారం పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ఖమ్మం నగరాభివృద్ధికి అంతర్జాతీయ ప్రమాణాలు

– మంత్రి తుమ్మల కృషితో రూ.249 మంజూరు
– రూ.90 కోట్లతో భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ నిర్మాణం రెండు మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణం
– పదేళ్లపాటు నిర్వాహణకు సైతం నిధుల మంజూరు – మార్చినాటికి ట్రంక్ లైన్ల నిర్మాణం పూర్తికి మంత్రి తుమ్మల ఆదేశం




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక అంతర్జాతీయ ప్రమాణాలతో ఖమ్మం సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార మరియు మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దీనికోసం ప్రణాళిక బద్ధంగా వివిధ శాఖల అధికారులకు నిర్దేశిత లక్ష్యాలను నిర్ణయించినట్లు పేర్కొన్నారు. వర్షపు నీరు నివాసాలను ముంచెత్తకుండా ఉండేలా స్టార్మ్ వాటర్ డ్రైన్ నిర్మాణం, మురుగునీరు ప్రవాహాలను వేరువేరుగా పైప్లైన్ ద్వారా ఎస్టిపి లకు చేర్చడం లక్ష్యం అన్నారు. వర్షపు నీటి వరద కాలువ రూపంలో మున్నేరుకు చేరేలా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు వర్షపు నీటి వరద మరియు మురుగునీరు ఒకే కాల్వ ద్వారా చెరువులు, మున్నేరుకు చేరడం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని అన్నారు. దీనిని అరికట్టడం కోసం భారీ ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. ఆదివారం నాడు ఖమ్మంలోని 10,11,14, 19,20,21,41సహా పలు వార్డులను ఆయన సందర్శించారు. ప్రణాళిక రూపకల్పన అమలు విధానాలపై క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ దిన దినాభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తూ అందుకు అవసరమైన నిధులను ప్రభుత్వపరంగా మంజూరు చేయిస్తున్నట్లు వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలోని 10వ డివిజన్లో అమృత్ పథకం కింద రూ.249 కోట్లతో భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థ పనుల పురోగతిని మంత్రి తుమ్మల పరిశీలించారు. ఆక్రమణలను తొలగించి వీలైనంత త్వరగా పైప్ లైన్ నిర్మాణ పనులను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే వర్షాకాలం నాటికి కాల్వ పనులను సైతం పూర్తిచేసి ముంపు లేకుండా చూడాలి ఖమ్మంలో ముంపు అనే ప్రశ్న తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ పథకం లో బాగంగా 8.5 కిలో మీటర్ ల మురుగు నీటి పైప్లైన్ ఊర చెరువు నుండి ధంసలాపురం చెరువు వరకు, మురుగు నీటి డ్రైన్ లు అంతర్గత పైప్లైన్లను అనుసంధానం చేసి మురుగునీటి శుద్ధి కేంద్రానికి తరలించనున్నారు. అయితే ధంసలాపురం వద్ద చేపట్టనున్న 44 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రానికి అవసరమైన భూసేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పుట్టకోటలో 9.5 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మంత్రి వెంట రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ వి.రంజిత్ కార్పొరేటర్లు ఆళ్ళ నిరోష అంజిరెడ్డి, చామకూర వెంకటేశ్వర్లు, ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా రెండవ విడత పంచాయతీ ఎన్నికలు

– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి – రెండవ విడత పోలింగ్ 91.21 శాతం నమోదు
– రెండవ విడతలో 2,26,417 మంది తమ ఓటు హక్కు సద్వినియోగం
– కలెక్టరేట్‌లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ ద్వారా పోలింగ్ సరళి పరిశీలించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆదివారం ఖమ్మం జిల్లాలోని 6 మండలాల్లో ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెండవ విడత 160 గ్రామ పంచాయతీలకు, 1379 వార్డులకు నిర్వహించిన పోలింగ్ లో 91.21 శాతం మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని అన్నారు. ఉదయం 9 గంటల వరకు 27.78 శాతం, 11 గంటలకు 64.32 శాతం, 1 గంట వరకు 85.95 శాతం పోలింగ్ నమోదైందని, ఒంటి గంట వరకు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఓటర్లకు టోకెన్ అందించి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించామని, వారితో కలిపి మొత్తం ఖమ్మం జిల్లాలో 91.21 శాతం పోలింగ్ నమోదైందని అన్నారు. రెండవ విడత పోలింగ్ నిర్వహించిన కామేపల్లి మండలంలో 87.03 శాతం, ఖమ్మం రూరల్ మండలంలో 93.76 శాతం, కూసుమంచి మండలంలో 90.92 శాతం, ముదిగొండ మండలంలో 91.52 శాతం, నేలకొండపల్లి మండలంలో 91.69 శాతం, తిరుమలాయపాలెం మండలంలో 91.57 శాతం పోలింగ్ నమోదైందని, మొత్తం 2 లక్షల 48 వేల 239 మంది ఓటర్లకు గాను 2 లక్షల 26 వేల 417 మంది ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారని, మొత్తంగా రెండవ విడతలో 91.21 శాతం పోలింగ్ నమోదు అయినట్లు కలెక్టర్ అన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా కలెక్టరేట్ నుంచి నిరంతరం మానిటరింగ్ చేయడం జరిగిందని, ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కౌంటింగ్ ముగిసిన తర్వాత ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలెక్టరేట్ లోని వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ ద్వారా 6 మండలాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, సిపిఓ ఏ. శ్రీనివాస్, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, రెవెన్యూ సిబ్బంది, టెక్నికల్ టీం సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### పాల్వంచ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు
## నూకల రంగారావు తండ్రి నారాయణ మృతి




**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 14(ప్రజా జ్యోతి):** పాల్వంచ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు తండ్రి ఎన్.వై.నారాయణ ఆదివారం ఉదయం కన్నుమూశారు. వారి మృతితో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. మృతుడి అంతిమ సంస్కార కార్యక్రమం ఆదివారం సాయంత్రం 3 గంటలకు, పాల్వంచ పట్టణంలోని కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న వారి స్వగృహం నుండి నిర్వహించరు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు నూకల రంగారావు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## గిరిజన ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ సేవలు

**అశ్వాపురం డిసెంబర్ 14 ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రానికి సుదూర ప్రాంతంలో గల గిరిజన ప్రాంతమైన భీమవరం గ్రామంలో లయన్స్ క్లబ్ అశ్వాపురం స్టార్స్ ఆధ్వర్యంలో గిరిజనులకు ఉచిత షుగర్ బిపి మరియు ఇతర సాధారణ వ్యాధులకు సంబంధించి మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో వందల మంది గిరిజనలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అజయ్ ప్రకాష్ ఎండి పాల్గొని పేషంట్లకు పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణమైన వారికి ఉచితంగా లయన్స్ క్లబ్ వారి తరుపున మందులు అందించడం జరిగింది ఈ క్యాంపులో గిరిజనులకు ఉచిత వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు మారుమూలప్రాంతాల్లో వైద్య పరీక్షలు నిర్వహించడం ఎంతో మేలు చేకూరుతుందని ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అశ్వాపురం ప్రెసిడెంట్ నల్లగట్ల సత్య ప్రకాష్ మాట్లాడుతూ ఇది మండలంలో ఎనిమిదవ డయాబెటిక్ క్యాంపు అని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం మంచిదని మండలంలోని అన్ని గ్రామంలో ఈ మెడికల్ క్యాంపులు నిర్వహిస్తామని తెలియజేశారు ఇంకా ఈ కార్యక్రమంలో లయన్ శ్రీమతి నల్లగట్ల అరుణ జ్యోతి పిండి శిరీష తదితరులు పాల్గొన్నారు.





### సమస్యాత్మక గ్రామాలలో పర్యటించిన
## అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక సమస్యాత్మక గ్రామాలలో పోలింగ్ సరళి, బందోబస్త్ ఏర్పాట్లను అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్ ప్రసాద్ రావు పరిశీంచారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ రెండో దశ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామలైన గంధసిరి, చేగొమ్మ, చెరువుమాదారం, తల్లంపాడు పోలింగ్ కేంద్రాలను అడిషనల్ డీసీపీ సందర్శించి ఓట్ల లెక్కింపు సమయంలో పోలీసు అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులకు సూచించారు.

### సిపిఐ కంచుకోటలో
## ఎగిరిన కాంగ్రెస్ జెండా

ఫలించిన భూక్యా సురేష్ నాయక్ మంత్రం

**ఖమ్మం ప్రజాజ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం కస్నా తండా గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జయకేతానం ఎగరవేసింది. తెలంగాణ రాష్ట్రా రెవిన్యూ, గృహనిర్మాణ మరియు



సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అదేశాలతో ఖమ్మం క్యాంప్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి. కస్నా తండా ఎన్నికల ప్రచార ఇంచార్జి గా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ని నియమించారు. సురేష్ నాయక్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బానోత్ పాపా మరియు వార్డ్ మెంబెర్ అభ్యర్థులు విజయం కోసం గడప గడపకి వెళ్లి అహర్నిశలు శ్రమించి పార్టీ ని విజయ తీరానికి తీసుకు వెళ్లి సిపిఐ పార్టీ కంచుకోటాలో కాంగ్రెస్ జెండా ని ఎగరవేశారు. ఈ పోరు లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బానోత్ పాపా 286 ఓట్ల భారీ మెజారిటీ తో గెలుపొందారు.

# దేశం కోసం రాహుల్ గాంధీని గెలిపించాలి

మొదటిపేజీ తరువాయి..

గ్రెస్ పార్టీ ఆదివారం నాడు నిర్వహించిన 'ఓటు చోర్ గద్దీ చోడ్' ర్యాలీలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈసారి రాహుల్ గాంధీని గెలిపించకపోతే ఎన్డీయే ప్రభుత్వం పేదల భూములు, ఆస్తులు కూడా లాగేసుకుంటుందని ఆరోపించారు. 'దేశం కోసం ఈసారి రాహుల్ గాంధీని గెలిపించాలి. లేకపోతే పేదలు ఓటు హక్కును కోల్పోతారు. ఓటర్ల జాబితా నుంచి వారి పేర్లు తొలగిస్తే, వారి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, భూములు, ఆస్తులు అన్నీ లాగేసుకుంటారు. ఆదివాసీలు అన్నీ కోల్పోతారు. మనం ప్రధాని నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ సైనికుల్లా



పోరాడాలి' అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ఢిల్లీలోని రాంలీలా మైదానంలో జరిగిన ర్యాలీలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రసంగించారు. నేటి పోరాటం ఒక్క నాయకుడిది కాదు, దేశ రాజ్యాంగం, ఓటు హక్కు, సామాన్య ప్రజల భవిష్యత్తు కోసం అన్నారు. రాహుల్ గాంధీ దేశం, ప్రజల కోసం చేస్తున్న పోరాటాన్ని బలోపేతం చేయడం మనందరి బాధ్యత అన్నారు. ఈ భావజాలాన్ని బలహీనపరిస్తే దేశమంతా నష్టపోవాల్సి వస్తుందన్నారు. ఈ సందర్భంగా ఖర్గే.. ఆర్ఎస్ఎస్, బీజేపీలపై కూడా విమర్శలు గుప్పించారు. ఇది రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే దిశగా నెమ్మదిగా సాగుతోందని, పేదలను తిరిగి బానిసత్వంలోకి నెట్టే ప్రయత్నం జరుగుతోందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాంలీలా మైదానంలో జరిగిన కాంగ్రెస్ ర్యాలీలో ఓటు దొంగతనంపై సంతకాలతో కూడిన ఐదు కోట్లకు పైగా సంతకాల కాగితాలను వేదికపై ఉంచారు. కోట్లాది ప్రజలు తమ ఓటు హక్కును కోల్పోతున్నారు. మరోవైపు బీజేపీ మాత్రం అధికారాన్ని హస్తగతం చేసుకుని, ప్రజలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు.

## తెలంగాణలో చలిపులి పంజా..

### గజగజ వణుకుతున్న ప్రజలు..!

తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. రాగల రెండు రోజులు రాష్ట్రంలో భారీగా శీతల గాలుల ప్రభావం కొనసాగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో కనిష్ట



ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుండి 3 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు తగ్గే అవకాశం ఉందని పేర్కొంది. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రంలోని 6 జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలెర్ట్ ప్రకటించింది.ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల ప్రజలు చలి తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. చలి గాలుల కారణంగా చిన్న పిల్లలు, వృద్ధులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని.. అత్యవసరం అయితే తప్ప ఉదయం, రాత్రి వేళల్లో ప్రయాణాలు చేయరాదని అధికారులు కోరారు. శీతల గాలుల నేపథ్యంలో ప్రజలు వెచ్చని దుస్తులు ధరించాలని సూచిస్తున్నారు. రాష్ట్రంలో అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రత ఆదిలాబాద్ జిల్లాలో నమోదైంది. ఇక్కడ రికార్డు స్థాయిలో 6.2 డిగ్రీల సెంటిగ్రేడ్ కనిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. అలాగే హన్మకొండలో 12, రాజేంద్రనగర్ లో 10, పటాన్చెరులో 9, మెదక్ లో 8.8 డిగ్రీల చొప్పున కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉత్తర దిశ నుంచి వీస్తున్న శీతల గాలుల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు గజగజ వణుకుతున్నారు.

## కాంగ్రెస్ ర్యాలీ పూర్తిగా విఫలమైంది

### బీజేపీని ఎదుర్కొలేక ఓట్ చోరీ వాదన

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వామర్షలు

రామ్ లీలా మైదానంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ర్యాలీపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి స్పందించారు. ఈ ర్యాలీ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పార్లమెంట్‌లో బీజేపీని ఎదుర్కొలేక కాంగ్రెస్ ఓట్ చోరీ అనే



అంశాన్ని తెరపైకి తెస్తుందని అన్నారు. రాహుల్ గాంధీ తన వైఫల్యాన్ని దాచడానికి, ఓట్ చోరీ అనే సాకును వాడుకుంటున్నారంటూ ఎద్దేవా చేశారు. దాదాపు పలు ఎన్నికల వైఫల్యాల తర్వాత కూడా రాహుల్ గాంధీ తనను తాను నాయకుడిగా ఎలా సమర్థించుకోగలుగుతారని ప్రశ్నించారు.ఓట్ చోరీ లాంటి అంశాలు కేవలం తన నాయకత్వాన్ని ఆ పార్టీ క్యాడర్ ప్రశ్నించకుండా ఉండేందుకు మాత్రమే అని ఆరోపించారు. మొత్తంగా రామ్ లీలా మైదానంలో కాంగ్రెస్ చేసిన ర్యాలీని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. అలాగే కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీపై కూడా కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఎన్నికల కమిషన్‌లోని సభ్యులపై దాడి చేస్తూనే, రాజ్యాంగ కార్యకర్తలను బెదిరించి, వారి విధులను నిర్వర్తించకుండా నిరోధించడం ద్వారా ఆమె హిట్ లిస్ట్‌ను సిద్ధం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లుగా ఆరోపించారు.

# సిడ్నీ బీచ్‌లో ఆకస్మిక ఉగ్రదాడి

మొదటిపేజీ తరువాయి..

కాల్పులు మొదలైన వెంటనే అక్కడున్నవారు నేలపై పడిపోవడం, దాక్కోవడం, కొందరు సముద్రం వైపు పరుగులు తీయడం వంటి దృశ్యాలు చోటుచేసుకున్నాయి. గాయపడినవారిలో పర్యాటకులతో పాటు స్థానికులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో చిన్నారి సహా ఓ పోలీసు అధికారి ఉన్నట్లు ఆస్ట్రేలియా మీడియా పేర్కొంది. గాయపడిన 29 మందిని ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో ఇద్దరు పోలీసు అధికారులు ఉన్నారని వారి పరిస్థితి విషమంగా ఉందని న్యూ సౌత్ వేల్స్ పోలీసు కమిషనర్ తెలిపారు. నల్లటి దుస్తులు ధరించిన ఇద్దరు దుండగులు సర్ఫ్ క్లబ్ పక్కనే ఉన్న పాదచారుల వంతెనపైకి చేరుకొని కాల్పులు జరిపారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.కాల్పులు జరుపుతున్న దుండగుడిని ఓ పర్యాటకుడు అడ్డగించి అతడి చేతులో ఉన్న తుపాకీ లాక్కొని కాల్చేందుకు ప్రయత్నించాడు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. కాల్పుల సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. దుండగులను పట్టుకునేందుకు ప్రయత్నించగా వారు కాల్పులు జరిపారు. ఆత్మరక్షణలో భాగంగా పోలీసులు కాల్పులు జరపగా ఒక దుండగుడు హతమయ్యాడు. మరొకడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మృతిచెందిన దుండగుడికి చెందిన కారులో %×జుణ%ను గుర్తించిన పోలీసులు వెంటనే బాంబ్ డిస్పోజల్ యూనిట్‌కు సమాచారమిచ్చారు. ఇది ఉగ్రదాడి అని న్యూ సౌత్ వేల్స్ పోలీసు కమిషనర్ తెలిపారు. మృతిచెందిన దుండగడి కారులో %×జుణ%ను గుర్తించామని చెప్పారు. కౌంటర్ టెర్రరిజంకు చెందిన బృందం దర్యాప్తు చేపడుతుందని వెల్లడించారు. సిడ్నీలోని యూదులను లక్ష్యంగా చేసుకొని దుండగులు కాల్పులకు పాల్పడినట్లు అనుమానిస్తున్నామని న్యూ సౌత్ వేల్స్ పోలీసు కమిషనర్ తెలిపారు. కాల్పులు జరిగిన సమయంలో బాండీ బీచ్‌లో దాదాపు వెయ్యి మంది ఉన్నారని ఆయన పేర్కొన్నారు.బాండీ బీచ్‌లో జరిగిన కాల్పుల ఘటనపై ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపిన ఆయన, హింస, ద్వేషానికి ఆస్ట్రేలియాలో చోటులేదని అన్నారు. పోలీసులు, అత్యవసర ప్రతిస్పందన దళాలు సహాయక చర్యలు చేపడతున్నాయని చెప్పారు. ప్రజలు పోలీసుల సూచనలను పాటించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ పర్యాటక కేంద్రంగా పేరొందిన బాండి బీచ్‌లో ఈ తరహా ఘటన జరగడం తీవ్ర కలకలం రేపుతోంది. పర్యాటకులు భయాందోళనకు గురవుతుండగా, ఆస్ట్రేలియా ప్రభుత్వం భద్రతను మరింత కట్టుదిట్టం చేసింది.మరోవైపు ఆస్ట్రేలియాలోని బీచ్‌లో దుండగులు కాల్పులకు దిగి 11 మందిని పొట్టనపెట్టుకున్న ఘటనను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. కాల్పుల్లో మరణించిన వారి కుటుంబాలకు ప్రధాని సంతాపం ప్రకటించారు. యూదుల పండగరోజు కాల్పులు జరగడం దారుణమని



ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉగ్రవాదంపై భారత్ దశాబ్దాలుగా పోరాడుతోందని, ఉగ్ర దాడులు ఎక్కడ జరిగినా భారత్ ఖండిస్తుందని అన్నారు.

# దళితుల గొంతును అణచివేస్తున్న మోదీ సర్కార్

మొదటిపేజీ తరువాయి..

మాత్రమే కాక, సామాజిక న్యాయంపై దాడులని స్పష్టం చేసింది. ఈ చట్టాన్ని రాజీవ్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసింది.తరువాతి కాలంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ చట్టాన్ని మరింత బలోపేతం చేశాయి' అని ఖర్గే తెలిపారు.దళితుల సాధికారతకు విద్యే అత్యంత శక్తివంతమైన ఆయుధమని కాంగ్రెస్ గుర్తించిందని ఖర్గే చెప్పారు. సామాజిక సమానత్వానికి విద్యే మార్గమని నమ్మి కాంగ్రెస్ పలు పథకాలను ప్రారంభించింది. దళిత విద్యార్థుల కోసం అనేక పథకాలు అమలు చేశాం. పోస్ట్ అండ్ ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్, ఎస్సీ బాలబాలికల కోసం హాస్టళ్లు, టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ స్కీమ్, ఐఐటీలు, ఐఐఎంలు, మెడికల్ కాలేజీల్లో ఎస్సీ రిజర్వేషన్లు, సర్వ శిక్ష అభియాన్, మధ్యాహ్న భోజన పథకం, విద్య హక్కు చట్టం (%=ుజు%). ఈ పథకాల వల్ల దళిత పిల్లల పాఠశాల హాజరు గణనీయంగా పెరిగిందని ఖర్గే తెలిపారు. ఈరోజు దేశంలో లక్షలాది ఎస్సీ వైద్యులు, ఇంజినీర్లు, ఉపాధ్యాయులు, అధికారులు, పారిశ్రామికవేత్తలు ఉన్నారు. వారి ప్రయాణం ఈ విధానాల ద్వారానే ప్రారంభమైంది' అని ఖర్గే పేర్కొన్నారు.దళితుల తరఫున గొంతు విప్పిన వారిపై దాడులు జరుగుతున్నాయని ఖర్గే ఆరోపించారు. రోహిత్ వేముల ఘటన, భీమా-కోరేగావ్ తరువాత జరిగిన చర్యలు, విశ్వవిద్యాలయాల్లో దళిత విద్యార్థులు ఎదుర్కొంటున్న వివక్షే అని అన్నారు. ఇవన్నీ దళిత స్వరాన్ని అణచివేయడానికి చేసిన ప్రయత్నాలేనని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు క్రమంగా లాక్కొనబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలోని అత్యంత బలహీన వ్యక్తి ఎంత భద్రంగా ఉన్నాడో అదే ఆ సమాజ పురోగతికి ప్రమాణమని అంబేద్కర్ వ్యాఖ్యలను గుర్తు చేశారు. ఈరోజు పరిస్థితి పూర్తిగా తలకిందులైందని ఖర్గే అన్నారు. రిజర్వేషన్లను బలహీనపరచే విధానాలు, ప్రైవేటీకరణ ద్వారా దళితులకు ఉపాధి అవకాశాల తగ్గింపు, విశ్వవిద్యాలయాల్లో ఎస్సీ/ఎస్టీ అధ్యాపక నియామకాల తగ్గుదల వంటివి సామాజిక న్యాయమే పునాది అయిన రాజ్యాంగాన్ని మోదీ ప్రభుత్వం బలహీనపరుస్తోందని స్పష్టం చేస్తున్నాయని విమర్శించారు. మోదీ ప్రభుత్వం మనువాద మనస్తత్వాన్ని ప్రోత్సహిస్తోందని ఖర్గే ఆరోపించారు. కొన్నిసార్లు ప్రభుత్వ పత్రాలు, ప్రసంగాలు, విధానాల్లోనే ఈ ఆలోచన కనిపిస్తుందని అన్నారు. సమానత్వాన్ని ప్రోత్సహించని, వివక్షను సమర్థించే ప్రభుత్వం అని ఆరోపించారు. అలా ఎప్పటికి జరగనివ్వమని ఖర్గే స్పష్టం చేశారు. నరేంద్ర మోదీ, అమిత్‌షా ఓట్ చోరీకి పాల్పడుతున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ విషయం అందరికీ తెలుసని అన్నారు. ఎన్నికల సంఘం బీజేపీ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తోందని ఆరోపించారు. "మోదీ, అమిత్ షా ఓట్ చోరీకి పాల్పడుతున్నారని దేశంలోని ప్రతి ఒక్కరికీ తెలుసు. హరియాణా ఎన్నికల్లో ఓట్ చోరీ జరిగింది. యూపీకి చెందిన బీజేపీ నేతకు హరియాణాలోనూ ఓటు ఉంది. ఓటరు జాబితాలోని అక్రమాలపై ఈసీని ప్రశ్నిస్తే జవాబు లేదు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి బీజేపీ కోసం పనిచేస్తున్నారు" అని రాహుల్ ఆరోపించారు. ఓటు చోరీ కేవలం ఓటు చోరీనే కాదు రాజ్యాంగం ఆక్రమణ అంటూ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ కార్యకర్తల డీఎన్ఏలో సత్యం ఉందని, భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. తన పార్టీ సత్యం వైపు నిలబడుతుందని అన్నారు. నరేంద్ర మోదీ- ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతామని చెప్పారు. వారి వద్ద 'అధికారం' ఉందని, అందుకే వారు 'ఓట్ల దొంగతనానికి' పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో బీజేపీ రూ. 10,000 బదిలీ చేసిందని, అయితే ఎన్నికల సంఘం వారిపై ఎలాంటి చర్య తీసుకోలేదని గాంధీ ఆరోపించారు. సత్యానికి, అసత్యానికి మధ్య జరుగుతున్న ఈ పోరాటంలో, ఎన్నికల సంఘం బీజేపీ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తోందని ఆరోపణలు చేశారు. మోదీ ఎన్నికల సంఘానికి రక్షణ కల్పించడానికి ఒక కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. తాము ఆ చట్టాన్ని మార్చి ఎన్నికల కమిషనర్లపై చర్య తీసుకుంటామని తెలిపారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఆదివారం తీవ్ర విమర్శలు గుప్పించారు. మోదీ సర్కార్ దేశంలోని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. భారతీయులు దీనికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎన్నికలు న్యాయబద్ధంగా జరగడం లేదని, ఓటు చోరీ జరుగుతున్నా, ఎన్నికల్లో బహిరంగంగా డబ్బులు పంచిపెడుతున్నా, ఈసీ కళ్లు మూసుకుంటోందని అన్నారు. దమ్ముంటే బీజేపీ బ్యాలెట్ పేపర్ ఎన్నికల్లో పోటీ చేయాలని సవాల్ విసిరారు. కానీ అలా చేస్తే వారు ఎన్నటికీ గెలవరని అందరికీ తెలుసని అన్నారు. బిహార్‌లో ఓడిపోయినందుకు నిరుత్సాహపడవాల్సిన అవసరం లేదని, ఓటు చోరీ ద్వారానే బీజేపీ గెలిచిందని దేశం మొత్తానికి తెలుసని ఆమె అన్నారు.

ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించిన ఓట్ చోరీ, గద్దీ ఛోడ్ ర్యాలీ సందర్భంగా ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతదేశ ఎన్నికల ప్రక్రియలో ప్రతి విషయం పలు అనుమానాలను రేకెత్తిస్తోందని ప్రియాంక గాంధీ అన్నారు. ప్రజల ఓటు హక్కును హరించడానికి ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ సహా ఇద్దరు ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషిలు కుట్ర పన్నారని ఆరోపించారు. దీనికి ఏదో ఒకరోజు కచ్చితంగా వారు ముగ్గురు సమాధానం చెప్పాల్సి వస్తుందని అన్నారు. అప్పుడు వారిని బీజేపీ కూడా రక్షించలేదని హెచ్చరించారు. "మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉన్న సమయంలో బిహార్‌లోని ప్రతి మహిళకు రూ. 10వేలు ఎన్డీఏ సర్కార్ పంచింది. అయినా ఎన్నికల సంఘం పట్టించుకోలేదు. ఇది ఓటు చోరీ కాకపోతే మరేమిటి?" అని ప్రియాంక్ ప్రశ్నించారు.బీజేపీ ఓటు చోరీ ద్వారా ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తూ, ప్రజల ఓటు శక్తిని, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తోందని హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు విమర్శించారు. 'ఓటు చోరీ, గద్దీ చోడ్' మెగా ర్యాలీలో ప్రసంగించిన ఆయన, ఓట్ల చోరీని అనుమతించవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల బలంతో కాంగ్రెస్ ఇలాంటి దురాచారాలను అరికడుతుందని అన్నారు. 78 ఏళ్ల క్రితం దేశంలో ప్రజాస్వామ్యం ఏర్పడినప్పుడు, ప్రతి పౌరుడికి ఓటు హక్కు కాంగ్రెస్ కల్పించిందని సుఖు అన్నారు. ఈ హక్కును కాపాడడానికి కాంగ్రెస్ అనేక ఎన్నికల్లో గెలుపు, ఓటములు చవిచూసిందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన 'ఓట్ చోరీ, గద్దీ చోడ్' అనే నినాదం ప్రజల హక్కులను పరిరక్షించడానికే అని, కానీ చోట్ల చోరీ ద్వారా ప్రజాస్వామ్యాన్ని కొనడం ద్వారా ప్రభుత్వాలు ఏర్పడ్డాయని సుఖు పేర్కొన్నారు. మరోవైపు, ఈ 'ఓటు చోరీ'కి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సామాన్య ప్రజల నుంచి దాదాపు 6 కోట్ల సంతకాలను కాంగ్రెస్ పార్టీ సేకరించిందని కాంగ్రెస్ నేత రణదీప్ సుర్జేవాలా అన్నారు. ఓట్ చోరీ ఆరోపణలపై పోరాటాన్ని ఉద్ధృతం చేసిన కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ రామ్‌లీలా మైదానంలో సభ నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం-ఎన్నికల సంఘం కలిసి ఎన్నికల ఫలితాలను తారుమారు చేస్తున్నాయనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ సభ నిర్వహిస్తోంది. రామ్‌లీలా మైదానంలో జరుగుతున్న సభకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు, ఇతర ముఖ్యనేతలు హాజరయ్యారు. దేశం నలుమూలల నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు.



## హైదరాబాద్‌ను పట్టించుకోకుంటే తాటతీస్తాం.!

మొదటిపేజీ తరువాయి..

అదేస్థాయిలో కౌంటర్ లు ఇస్తుండటంతో తెలంగాణలో నేతల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. కల్వకుంట్ల కవిత ఐదు రోజులుగా హైదరాబాద్ లో జనం బాట చేపట్టారు. దీనిలో భాగంగా పలు కాలనీల్లోకి వెళ్లి ప్రజల సమస్యల్ని దగ్గర నుంచి విన్నారు. తెలంగాణకుహైదరాబాద్ గుండెకాయ వంటిదన్నారు. హైదరాబాద్ మహా నగరంలో ప్రజలకు కావాల్సిన అన్నిరకాల వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఇటీవల.. ఆర్ టి సి బస్ లను తగ్గించి, ఎలక్ట్రిక్ బస్ లను పెడతాం అంటున్నారు, ఛార్జింగ్ కి పైసలు ప్రభుత్వం కదుతుందన్నారు . రిక్వెస్ట్ బస్ స్టాప్ లు ఒక్క దగ్గర ఉంటే మరొక్క పక్కన బస్ ఆపుతున్నారని, బస్ లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారంటూ కవిత విమర్శలు చేశారు. కుక్కలు కరవడం గురించి ప్రజలు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. చివరి రెండెళ్లలో లో క్రైమ్ రేట్ విపరీతంగా పెరిగిపోయిందన్నారు. వృద్దులు పైన, ఒంటరిగా ఉండే వారి పైన దాడులు చేస్తున్నారన్నారు. దొంగలు డ్రగ్స్ తీసుకొని మహిళలను ఏడిపిస్తున్నారని చెప్పారు. అదే విధంగా.. బాపు ఘాటు ని డ్రగ్స్ ని అడ్డాగా వాడుకుంటున్నారని, యాకత్ పూర్ లో మురికి నీరు వస్తుందన్నారు. కంటోన్మెంట్ కి వెళ్దామనుకుంటే.. రసూల్ పూర్ లో 5 లారీల చెత్త ఎత్తివేశారన్నారు. పట్టాలు వస్తాయ్ అని అక్కడి ఎమ్మెల్యే గణేష్ అక్కడి ప్రజలు చెప్పారు. సనత్ నగర లోని దాసరం బస్తీ కి వెళ్లినం అక్కడ చుట్టు బిల్డింగ్ లు ఉంటాయని, మరీ మధ్యలో చెత్త ఆటోలు పెడతారు, అక్కడ అసాంఘిక కార్యక్రమలు జరుగుతున్నాయన్నారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం మరీ అధ్వాన్నంగా ఉందన్నారు. హైదరాబాద్ లో ఎక్కడైతే బ్రిడ్జి పెండింగ్ లో ఉంటే అక్కడ ఆక్సిడెంట్ లు అవుతున్నాయన్నారు. కుమ్మరి వాళ్ళు మట్టి కావాలని కోరుకుంటున్నారని, చార్మినార్ మల్టీలెవెల్ పార్కింగ్ కంప్లీట్ ఇంకా పెండింగ్ లో ఉందన్నారు. అంబర్పేట్ లో మేము వెళ్లే సరికి రోడ్ వేశారని గుర్తు చేశారు. సికింద్రాబాద్ మాణిక్యశ్వర్ బస్తిలో హాస్పటల్ లేదు, అక్కడ ప్రజలు ఆస్పత్రి కోసం డిమాండ్ చేస్తున్నారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు కడతామని పలు చోట్ల మాటతప్పినట్లు చెప్పారు. పద్మారావు ఇంటి ముందు స్కూల్ ఉందని, అక్కడ బిల్డింగ్ కట్టాలి

## కవిత తప్పుడు ప్రచారం చేస్తోంది

కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి స్పష్టం చేశారు. అప్పటి సీఎం వైఎసఆర్ ఆహ్వానం మేరకే తాను, తన భార్య నిర్మల కాంగ్రెసలో చేరామని తెలిపారు. ఆదివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడారు. తాను బీఆర్ఎసను వీడి కాంగ్రెసలో చేరడంపై కవిత సోషల్ మీడియా తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. తాను పార్టీ మారడానికి, హరీశ్‌రావుకు ఏ సంబంధమూ లేదన్నారు. కవిత కేసీఆర్ కూతురు కాబట్టి లీడర్ అయ్యారని.. తాను వ్యక్తిగతంగా రాజకీయాల్లో ఎదిగినవాడినని గుర్తు చేశారు. కవిత ఇంటి పంచాయతీలో తనను ఎందుకు ఇరికిస్తారంటూ నిలదీశారు. "అప్పట్లో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా తాము జగ్గారెడ్డిని తట్టుకోలేమంటూ జిల్లా కాంగ్రెస్ నేతలు వైఎసఆర్‌కు చెబితే.. ఐపీఎస్ వ్యాస్‌కు సంగారెడ్డి ఎస్పీగా పోస్టింగ్ ఇచ్చారు. వ్యాస్ నన్ను హౌస్ అరెస్టు చేస్తే.. జనం కోపంతో పోలింగ్ బూత్‌లకు ఎగబడి మా అభ్యర్థులను గెలిపించారు. అది చూసి, నా రాజకీయం నచ్చిన వైఎసఆర్.. నా మిత్రుడు జెట్టి కుసుమ్‌కుమార్‌తో కబురు పంపారు. కుసుమ్‌కుమార్ నన్ను వైఎసఆర్ దగ్గరికి తీసుకెళ్లారు. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చెయ్.. సంగారెడ్డికి ఐఐటీ, పటాన్‌చెరు-సంగారెడ్డి నాలుగు లేన్ల హైవే ఇస్తానని వైఎసఆర్ చెప్పారు. దానితో నేను కాంగ్రెసలో చేరాను.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967